Barcode - 2020120002372
Title - Yaksha Prasnalu
Subject -
Author - K.Rammohanacharyulu
Language - telugu
Pages - 124
Publication Year - 1901
Creator - Fast DLI Downloader
https://github.com/cancerian0684/dli-downloader
Barcode EAN.UCC-13
2020120002372

శ్రీ ర స్తు.

శ్రీమతేహయగ్రీవాయనమః.

—⁂—

శ్రీభగవద్వ్యాస ప్రణీత సంస్కృత

మహాభారతంబు నందలి

# యక్ష ప్రశ్నలు.


శ్రీకావేరీతీరస్థ పరిమళరంగనాథ క్షేత్ర వాసులైన

ఉపన్యాసప్రసిద్ధులగు

శ్రీమత్తిరుమలై కండ్యూరు, రామానుజాచార్యులవారిచే


విరచితమగు

ఆంధ్రతాత్పర్య సహితము.

—⁂—


*All Rights Reserved.*


దీని వెల అణాలు. 3.

440

శ్రీ రస్తు.

శ్రీమతేహయగ్రీవాయనమః.

శ్రీభగవద్వ్యాసప్రణీత సంస్కృత

మహాభారతంబునందలి

# యక్షప్రశ్నలు.

కావేరీతీరస్థ పరిమళరంగనాథక్షేత్ర వాసులైన

ఉపన్యాసప్రసిద్ధులగు

శ్రీమత్తిరుమలై కండ్యూరు, రామానుజాచార్యులవారిచే

విరచితమగు

ఆంధ్రతాత్పర్యము.

*Printed at the*

*Sri Rajarajasvari Nikatanam Press.*

*Old Washermanpet.*

**MADRAS.**

**1901.**

*All Rights Reserved.*

దీని వెల అణాలు. 3.

శ్రీః

శ్లో॥ రామానుజార్య రచితం
యక్షప్రశ్నం త్రిలిఙ్గ్య పదవివృతం।
వాత్స్య నరసిమ్హార్యః
తుష్యతిదృష్ట్వా గుణశ్లాఘీ॥

నడాదూరు, నరసిమ్హాచార్యార్.
ప్రిసిడెన్సీకాలేజి సంస్కృతపండితులు.

పాండవులేవురు సుఖాసీనులై యున్న కాలమున నొకవిప్రుండు చనుదెంచి హవ్యకవ్యములకుపయుక్తమైన కవ్వముతోకూడిన యరణిని* చెట్టుకుతగిల్చియుండగ నొకజింక చెట్టును నొరుసుకొని పోవు నపుడు కొమ్మునకు తగులుకున్న యరణిని కొనిపోయెను, నదిలేకున్న నాహవ్యకవ్యములు నెరవేరవు గనుక నాకు త్వరగా నాజింకను వెతకి యరణిని తెచ్చియిండని మొరవెట్ట నంతయుధిష్ఠిరుం డంగీకరించి తమ్ములతో శరశరాసనము లెత్తుకొని వెతకబోయి నెచ్చటను కానక నొకచెట్టునీడను నిల్చి ఖిన్నులై యుండ నకులుండు ధర్మాత్ములమైన మనకు యీ బ్రాహ్మణోపకారకార్యము నెరవేరలేదని విచారపడుసమయమున ఒక్కొకరొక్కొక్క సమాధాన మానతివ్వగా పాండవాగ్రేసరుండు నకులునిజూచి నీసహోదరులందరు పిపాసితులై యున్నారు గనుక ఉన్నత వృక్షమునెక్కి తటాకమున్న స్థలమును గని తీర్థము తెమ్మని చెప్పెను. అంతట నకులుడచ్చటనున్న ఉన్నత తరువునెక్కి జలాశయంబు గని నచటికివెళ్ళి పత్రపుటంబులతో తీర్థంబు గొనిపోవ నుద్యుక్తుడై తనదప్పిని ముందు తీర్చుకొనుయత్నమున నీటివద్దికేగగా నచట నొకయక్షుండు నకులుని సంబోధించి అయ్యా సాహసంచేయ్యకుము యీతటాకము ముందే స్వాధీనముగా నేనుపొందుకున్నది నేనడిగిన ప్రశ్నలకు సమాధానముచెప్పినీవుత్రాగి నీసహోదరులకు తీర్థము గొనిపొమ్మని యానతిచ్చెను. నదివినియు లక్ష్యపెట్టక నీటినిత్రాగి గట్టుకువచ్చినంతలోనె క్రిందపడెను. నంత నచట యుధిష్ఠిరుడు నకులుడువెళ్ళి బహుశేపైనదని సహదేవునిచూచి నకులుని తోడ్కొని తీర్థము తెమ్మనియంప నతడును నకులునివలె యక్షునికిబదులుచెప్పక క్రిందపడెను. పిమ్మటధర్మజుండు డర్జునునియంప నతడచటికివచ్చి నటుల యదృశ్యుడైన యక్షుశబ్దము లాలకించి తనఅస్త్రశస్త్రబలమును చూపించి సరిపడక నాయిరువురివలెనే క్రిందపడెను అనంతరమాపాండవజ్యేష్ఠుండు భీమునియంప నతడును తమ్ములవలెనే క్రిందపడెను ఇట్లు[illegible]

---

* (అరణియనగా అగ్నిని కలగజేసెడు మానుపదార్థము.)

ములతెచ్చుటకుగాను తమ్ములేగి బహుశ్రేష్ఠమైనదని తానేయాకొలనికివచ్చి లోకపాలులతో సమానులైనతమ్ములు క్రిందపడియుండుటనుజూచి పలువిధములగా చింతించి గాయములు మొదలైనవిలేక నిద్రించుచున్నవారివలె వీరెటులమృతించిరని యోచించి కేవలం కాలాత్మకుడైన కాలుని చేతనే మృతులైరి యని విచారపడుచు నీటిపద్దికి వెళ్ళగా అదృశ్య శరీరముతోనున్నయక్షుండు యుధిష్ఠిరుని జూచి ఓరాజా నేను వక బకంబు యీతటాకము నాసొమ్ము నీతమ్ములు నామాటవినక సాహసించి నీటిని ద్రాగినందున మృతులైరి గాన నీవైనను నేనడిగిన ప్రశ్నలకుత్తరము లిచ్చినీటినిగైకొనుము మనయుధిష్ఠిరుండు నాబకంబునుజూచి పవనపావకపశుపతులలోనే మహానుభావుడవోయని మతించి తమ్ములశక్తింపలిచి చింతజెంద నాయక్షుండు ఓరాజా నేనుబకంబుగాదు నొక యక్షుండను నన్ను తిరస్కరించినందున నీతమ్ములిట్లుపడిరని చెప్పినయప్పుడే యుధిష్ఠిరుని యెదుర నతిఘోరమైన తాళవృక్షమంతపొడవుతో గొప్పరూపంబు నొంది నాయుత్తరవులేక నెవ్వరైన నీతీర్థజలంబులు త్రాగిన మృతించుదురు నీవటుల చేయవుగనుక నాప్రశ్నలకుత్తరములిచ్చి పానీయంబుపానముజేయుమన యుధిష్ఠిరుండు నేనువిన్నంత జెప్పెద నడుగుమన నాయక్షుండీప్రశ్నంబు లడిగెను.

శుద్ధాశుద్ధములు.

| పు. | శ్లోకం. | అశుద్ధం. | శుద్ధం. |
|---|---|---|---|
| ౫ | ౧౫ | ౧౪ | ౧౫ |
| ౬ | ౨౪ | చద్ర | చస్త్రి |
| ౭ | ౨౫ | ౪ పా. యశః | సుని |
| ౮ | ౩౦ | నిర్ధార | నిర్ధారణ |
| ౧౧ | ౪౨ | దన్ని | వని |
| ౧౯ | ౬౫ | ౭ భే | భే |
| ౨౧ | ౮౪ | లేమో | లునో |

# విషయసూచిక.

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
|---|---|---|
| ౧ | ఆదిత్యునెవరు పైకెత్తుచున్నాడు / ఆదిత్యునెదిపైగా ప్రేరేపించుచున్నది | పరబ్రహ్మము |
| | అతని సహాయులెవరు | దేవతలు |
| | అతనిని అస్తమింపజేయునదేది | ధర్మము |
| | దేనియందుంటున్నాడు | సత్యమందు |
| ౩ | దేనిచే శ్రోత్రియుండగును | వేదమును చదువుటచే |
| | దేనిచేత గొప్పతనమును పొందును | తపస్సుచే |
| | దేనిచేత సహాయవంతుడవును | ధైర్యముచేత |
| | దేనిచేత బుద్ధిమంతుడగును | పెద్దల సేవచేత |
| ౫ | బ్రాహ్మణులకు దేవత్వమేది | బ్రహ్మచింత |
| | వారికి సద్ధర్మమేది | తపస్సు |
| | వీరికి మనుష్యభావమేది | మరణము |
| | వీరికసద్ధర్మమేది | నిందించుట |
| ౬ | క్షత్రియులకు దేవత్వమేది | విలువిద్య |
| | వీరికి సద్ధర్మమెయ్యది | యాగము |
| | వీరికి మనుష్యభావమేది | భయము |
| | వీరికసద్ధర్మమేది | రక్షింపక విడుచుట |
| ౭ | యజ్ఞసామమెట్టిది | ప్రాణమువంటిది |
| | యజ్ఞయజుస్సెట్టిది | మనస్సువంటిది |
| | ఏది యజ్ఞమును వరించును | ఋగ్వేదము |
| | యజ్ఞము దేనిని అతిక్రమించదు | ఋగ్వేదమును |

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
|---|---|---|
| ౧౧ | పడుచున్నవాటిలో నేది శ్రేష్ఠము | వర్షము |
| | చల్లెడువాటిలో నేది శ్రేష్ఠము | విత్తనము |
| | ప్రతిష్ఠకైనవాటిలో నేది శ్రేష్ఠము | గోవులు |
| | కనెడివాటిలో నేది శ్రేష్ఠము | పుత్రుడు |
| ౧౩ | బ్రతికియుండియు బ్రతుకని వాడెవడు | ముఖ్యమైన ౫ దు యాగములు జెయ్యనివాడు |
| ౧౫ | భూమికంటె పెద్దదేది | తల్లి |
| | ఆకసముకంటె పొడవెవడు | తండ్రి |
| | వాయువుకంటె జవముగలదేది | మనస్సు |
| | తృణముకంటె లేసైనదేది | చింతా |
| ౧౭ | నిద్రపోవుచు కనుమూయనివేవి | మత్స్యములు |
| | బుట్టియు చైతన్యంబును పొందనిదేది | గ్రుడ్డు |
| | దేనికి హృదయము లేదు | రాతికి |
| | వేగముచే నేది పెరుగును | నది |
| ౧౯ | దోవనడచెడువానికనుకూలమేది | గుంపు |
| | గృహస్థునికి స్నేహితురాలెవరు | భార్య |
| | రోగపీడితునికి మిత్రుడెవడు | వైద్యుడు |
| | మృతించెడివానికేయ్యది మిత్రము | దానము |
| ౨౧ | సర్వభూతములకతిథెవడు | అగ్ని |
| | ప్రాచీనధర్మమేలాటిది | అమృతమువలె ననుభవింప తగినది |
| | అమృతమేది | సోమతీర్థమే |
| | జగత్తు యే ప్రధానముతో కూడినది | వాయుప్రధానము |
| ౨౩ | యెవడొక్కడే సంచరించుచున్నాడు | సూర్యుడు |

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
|---|---|---|
| | యెవడుపుట్టిమ్మతిరుగాపుట్టును | చంద్రుడు |
| | మంచుకుమందేది | అగ్ని |
| | నిండుజలమునేదిపొందినది | భూమి |
| ౨౫ | ధర్మముయేదిముఖ్యముగాగలది | సామర్థ్యముఖ్యముగా |
| | కీర్తియెదిముఖ్యముగాగలది | దానముఖ్యముగా |
| | స్వర్గమునకేదిముఖ్యమైనత్రోవ | సత్యము |
| | సుఖమేయాధారముతోగూడినది. | మంచినడవడిక |
| ౨౬ | మనుష్యునికాత్మయేది | పుత్రుడు |
| | దైవముచేనేర్పడుస్నేహితరాలుయేది | భార్య |
| | వీనికిజీవనమేది | మేఘము |
| | వీనికిముఖ్యముగకోరతగినదేది | దానము |
| ౨౯ | గొప్పతనములో ఉత్తమగొప్పతనమెది | నేర్పరితనము |
| | ధనములలో యుత్తమధనమేది | వినికిడి |
| | లాభములలో ఉత్తమలాభమెయ్యది | ఆరోగ్యము |
| | సుఖములలో నుత్తమసుఖమేది | తృప్తి |
| ౩౦ | యెదివుత్తమధర్మము | హింసించకుండుట |
| | యెల్లప్పుడుఫలించుధర్మమేది | వేదోక్తధర్మము |
| | జనులుదేనినణచిదుఃఖించరు | మనస్సును |
| | యెవరితోటిసాంగత్యముచెడదు | సాధువులతోటి |
| 33 | దేనినివిడిచిప్రియుడవుచున్నాడు | గర్వమును |
| | దేనినివిడిచినయేడవడు | కోపమును |
| | దేనినివిడిచినద్రవ్యవంతుడగును | ఆశను |
| | దేనినివిడిచినసుఖవంతుడగును | లోభమును |
| 3౫ | విప్రునికొరకుదానమెందుకవును | పాపనివృత్తికై |

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
|---|---|---|
| | నటనర్తకులకు దాన మెందుకవును | కీర్తికై |
| | పనివారలకు దాన మెందుకవును | రక్షణకై |
| | రాజులకిచ్చుట నెందుకవును | భీతికై |
| ౩౭ | దేనిచేత లోకమావరింపబడినది | అజ్ఞానముచేత |
| | దేనిచే ప్రకాశించదు | చీకటిచే |
| | దేనిచేత స్నేహితులను కూడా విడుచుచున్నాడు | కృపణతచే |
| | దేనిచే స్వర్గము నుపొందడు | సంగముచేత |
| ౩౯ | పురుషు డెట్లు మృతించినవాడవును | దరిద్రుడైన యెడల |
| | దేశ మెట్లు చెడినదవును | రాజులేనియడల |
| | శ్రాద్ధ మెట్లు చెడినదౌను | శ్రోత్రియుడు లేనియడల |
| | యాగ మెట్లు చెడినదౌను | దక్షిణయివ్వనియెడల |
| ౪౧ | దిక్కేది | సాధువులు |
| | జలమేది | ఆకాశము |
| | అన్నమేది | భూమి |
| | విషమేది | యాచించుట |
| | శ్రాద్ధకాలమెయ్యది | బ్రాహ్మణుడు వచ్చినప్పుడు |
| ౪౩ | తపస్సేది | తనధర్మము ననుష్ఠించుట |
| | దమమెయ్యది | మనస్సు నణచుట |
| | క్షమయేది | శీతోష్ణాదుల నోర్చుట |
| | లజ్జయేది | దుష్కార్యమునుండి మరలుట |
| ౪౫ | జ్ఞానమేది | యథార్థమును తెలుసుకొనుట |
| | శమమేది | చిత్తమణగుట |

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
|---|---|---|
| | దయయేది | అందరికిసుఖమునుకోరుట |
| | ఆర్జవమేమనిచెప్ప బడును | బుద్ధిసమముగానుండుట యని |
| ౪౨ | పురుషులకుశత్రువేది | కోపము |
| | వ్యాధియేది | లోభము |
| | సాధువెవడు | అన్నిటికనుకూలుడు |
| | అసాధువెవడు | దయలేనివాడు |
| ౪౮ | మోహమెయ్యది | ధర్మములను తెలుసుకొనక యుండుట |
| | మానమేది | తనయందుపక్షముంచుట |
| | ఆలస్యమేది | ధర్మములనుచెయ్యకుండుట |
| | శోకమేది | అజ్ఞానము |
| ౫౧ | స్థైర్యమేమనబడును | తనధర్మమందు సందేహించకుండుటయైన |
| | ధైర్యమేది | ఇంద్రియనిగ్రహము |
| | స్నానమేద్ది | చెడ్డతలంపులేకుండుట |
| | దానమేమిటిది | జంతువులకాపాడుట |
| ౫౩ | పండితుడెవడు | ధర్మములను తెలుసుకొన్నవాడు |
| | మూర్ఖుడెవడు నాస్తికుడెవడు | మూర్ఖుడే |
| | కామమెయ్యది | సంసారహేతువే |
| | మత్సరమేది | మనస్సునతపించుట |
| ౫౪ | అహంకారమేది | నిండుఅజ్ఞానము |
| | దంభమేది | చేసినధర్మమును తెలిపించుట |
| | దైవమేది | దానఫలము |

| శ్లోకసంఖ్య. | ప్రశ్నలు. | సమాధానములు. |
| --- | --- | --- |
| | పైశున్యమేమిటిది | ఇతరులనిందించుట |
| ౫౭ | ధర్మార్థకామములొకచోటనెట్లు చేరును | ధర్మముతో భార్యచేసినయెడల |
| ౫౮ | శాశ్వతనరకమెట్లుకలుగును | ద్రవ్యముండి పొరుగు వారికివ్వక తా ననుభ వించక శాస్త్రములను నమ్మకున్న |
| ౬౩ | దేనిచేతబ్రాహ్మణ్యముసిద్ధించును | అనుష్ఠానముచేత |
| ౬౮ | సంతోషించెడువాడెవడు | అప్పులేకయింటనున్నవాడు స్వతంత్రుడు |
| | యేదిహాశ్చర్యము | మృతులజూచుచు తన స్థిరమును గోరుట |
| | యెదిమార్గము | పెద్దలుపోయినత్రోవ |
| | లోకవాడుకయెయ్యది | కాలపురుషుడందరిని హోమము జేయుచున్నాడనెడిది |
| ౭౩ | పురుషుడెవడు | యెవ్వని ఖ్యాతి పేరు సర్వవ్యాపకమోవాడు |
| | సర్వధనీయెవడు | సుఖదుఃఖములను సమముగనెంచువాడు |
| | సవతితల్లికొడుకునేలబ్రతికించెదవు | నాతల్లి వలె నాసవతితల్లి పుత్రవంతురాలగుటకు |

ఒకశ్లోకసంఖ్యమొదలుకొని మరియొకశ్లోకసంఖ్యవరకు ప్రశ్నోత్తరము లణగియున్నవి. ఆశ్లోకసంఖ్యలప్రకారం చూచుకొనగా విశేషతాత్పర్యములును తెలియబడును.

యక్షప్రశ్నల విషయసూచిక సమాప్తము.

శ్రీ

శ్రీ ర స్తు.

శ్రీ రామాయనమః.

# యక్ష ప్రశ్నలు.

శ్లో॥ వ్యాసంభీష్మం ప్రణమ్యాహం భగవంతంచ పాండవాన్।
యక్షప్రశ్నోత్తరశ్లోకభావంవచ్మియథాశ్రుతం॥

యక్షః॥ కింస్విదాదిత్యమున్నయతి కేచతస్యాభితశ్చరాః।
కశ్చైనమస్తంనయతి కస్మింశ్చ ప్రతితిష్ఠతి॥ ౧

తా॥ సూర్యునెయ్యదిపైమార్గమున పోవునట్లు చేయుచున్నది, అనగామనకుప్రేరకుడైన సూర్యునికిన్ని ప్రేరకుడెవ్వడు, ఆసూర్యునిచుట్టి (సహాయార్థమై)సంచరించెడువారెవరు, సూర్యుని అస్తమించుటను, గురించి నెవడు ప్రేరేపించుచున్నాడు, సూర్యుడు దేనియందు నిలబడియుంటున్నాడు.

యుధిష్ఠిరః॥ బ్రహ్మాదిత్యమున్నయతి దేవాస్తస్యాభితశ్చరాః।
ధర్మశ్చాస్తంనయతిచ సత్యేచ ప్రతితిష్ఠతి॥ ౨

తా॥ పరబ్రహ్మము సూర్యునిపైమార్గమునపోవునట్లుచేయుచున్నది, అనగాభీషోదేతిసూర్యః అనే ఉపనిషద్వాక్యమువలన సూర్యుడున్నూ పరమాత్మునికి లోబడినవాడై అతనియందలి భీతిచేత ఉదయించుచున్నాడని, గాయత్రీతాత్పర్యవిశేషములయందు(సవితుఃవరేణీయంభర్గః)అనుటకు సూర్యాన్తర్గత భగవత్తేజస్సని తాత్పర్యము చేతనున్నూ సూర్యునికిన్ని ముఖ్యప్రేరకుడుపరమాత్మయని ఉత్తరమును చెప్పెను. ఆసూర్యునికి సహాయభూతులు దేవతలు. ధర్మస్వరూపియైనయమధర్మరాజే అతనిని

గురించి నాశనమునుపొందించుచున్నాడు, అనగా అస్తమింపజేసి ప్రాణులయొక్క ఆయుర్వర్ష భాగమం దింతుకెంత జరిగినదని చూపింపబడుచున్నది. సూర్యుడు సత్యమందే నిలబడియుంటున్నాడు, సత్యమనగాపరమాత్మ. పంచభూతములు. (సమదర్శనం) అందరియందేకబుద్ధి సత్యవాక్యము యిన్నిటిలో పరమాత్మయనెడు అర్థము సాధువైనది గనుక సూర్యునికి పరమాత్మయాధారము.

యక్షః॥ కేనస్విచ్ఛ్రోత్రియోభవతి కేనస్విద్విన్దతే మహత్।
కేనస్విద్ద్వితీయవాన్ భవతి రాజన్ కేనచబుద్ధిమాన్॥ ౩

తా॥ మనుజుడు దేనిచేత శ్రోత్రియుడగును దేనిచేతగొప్పతనమునుపొందును దేనిచేత రెండవవానితోగూడినవాడగును, అనగా సహాయవంతుడగును. దేనిచేతబుద్ధిమంతు డగుచున్నాడు.

యుధి॥ శ్రుతేన శ్రోత్రియోభవతి తపసా విందతేమహత్।
ధృత్యాద్వితీయవాన్ భవతి బుద్ధిమాన్ వృద్ధసేవయా॥ ౪

తా॥ వేదముచేత మనుజుడు శ్రోత్రియుడగును (శ్రోత్రియశ్ఛందోఽధీతే) అనేసూత్రముచేత వేదమభ్యసించినవాడే శ్రోత్రియుడనిభావము. కొందరుపెద్దలవలన అనేకసాధువృత్తాంతములు వినుట చేతనే శ్రోత్రియుడని వచించెదరు. కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతములతోకూడిన తపస్సుచేతనే గొప్పతనమునుపొందును. అనగా ఐశ్వర్యవిశేషముతోగూడి రాజరాజాధికారమున్నను విశ్వామిత్రాదులకువలె అంతట అన్నిటికి అన్నిప్రకారములతో ప్రయోజనపడదని తపశ్శక్తిచేత అంతటఅన్నివిషయములకు అనేకప్రకారములతో వసిష్ఠభరద్వాజాదులవలె గొప్పతనమును పొందుననిభావము. తానొకడైనను ధైర్యముచేతమరివకనితోగూడినవాడుగ నగుచున్నాడు. జ్ఞానవయోవృద్ధుల నుపాసించుటచేత బుద్ధిమంతుడగును. అనగా జ్ఞానవృద్ధులైనందున తత్త్వార్థములనువయోవృద్ధులైనందున లోకానుభోగములను చూపించుటచే బుద్ధిమంతు డగుననిభావము.

యక్షః॥ కింబ్రాహ్మణానాం దేవత్వం కశ్చధర్మస్సతామివ।
కశ్చైషాం మానుషోభావః కిమేషా మసతామివ॥ ౫

తా॥ బ్రాహ్మణులకు దేవత్వమెయ్యది సత్పురుషులకువలె వీరికి ధర్మమెయ్యది వీరికిమనుష్యభావమేది అసాధువులకువలె వీరికేమి ధర్మమున్నది.

యుధి॥ స్వాధ్యాయఏషాం దేవత్వం తపఏషాంసతామివ।
మరణంమానుషోభావో పరివాదో౽సతామివ॥ ౬

తా॥ యీబ్రాహ్మణులకు వేదాధ్యయనముగాని, పరమాత్మను తెలుసుకోనవలయుననే ఆలోచనగాని దేవలక్షణము, వీరికి సత్పురుషులకువలెనున్నధర్మము కృఛ్రచాంద్రాయణాత్మకమైన తపస్సు, యిటువంటి దేవలక్షణములతోగూడిన వీరికి మనుష్యధర్మమైనది మృతిజెందుట (అనగా శరీరమునువిడుచుట,) యసాధులకువలె వీరికున్నధర్మమునిందించుట.

యక్షః॥ కింక్షత్రియాణాం దేవత్వం కశ్చ ధర్మస్సతామివ।
కశ్చైషాం మానుషోభావః కిమేషామసతామివ॥ ౭

తా॥ క్షత్రియులకు దేవత్వమేది సత్పురుషులకువలె వీరికిధర్మమెయ్యది వీరికి మనుష్యభావ మెయ్యది! అసాధులకువలె వీరికి నడవడికయెయ్యది.

యుధి॥ ఇష్వస్త్రమేషాం దేవత్వం యజ్ఞఏషాం సతామివ।
భయంవైమానుషోభావః పరిత్యాగో౽సతామివ॥ ౮

తా॥ క్షత్రియులకు విలువిద్య దేవలక్షణము, అశ్వమేధాది యాగములజేయుట సాధుధర్మము, యుద్ధమందుభీతిజెందుట మనుష్యభావము, కాపాడమన్నిన్వేడుకొనినవారినివిడుచుటయే సాధుధర్మము.

యుధి॥ కిమేకంయజ్ఞియంసామ కిమేకం యజ్ఞియంయజుః।
కాచైకావృణుతేయజ్ఞం కాంయజ్ఞోనాతి వర్తతే॥ ౯

తా॥ యజ్ఞమందలి సామవేదము యెంతముఖ్యమైనది, అటులనే

యక్షః॥ కింస్విత్ప్రవసతో మిత్రం కింస్విన్మిత్రం గృహే సతః।
ఆతురస్య చ కిం మిత్రం కింస్విన్మిత్రం మరిష్యతః॥ ౧౯

తా॥ ప్రయాణికులకు స్నేహితుడెవడు ఇంటనుండెడివానికి స్నేహితుడెవడు, రోగపీడితునికి నెవడు మిత్రుడు, చచ్చెడివానికి నేది మిత్రము.

యుధి॥ సార్థః ప్రవసతాం మిత్రం భార్యా మిత్రం గృహే సతః।
ఆతురస్య భిషఙ్మిత్రం దానం మిత్రం మరిష్యతః॥ ౨౦

తా॥ ప్రయాణికులకు గుంపు స్నేహితుడు. గృహస్థునికి పత్నియే స్నేహితురాలు రోగపీడితునికి వైద్యుడే మిత్రుడు చచ్చెడివానికి దానమే మిత్రము.

యక్షః॥ కోఽతిథిస్సర్వభూతానాం కింస్విద్ధర్మస్సనాతనః।
అమృతం కింస్విద్రాజేన్ద్ర కింస్విత్సర్వమిదం జగత్॥ ౨౧

తా॥ అన్నిభూతములకు అతిథియెవడు ప్రాచీనధర్మమెటువంటిది అమృతమెటువంటిది యీజగత్తంతయు నెదిముఖ్యముగా గలది.

యుధి॥ అతిథిస్సర్వభూతానామగ్నిస్సోమో గవామృతం।
సనాతనోఽమృతం ధర్మః వాయుస్సర్వమిదం జగత్॥ ౨౨

తా॥ అన్నిభూతములకు అగ్నిహోత్రుడతిథి ప్రాచీన ధర్మము అమృతమువలె యనుభవించతగినది. స్వర్గమందుండెడి యమృతము యజ్ఞమందలి సోమలతా సంబంధించిన తీర్థమే. యీజగత్తంతయు వాయు ప్రధానముగా గలది.

యక్షః॥ కింస్విదేకో విచరతే జాతః కో జాయతే పునః।
కింస్విద్ధిమస్య భైషజ్యం కింస్విదావపనం మహత్॥ ౨౩

తా॥ ఎవడువకడే సంచరించెడివాడు పుట్టితిరుగా బుట్టెడువాడెవడు మంచుకు వైద్యమెది ఎది అధికజలమును పొందెను.—

యుధి॥ సూర్య ఏకో విచరతే చన్ద్రమా జాయతే పునః।
అగ్నిర్హిమస్య భైషజ్యం భూమిరావపనం మహత్॥ ౨౪

తా॥ సూర్యుడొకడె సంచరించుచున్నాడు (దేవతలు సహాయ

లై యున్నారని ముందు జెప్పినది విరోధమైనది గదాయన సంచరించుచు సమయమునకూడా సంచరించరని భావము.) చంద్రుడు పుట్టినవాడై తిరుగా పుట్టుచున్నాడు (క్షయించుటచేతయని భావము.) మంచుకు మందుయగ్ని. భూమి యధిక జలమును పొందినది.

యక్షః॥ కింస్విదేకపదంధర్మ్యం కిం స్విదేకపదంయశః।
కింస్విదేకపదంస్వర్గ్యం కింస్విదేకపదంయశః॥ ౨౫

తా॥ ధర్మతత్త్వము ఏముఖ్యాధార స్థానముతో కూడినది. కీర్తి ఏ ముఖ్యమైన మార్గముతో కూడినది దేవలోకము యే ముఖ్యమైన త్రోవతో గూడినది సుఖము యేముఖ్యమైన యాధారముతో కూడినది.

యుధి॥ దాక్ష్యమేకపదంధర్మ్యం దానమేకపదంయశః।
సత్యమేకపదంస్వర్గ్యం శీలమేకపదంసుఖం॥ ౨౬

తా॥ ధర్మము యొక్క ముఖ్యాధార స్థానమైనది సామర్థ్యమే కీర్తికిముఖ్యమార్గము యీవియే, స్వర్గమునకు త్రోవ అనృతరహితమై సత్యముగా పలుకుటే, సుఖమునకు ఆధారము మంచి స్వభావము మంచి నడవడికనేయని భావము.

యక్షః॥ కింస్విదాత్మామనుష్యస కింస్విద్దైవకృతస్సఖా।
ఉపజీవనం కింస్విదస్య కింస్విదస్య పరాయణం॥ ౨౭

తా॥ మనుష్యునికి తన ఆత్మయేది దైవముచేత నేర్పడిన స్నేహితు డెవడు వీనికిబ్రతుకేది వీనికిగొప్పవ్రతమేది.

యుధి॥ పుత్ర ఆత్మామనుష్యస్య భార్యాదైవకృతస్సఖా।
ఉపజీవనంచపర్జన్యః దానమస్యపరాయణం॥ ౨౮

తా॥ మనుజునికి తనయాత్మపుత్రుడు (బింబప్రతిబింబ భావముచే వీనియొక్క గుణకీర్తికళలు పుత్రునియందావిర్భవించినందున ఆత్మయని భావము.) దైవముచేత నేర్పడిన స్నేహితురాలు భార్య. అనగాసుఖదుఃఖములు సదాకూడియుండి యనుభవించవలయునుగాన భార్యయని జెప్పెను. వీనికి అన్నమాధారమయినందున అన్నమునకు పరంపరచే మే

ఘమాధారము గనుక మేఘమే జీవించుటకు తగినదని జెప్పెను. సర్వవిఘ్నములచే ఫలితమయిన దీవియని భావము.

యక్షః॥ ధాన్యానాముత్తమం కింస్విత్ ధనానాంస్యాత్కిముత్తమం।
లాభానాముత్తమం కింస్యాత్ సుఖానాంస్యాత్కిముత్తమం॥ ౨౯

తా॥ (ధన్యుని భావము ధాన్యము అనగా గొప్పతనము.) వాటిలో ఎది ఉత్తమమయిన గొప్పతనము. ధనములలో ఉత్తమమయిన ధనమెద్ది లాభములలో ఉత్తమలాభమెయ్యది సుఖములలో ఉత్తమసుఖమేది కొన్ని పుస్తకములలో ధన్యానామని పాఠమున్నది. (ఆపాఠమునకు) ధనవంతులకు శ్రేష్ఠధర్మమేమియని ప్రశ్నము. తతిమ్మ 3 ప్రశ్నలకు యీలాగే నిర్ధారణపక్షి లేకనే యర్థము.

యుధి॥ ధాన్యానాముత్తమందాక్ష్యం ధనానాముత్తమంశ్రుతం।
లాభానాం శ్రేష్ఠమారోగ్యం సుఖానాంతుష్టిరుత్తమా॥ ౩౦

తా॥ గొప్పతనములలో నుత్తమమైన గొప్పతనము నేర్పరితనము, చెయ్యతగినవాటిని చేసి చెయ్యతగనివాటినిమాని గొప్పతనమును పొందవలయును. ఆకర్తవ్యాకర్తవ్యాంశములు నేర్పరితనంచే నెరవేరును గనుక సామర్థ్యమని ఉత్తరమిచ్చెను (౨ పాఠము) ధనవంతులకు ఉత్తమధర్మము నేర్పరితనము అనగా దానిని వృద్ధిచేయుట వ్యర్థముగా శెలవు చెయ్యకుండుట ఇంచుకైన సాధువుల కుపకరించుట యీలాటి సామర్థ్యమే ధనికులకు ముఖ్యధర్మమని యభిప్రాయము. ధనములలో ఉత్తమధనము పెద్దలవలన వినికిడి. లాభములలో శ్రేష్ఠలాభము రోగములేకుండుట యెన్నిలాభములున్నను రోగపీడితుడైన లాభముతోచక యీరోగమే తోచునని భావము. సుఖములలో గొప్ప సుఖము తృప్తి. తృప్తియున్న యెడల అన్నిసుఖములుగలుగునని భావము. రెండోపాఠమునందు తతిమ్మా 3 కిన్ని నిర్ధారణపక్షి అర్థం లేక పోయినను ఫలితతాత్పర్యమొకటె.

యక్షః॥ కశ్చధర్మః పరోలోకే కశ్చధర్మస్సనాతనః।
కిం నియమ్యనశోచంతికైశ్చ సన్ధిర్నజీర్యతే॥ 3౧

తా॥ లోకమున ఉత్తమధర్మమెయ్యది. ఏ ధర్మమెల్లప్పుడు ఫలించుచునుండు దేనిని (స్వాధీనమును) అణచుకొనిన జనులేడవరు ఎవరితోటి (సమాగమము) సాంగత్యము చెడదు.

యుధి॥ ఆనృశంస్యంపరోధర్మః త్రయీధర్మస్సదాఫలః।
మనోయమ్యనశోచంతి సద్భిస్సన్ధిర్నజీర్యతే॥ 3౨

తా॥ పొరుగువారిని హింసించకుండుట గొప్పధర్మము. వేదోక్తధర్మమెప్పుడు ఫలించుచుండును, మనస్సనే ఇంద్రియమును అణచుకొనినజనులేడవరు, సత్పురుషులతోటి సాంగత్యముచెడదు, క్రియకర్త ఉభయులు చెడరని భావము.

యక్షః॥ కింనుహిత్వాప్రియోభవతి కింనుహిత్వానశోచతి।
కిన్నుహిత్వార్థవాన్భవతి కిన్నుహిత్వాసుఖీభవేత్॥ 33

తా॥ మనుజుడు దేనిని విడిచి జనులకు ప్రియకరుడగును దేనినివిడిచియేడవకనుండును, దేనినవిడిచిన ద్రవ్యవంతుడగును, దేనినివిడిచిన సుఖవంతుడగును.

యుధి॥ మానంహిత్వాప్రియోభవతి క్రోధంహిత్వానశోచతి।
కామంహిత్వాఽర్థవాన్ భవతిలోభంహిత్వాసుఖీభవేత్॥ 3౪

తా॥ గర్వమును విడిచిన జనులకు ప్రియుడవును కోపమును విడిచినట్లైతే నేడవకయుండును. ఆశనువిడిచిన ద్రవ్యవంతుడగును కృపణతను వదలిన సుఖవంతుడగును.

యక్షః॥ కిమర్థంబ్రాహ్మణేదానం కిమర్థంనటనర్తకే।
కిమర్థంచైవభృత్యేషు కిమర్థంచైవరాజసు॥ 3౫

తా॥ విప్రుని విషయమందీవిమెందు కొరకగును, ఆడెడి ఆడించెడి నటనర్తకుల విషయమైన యీవిమెందు కొరకగును, సేవకుల విషయ

మైన యీవిమెందు కొరకగును రాజుల విషయమైన యీవి యెందు కొరకగును.

యుధి॥ ధర్మార్థం బ్రాహ్మణేదానం యశోర్థంనటనర్తకే।
భృత్యేషుభరణార్థం వైభయార్థం చైవరాజసు॥ ౩౬

తా॥ బ్రాహ్మణవిషయముగా నిచ్చుట ధర్మముకై య్యే (అ) ధర్మేణపాపమపనుదతి) యని ధర్మము పాపమును పోగొట్టెడుదిగనుక పాపమును పోగొట్టుకొనుటకై య్యే యని ఫలితార్థము) ఆడెడువారు ఆడించెడువారి విషయమున యివ్వడము తన్నుపొగడుట కొరకై య్యే, సేవకుల విషయమున యివ్వడము(పరస్పరం)కాపాడుటకైయే, రాజులవిషయమందీవి భీతికై య్యే. (అనగా రాజులకేదైనా వుత్తమ పదార్థములొసంగిన (సంతుష్ట క్షత్రియోహతః) అన్నట్లు రాజులు తృప్తిపడనివారుగనుక విశ్వామిత్రాదులవలే తిరుగా నివ్వమని బాధించుదురు కావున రాజుల కివ్వడమునకు భయమే ప్రయోజనమని భావము.

యక్షః॥ కేనస్విదావృతోలోకః కేనస్విన్నప్రకాశతే।
కేనత్యజతిమిత్రాణి కేనస్వర్గంనగచ్ఛతి॥ ౩౭

తా॥ దేనిచేత జగత్తావరింప బడినది. దేనిచేత ప్రకాశించదు దేనిచేత స్నేహితులనుగూడా విడుచుచున్నాడు, దేనిచే స్వర్గమును పొందడు.

యుధి॥ అజ్ఞానేనావృతోలోకః తమసాన ప్రకాశతే।
లోభాత్యజతిమిత్రాణి సంగాత్స్వర్గంనగచ్ఛతి॥ ౩౮

తా॥ అజ్ఞానము చేత జగత్తావరింపబడినది. చీకటి చేత ప్రకాశించదు. కృపణతవలను స్నేహితులనుగూడా విడుచుచున్నాడు. ఇంద్రియవిషయముల సంగమువలన ఉత్తమలోకమును పొందడు.

యక్షః॥ మృతఃకథంస్యాత్పురుషః కథంరాష్ట్రంమృతంభవేత్।
శ్రాద్ధంమృతంకథంవాస్యాత్ కథంయజ్ఞోమృతోభవేత్॥ ౩౯

తా॥ జీవముండియు చచ్చినవాడెటులగును (రాష్ట్రము) దేశమె

టుల నశించినదగును. శ్రాద్ధమెటుల చెడిపోయినదగును. యాగమెట్లు చెడిపోయినదగును.

యుధి॥ మృతోదరిద్రఃపురుషః మృతంరాష్ట్రమరాజకం।
మృతమశ్రోత్రియంశ్రాద్ధం మృతోయజ్ఞస్త్వదక్షిణః॥ ౮౦

తా॥ బ్రతికినవాడైనను దరిద్రుడైన పురుషుడు చచ్చినవాడు, రాజు లేని రాష్ట్రము చెడిపోయినదవును, వేదమును చదివినవాడు లేని శ్రాద్ధము చెడిపోయినదగును, దక్షిణయివ్వని యాగము చెడిపోయినదవును.

యక్షః॥ కాదిక్కిముదకంప్రోక్తం కిమన్నంకించవైవిషం।
శ్రాద్ధస్యకాలమాఖ్యాహి తతఃపిబహరస్వచ॥ ౮౧

తా॥ అంతటికిదిక్కేది. నీరుయేదియని చెప్పబడినది. యెయ్యేదియన్నము, యేదివిషము, శ్రాద్ధమునకు కాలమును జెపుము, పిమ్మటనీరును త్రాగుము తమ్ముల నెత్తుకొనుము.

యుధి॥ సంతోదిక్ జలమాకాశం గౌరన్నం ప్రార్థనావిషం।
శ్రాద్ధస్యబ్రాహ్మణఃకాలః కథంవాయక్షమన్యసే॥ ౮౨

తా॥ అంతటికి దిక్కు సత్పురుషులే అనగా సత్పురుషులే దిక్కుతో నడిచి కృతార్థులైరో ఆదిక్కే అందరికిదిక్కుదిక్కనగా మార్గము. ఆకాశము జలము. (అన, అంతరాళముననుండి మేఘములు వర్షించుటచే జలము గలుగునని పైనుండి జలము కలుగునని భావము.) భూమియన్నము(తినుట కాహారమంత భూమియందున్నదని భావము)యాచించుట విషము వైరాగ్యము లేకుండుటవలన విషమైనది. శ్రాద్ధమునకు కాలము బ్రాహ్మణుడువచ్చు కాలమే అనగా యాజ్ఞవల్క్యస్మృతిన ద్రవ్య బ్రాహ్మణ సంపత్తియని ఉన్నందున ఉత్తమ బ్రాహ్మణుడు సంప్రాప్తమైన యడల శ్రాద్ధము చెయ్యవలసిన కాలము, గనుక ఓయక్ష నీవెటుల తలచెదవో.

యక్షః॥ తపఃకింలక్షణంప్రోక్తం కోదమశ్చప్రకీర్తితః।
క్షమాచకాపరాప్రోక్తా కాచహ్రీఃపరికీర్తితా॥ ౮౩

తా॥ తపస్సు యేలక్షణముతో కూడినదని చెప్పబడుచున్నది. దమ మేదియని చెప్పబడుచున్నది. క్షమ ఏదియని చెప్పబడుచున్నది. సిగ్గు యేదని పలకబడుచున్నది.

యుధి॥ తపస్స్వధర్మవర్తిత్వం మనసోదమనందమః।
క్షమాద్వంద్వసహిష్ణుత్వం హ్రీరకార్యనివర్తనం॥ ౪౪

తా॥ దేశకాలప్రకృతులను అనుసరించి తనకెంతధర్మము శాస్త్రమందు చెప్పబడినదో యదియే స్వధర్మము దానిని యనుసరించియుండుట తపస్సని చెప్పబడును (కృచ్ఛ్రచాంద్రాయణాదులున్ను యీస్వధర్మమం దన్వయించును) దమమనగా మనస్సు యొక్క ఉపశాంతి (సంకల్పరాహిత్యమని భావము) క్షమయనగా శ్రమయుండెడవక సుఖమందు సంతోషించక శీతోష్ణ సుఖదుఃఖలాభాలాభము మొదలైన ద్వంద్వముల నోర్చుట క్షమయని చెప్పబడును. లజ్జయనగా యెన్నైనా వక కార్యమందు మనస్సంకోచము యిచ్చట శాస్త్రానుక్తకార్యమందు సంకోచము కలిగిదానినుండి నివృత్తించుట లజ్జయనబడును.

యక్షః॥ కింజ్ఞానంప్రోచ్యతేరాజన్ కశ్శమశ్చప్రకీర్తితః।
దయాచకాపరాప్రోక్తా కిమార్జవముదాహృతం॥ ౪౫

తా॥ రాజా జ్ఞానమేదియని చెప్పబడుచున్నది శమమేదియని చెప్పబడుచున్నది దయయేదియని పలకబడుచున్నది ఆర్జవమేదియని ఉదహరింపబడుచున్నది.

యుధి॥ జ్ఞానంతత్వార్థసంబోధ శ్శమశ్చిత్తప్రశాన్తతా।
దయాసర్వసుఖైషిత్వం ఆర్జవంసమచిత్తతా॥ ౪౬

తా॥ జ్ఞానమనగా తత్వ పదార్థములను తెలుసుకొనుట (అనగా మేప్రళయమందున్ను క్షీణించకనున్న ఈశ్వరాదినిత్యపదార్థములను తెలుసుకొనుట. చిత్తమణగి నిర్వ్యాపారముతో నుండుటయే శమమని చెప్పబడును. శమదమములకు కొన్నిచోట ఇంద్రియ శ్శాంతి మన శ్శాంతియని వ్రాయుచ్చెదరు దయయనగా సర్వప్రాణుల సుఖములను కోరుట. (పర

దుఃఖదుఃఖిత్వము పరదుఃఖాఽసహిష్ణుత్వము) ఇతరులు దుఖిఃంచునపుడు తానోర్వకుండుట తానుదుఃఖించుట దయయనిచెప్పెదు లక్షణములును ప్రాణుల దుఃఖకాలమున సుఖముకోరుటకు పూర్వాంగములై యేర్పడును గనుక యీ ౩ లక్షణములు. ఆవశ్యకములే ఆర్జవమనగా చెడ్డ తలంపు లేకుండుటయని కొందరు. మనోవాక్కాయ కర్మములేకరీతిగానడచుట యనికొందరు.

యక్షః॥ కశ్శత్రుర్దుర్జయః పుంసాంకశ్చ వ్యాధిరనన్తకః।
కీదృశశ్చహితస్సాధు రసాధుః కీదృశస్స్మృతః॥ ౮౭

తా॥ పురుషులకు జయించకూడని శత్రువెవడు. తీరరాని వ్యాధి యేది. ఎట్టిహితుడు సాధువనబడును అసాధువెటువంటివాడు.

యుధి॥ క్రోధస్సుదుర్జయశ్శత్రుర్లోభోవ్యాధిరనన్తకః।
సర్వభూత హితస్సాధు రసాధుర్నిర్దయస్స్మృతః॥ ౮౮

తా॥ పురుషులకు జయించకూడని శత్రువుకోపము, కార్పణ్యమే తీరనివ్యాధి, సమస్తభూతములకనుకూలుడే సాధువు, తనకార్యమునైనా వదలి ఇతరకార్యములను సాధించువాడనిభావము. సర్వభూతములయందు దయలేనివాడే అసాధువనంబడును.

యక్షః॥ కోమోహః ప్రోచ్యతేరాజన్ కశ్చమానః ప్రకీర్తితః।
కిమాలస్యంచ విజ్ఞేయం కశ్చశోకః ప్రకీర్తితః॥ ౮౯

తా॥ మోహమేదియని రాజా చెప్పబడుచున్నది మాన మేదియని చెప్పబడుచున్నది ఆలస్యమేది యని తెలియదగినది శోక మేదియని వాడు కొనబడుచున్నది.

యుధి॥ మోహోహిధర్మమూఢత్వంమానస్త్వాత్మాభిమానతా।
ధర్మనిష్క్రియతాలస్యం శోకస్త్వజ్ఞానముచ్యతే॥ ౯౦

తా॥ ధర్మమందు తెలివిలేకుండుట మోహము. తనయాత్మయందు గొప్పవాడని పూజించుకొనుట మానము (అనగాగర్వము) శాస్త్రోక్త కార్యములను చెయ్యకుండుట ఆలస్యమనంబడును. తెలుసుకొనకుండుట

శోకము (అనగా ధర్మములను తెలుసుకొనకయుండుటచే దుఃఖించ తగనివాటియందు దుఃఖము కలుగుననిభావము.

యక్షః॥ కింస్థైర్యం ఋషిభిః ప్రోక్తం కింధైర్యం సముదాహృతం।
స్నానంచ కింపరంప్రోక్తం దానంచ కిమిహోచ్యతే॥ ౫౧

తా॥ స్థైర్యమేదియని ఋషులచే చెప్పబడుచున్నది. ధైర్యమేదియని ఉదహరింపబడుచున్నది స్నానస్వరూపమెట్టిది స్నానమెట్టిదౌను, దానమిక్కడేదియని చెప్పబడుచున్నది.

యుధి॥ స్వధర్మే స్థిరతా స్థైర్యం ధైర్యమిన్ద్రియనిగ్రహః।
స్నానంమనోమలత్యాగః దానంవై భూతరక్షణం॥ ౫౨

తా॥ తనధర్మమందు సందేహించక పూని నిలుచుట స్థైర్యమనం బడును, ఇంద్రియములను స్వాధీనపరచుకొనుట ధైర్యము, మనస్సునదుస్సంకల్పరూపకమైన కల్మషమును పోగొట్టుకొనుట స్నానము యింకా వ్యాసస్మృతిన (దుస్స్వప్నదుర్విచింతితం) అనితలచకూడనిదానిని తలచు మనస్సును మార్చునట్టిది. శ్రమ కాలమున ప్రాణుల కాపాడుటయే దానము.

యక్షః॥ కఃపండితః పుమాన్ జ్ఞేయః నాస్తికఃకః ప్రకీర్తితః।
కోమూర్ఖః కశ్చకామస్స్యాత్ కోమత్సర ఇతిస్మృతః॥ ౫౩

తా॥ ఏపురుషుడు పండితుడని తెలియతగినవాడు నాస్తికుడెవడని చెప్పబడుచున్నదిమూర్ఖుడెవడు ఆశయేది మత్సరమేదియని తలచబడినది.

యుధి॥ ధర్మజ్ఞః పండితో జ్ఞేయః నాస్తికోమూర్ఖ ఉచ్యతే।
కామస్సంసారహేతుశ్చ హృత్తాపో మత్సరస్స్మృతః॥ ౫౪

తా॥ ధర్మములను తెలుసుకొన్నవాడు పండితుడని తెలియతగినదిమూర్ఖుడే నాస్తికుడని చెప్పబడుచున్నది ఆప్రశ్నలకు సమాధానమొకటి. జననమరణాత్మకమైన సంసారమునకు హేతువయేదో నదియేకామము, హృదయమునందు తపించుట మత్సరమనబడును.

యక్షః॥ కోఽహంకార ఇతి ప్రోక్తః కశ్చ దంభః ప్రకీర్తితః।
కింతద్దైవం పరప్రోక్తం కింతత్పైశున్యముచ్యతే॥ ౫౫

తా॥ యేదియహంకారమని చెప్పబడెను దంభమేదియని తీర్మానింపబడెను దైవమేదియని చెప్పబడినది కొండెము జెప్పువాడి లక్షణమేది.

యుధి॥ మహాఽజ్ఞానమహంకారః దంభో ధర్మధ్వజోచ్ఛ్రయః।
దైవం దానఫలం ప్రోక్తం పైశున్యం పరదూషణం॥ ౫౬

తా॥ తనఆత్మస్వరూపము వేరే ఒకవిధముగానుండను తాను లావని ధనికుడని కొంచమైన తెలియకుండుట అహంకారము ధర్మమనే కొడిని అందరికి తెలియుటకుగాను యెత్తిపెట్టుట ధంభము అనగా తాను ఫలానివాడు అని జనులకు తెలియుటకు టెక్కెము నెట్లు కట్టుచున్నాడో అట్లు జనులకు తెలియుటకుగాను అర్భాటముతోచేయుటదంభము ఈవిచే నేర్పడు ప్రయోజనమె దైవము. పొరుగువారిని దూషించుటనే కొండెము జెప్పేడువాని లక్షణము.

యక్షః॥ ధర్మమర్థశ్చ కామశ్చ పరస్పరవిరోధినః।
ఏషాంనిత్య విరుద్ధానాం కథమేకత్ర సంగమః॥ ౫౭

తా॥ ధర్మార్థకామములు 3 న్ను ఒకటికొకటివిరోధులుగదా నిత్యవిరోధులగు యీ 3 కి వకచోటసంబంధమెట్లు గలుగును.

యుధి॥ యదాధర్మశ్చభార్యాచ పరస్పర వశానుగా!
తదాధర్మార్థకామానాం త్రయాణా మపిసంగమః॥ ౫౮

తా॥ యెచ్చటభార్యయు ధర్మము ఒకటికొకటికి స్వాధీనముగానున్నదో (అనగా భార్యధర్మిష్ఠురాలుగానున్నయెడల) అచ్చట అర్థ కామములుచేరియుండును ద్రవ్యములు కామఫలము తానుగానే చేరునని భా.

యక్షః॥ అక్షయోః నరకః కేనప్రోచ్యతే భరతర్షభ।
ఏతన్మే పృచ్ఛతః ప్రశ్నం శీఘ్రం వక్తుమిహార్హసి॥ ౫౯

తా॥ ఓయుధిష్ఠిర దేనిచేత తగ్గని నరకలోకము సంభవించునని

చెప్పబడుచున్నది ఈప్రశ్న నడుగుతున్న నాకు శీఘ్రముగా చెప్పటకు తగి నవాడవగుచున్నావు.

యుధి॥ వేదేషు ధర్మశాస్త్రేషు మిథ్యాయోవై ద్విజాతిషు।
దేవేషు పితృధర్మేషు సోక్షయం నరకంవ్రజేత్॥ ౬౦

తా॥ యెవడు వేదములయందు ధర్మశాస్త్రములయందు బ్రాహ్మణులయందు దేవతలయందు పితృదేవతలయందు శ్రాద్ధాదులయందున్నబద్ధమని నిందించునోవాడు శాశ్వతమైన నరక ఫలమునుపొందును. ఇదిగాక,

యుధి॥ విద్యమానే ధనేలోభా ద్దానభోగవివర్జితః।
నాస్తినాస్తీతియోబ్రూయాత్ సోక్షయం నరకంవ్రజేత్॥ ౬౧

తా॥ ధనముండను లోభముచేత నితరులకివ్వక తాననుభవించక లేదు లేదని యెవడు చెప్పునోవాడు నిత్యనరకమునుపొందును.

యుధి॥ బ్రాహ్మణం స్వయమాహూయ యాచమానమకించనం।
పశ్చాన్నాస్తీతియో బ్రూయాత్ సోక్షయం నరకంవ్రజేత్॥ ౬౨

తా॥ దరిద్రుడై యాచించెడు బ్రాహ్మణుని తానుగానే పిలిచి ఆవెనక లేదని చెప్పెడువాడు నిత్యనరకమునుపొందును.

యక్షః॥ రాజన్కులేన వృత్తేన స్వాధ్యాయేన శ్రుతేనవా।
బ్రాహ్మణ్యం కేనభవతి ప్రబ్రూహ్యేతత్సునిశ్చితం॥ ౬౩

తా॥ ఓరాజా బ్రాహ్మణలక్షణము, వంశముచేతనా, నడవడికచేతనా, చదువుటచేత వినుటచేతనా, దేనిచేత నేర్పడుచున్నది బాగా తీర్మానించినదానిని చెప్పుము.

యుధి॥ శ్రుణుయక్ష కులంతాత నస్వాధ్యాయో నచశ్రుతం।
కారణంహి ద్విజత్వేచ వృత్తమేవనసంశయః॥ ౬౪

తా॥ అయ్యా వినుము బ్రాహ్మణలక్షణమందు కారణము వంశము కాదు చదవడము కాదు. వినుట కాదు మరియేదంటె నడవడికనే కారణమైనది సందేహములేదు అనగా (బ్రాహ్మణజాతౌ) అనే సూత్రముచే

కులముచేత బ్రాహ్మణ్యమేర్పడినను ఆబ్రాహ్మణ్య మాత్రముచేతనే ఫలిత
ముగాదు సదనుష్ఠానముచేత ముఖ్యముగా ఫలితమవును.

యుధి॥ వృత్తంయత్నేన సంరక్ష్యం బ్రాహ్మణస్య విశేషతః।
అక్షీణవృత్తోనక్షీణః వృత్తతస్తు హతోహతః॥ ౬౫

తా॥ నడవడిక ప్రయత్నముతో కాపాడతగినది. అందులో బ్రా
హ్మణునిచేత విశేషముగా కాపాడతగినది అనగాసమీపమున బ్రహ్మానం
ధమును పొందవలసినవాడు గనుక బహుజాగ్రతగా నడవడిక కాపాడ
దగినది నడవడికచెడనియడల వాడుచెడడు నడవడికవల్ల చెడిన యడల
చెడినవాడేయగును. యిదిగాక,

యుధి॥ పఠకాః పాఠకాశ్చైవ యేచాన్యే శాస్త్రచింతకాః।
సర్వేవ్యసనినోమూర్ఖాఃయః క్రియావాన్ సపండితః॥ ౬౬

తా॥ చదివెడువారు చదివించెడువారు శాస్త్రార్థములను చింతిం
చెడువారు యీచింతాపరులైన వీరందరు మూఢులే యెవడనుష్ఠానప
రుడో వాడు పండితుడనంబడును యిందువలననుష్ఠానంగొప్పదని తీర్మా
నించెను. ఇదిగాక,

యుధి॥ చతుర్వేదోపిదుర్వృత్తః నశూద్రాదతిరిచ్యతే।
యోగ్నిహోత్రపరోదాంతః సబ్రాహ్మణ ఇతిస్మృతః॥ ౬౭

తా॥ నాలుగు వేదములు చదివినను బ్రాహ్మణుడు దురనుష్ఠానపరు
డైనయడల శూద్రునికంటె అధికుడుగాడు యాగాదులయందు ప్రీతిగలి
గి ఇంద్రియముల జయించి మనసునణచుకొన్న (జాతిబ్రాహ్మణుడు బ్రా
హ్మణుడవును.

యక్షః॥ కోమోదతేకిమాశ్చర్యం కఃపంథాఃకాచవార్తికా।
వదమేచతురఃప్రశ్నాన్ మృతాజీవంతుబాంధవాః॥ ౬౮

తా॥ యెవడు సంతోషించుచున్నాడు యెదిహాశ్చర్యము.యెయ్యో
ది మార్గము. లోకమందు ఏమివాడుకొనుటయున్నది. నాయీనాల్గు
ప్రశ్నలకు బదులుచెప్పుము మృతించిన నీతమ్ములు బ్రతుకుదురు గాక.

3

## —(*) మోదతే. (*)—

యుధి॥ పంచమేఽహని షష్ఠేవాశాకం పచతిస్వేగృహే।
అనృణీచాప్రవాసీచ సవారిచర మోదతే॥ ౬౯

తా॥ దరిద్ర దశచేత ౫వ దినమందుగాని ౬వ దినమందుగాని (అనగా అయిదారు దినములకు వకతూరి) తనయింట కేవలం కూరను వండుచున్నాడు. అట్టి దరిద్రుడయినను అప్పులేక దేశందాట్టక నుండువాడు. ఓయక్షా సంతోషించుచున్నాడు. (అనృణస్త్వపరప్రేష్యః) అనివకపాఠము. అప్పుడు అప్పులేక పరతంత్రుడు గానివాడు సంతోషించుచున్నాడు.

## —(*) హాశ్చర్యము. (*)—

యుధి॥ అహన్యహనిభూతాని గచ్ఛన్తీహయమాలయం।
శేషాస్థిరత్వమిచ్ఛన్తి కిమాశ్చర్యమతఃపరం॥ ౭౦

తా॥ ఇచట ఒక్క దినమున అనేకప్రాణులు యమలోకమునకు బోవుచున్నారు పోతూవుండెడె వీరినిచూచుచున్న మిగతవారు తాముపోమని శాశ్వతముగానుండుటను అపేక్షించుచున్నారే ఇంతకంటెవేరే ఏమి ఆశ్చర్యము. మాయచే నింత ఆశ్చర్యము కలుగుచున్నదని భావము.

## —(*) మార్గము. (*)—

యుధి॥ తర్కో౽ప్రతిష్ఠ శ్రృతయోవిభిన్నాః
నైకోమునిర్యస్యమతంప్రమాణం।
ధర్మస్యతత్వం నిహితంగుహాయాం
మహాజనోయేనగతస్సపంథాః॥ ౭౧

తా॥ ఊహించుటయు నిలువదు, వేదములో నానావిధములైనవి, యే ఋషియొక్క మతము ప్రమాణమో అట్టిఋషియు నొకడుకాదు బహుమందియున్నారు. ధర్మముయొక్క వాస్తవము యేదోవక హృదయమందున్నది గనుక పెద్దలైనవారేమార్గముతో నడిచిరో అదేమార్గము.

—(*) వార్తా. (*)—

యుధి॥ అస్మిన్మహామోహమయేకటాహే
సూర్యాగ్నినారాత్రిదినేంధనేన।
మాసర్తుదర్వీపరిఘట్టనేన
భూతానికాలఃపచతీతివార్తా॥ ౭౨

తా॥ గొప్ప అజ్ఞానమయమైన యీ బ్రంహ్మాండ కటాహమందు. సూర్యుడనే అగ్నిచేత రాత్రిపగలనే సమిధలచేత మాసము ఋతువనే పెద్దగరిటెలయొక్క చలనములచేత కాల పురుషుడు సమస్త భూతములను వండుచున్నాడనెడి వార్తవినబడుచున్నది.

యుధి॥ వ్యాఖ్యాతామేత్వయాప్రశ్నాః
యాధాతథ్యం పరంతప।
పురుషంత్విదానీం వ్యాఖ్యాహి
యశ్చ సర్వధనీనరం॥ ౭౩

తా॥ ఓరాజా నీచేత నాకొరకు యధార్థముగా బహుప్రశ్నలకు సమాధానములు చెప్పబడినవి ఇప్పుడు పురుషుడనెడివాడిని యెవడు సర్వధనములు గలిగినవాడోవానిని విస్తరించి చెప్పుము,

యుధి॥ దివం స్పృశతి భూమించ
శబ్దః పుణ్యేన కర్మణా।
యావత్స శబ్దో భవతి
తావత్పురుష ఉచ్యతే॥ ౭౪

తా॥ పుణ్యకర్మచేత యెవనియొక్క శబ్దము (అ పేరు) భూమి ఆకాశపర్యంతము విస్తరించి తాకుచున్నదో ఆశబ్దమున్నదాక వాడు పురుషుడని చెప్పబడును.

యుధి॥ తుల్యేప్రియాప్రియేయస్యసుఖదుఃఖే తథైవచ।
అతీతానాగతేచోభే సవైసర్వధనీనరః॥ ౭౫

తా॥ యెవనికి ప్రియాఽప్రియములు సుఖదుఃఖములు జరిగెడివి జ

రగబాహ్యోడివి యీ రెండు రెండుగా నున్నవి సమానములోనట్టివాడు సర్వధనములు కలవాడని చెప్పబడును.

యక్షః॥ వ్యాఖ్యాతః పురుషో రాజన్యశ్చ సర్వధనీనరః।
తస్మాత్వమేకో భ్రాత్రూణాం యమిచ్ఛసి సజీవతు॥ ౭౬

తా॥ ఓ రాజా నీచేత పురుషుడనెడివాడు సర్వధనీయనెడు వాడు చెప్పబడెను గనుక యీ నలుగురు సహోదరులలో నెవ్వనిగోరెదవో వాడొకడుమాత్రం జీవించుగాక యనిచెప్పెను.

యుధి॥ శ్యామోయ ఏషరక్తాక్షో బృహత్సాల ఇవోద్గతః।
వ్యూఢోరస్కో మహాబాహు ర్నకులో యక్షజీవతు॥ ౭౭

తా॥ యీనీలవర్ణముతో గూడి యెఱ్ఱని నేత్రములతోగూడినవాడై విస్తరించిన వక్షస్థలముతో దీర్ఘ బాహువులతో గూడిన నకులుడనెడివాడు పడిన సాలవృక్షము లేచినటువలె ఓయక్ష బ్రతుకని.

యక్షః॥ ప్రియస్తేభీమసేనోఽయం అర్జునోవః పరాయణం।
సకస్మాన్నకులోరాజన్ సాపత్నంజీవమిచ్ఛసి॥ ౭౮

తా॥ నీకు భీమసేనుడు మహా ప్రియమయినవాడు అర్జునుడైతే ప్రాణమువంటివాడు ఇట్లుండగ సవతితల్లి కుమారుడైన నకులుని నేల జీవవంతునిగా నిచ్ఛయించుచున్నావు.

యక్షః॥ యస్యనాగసహస్రేణ దశసంఖ్యేనవై బలం।
తుల్యంతంభీమముత్సృజ్య నకులంజీవమిచ్ఛసి॥ ౭౯

తా॥ యే భీమునియొక్క బలమ్మైనది పదివేలయేనుగుల బలముతో సమానమైనదో అటువంటి భీమునివిడిచి నకులుని జీవవంతునిగా నేలనిచ్ఛయించెదవు.

యక్షః॥ అథైనమనుజంప్రాహు భీమసేనంప్రియంతవ।
అథకేనానుభావేన సాపత్నం జీవమిచ్ఛసి॥ ౮౦

తా॥ యీభీమసేనుని నీకుప్రియమైన తమ్మునిగా లోకులందరు చే

ప్పచున్నారిట్లుండను యేయభిప్రాయముచేత సవతితల్లికుమారుని జీవ
వంతునిగా నేల నిచ్ఛయించుచున్నావు.

యక్ష॥ యస్య బాహుబలం సర్వే పాండవా స్సముపాసతే।
అర్జునం తముపాహాయ నకులం జీవమిచ్ఛసి॥ ౨౧

తా॥ పాండవులందరు యెవనియొక్క బాహుబలము నెదురుచూ
చుచున్నారో అట్టి అర్జునునివిడిచి నకులునిజీవంతునిగ నేలయిచ్ఛయించు
చున్నావు.

యుధి॥ ధర్మఏవహతోహన్తి ధర్మోరక్షతిరక్షితః॥
తస్మాద్ధర్మంనత్యజామిమానో ధర్మోహతో౽వధీత్॥ ౨౨

తా॥ ధర్మముచెడినయెడల చెరిపినవానిని చెరుచుచున్నది. అందు
వలన ధర్మమును నేనువిడువను. ధర్మమును చెఱచనియెడల చెఱపదు.

యుధి॥ ఆనృశంస్యంపరోధర్మః పరమార్థశ్చ మేమతః।
ఆనృశంస్యంచికీర్షామి నకులోయక్షజీవతు॥ ౨౩

తా॥ అహింసయే ముఖ్యమైనధర్మము అనగా పొరుగువారిని బా
ధించకుండుట అదేపరమార్థమని నాసమ్మతము అందువలన అట్టిఅహిం
సను చేయనిశ్చయించి యున్నాను గనుక నకులుడుబ్రతుకుగాక.

యుధి॥ ధర్మశీలస్సదారాజా యదిమాం మానవావిదుః।
స్వధర్మాన్నచలిష్యామి నకులో యక్షజీవతు॥ ౨౪

తా॥ నన్ను జనులెల్లప్పుడు ధర్మశీలుడైనరాజని తెలుసుకొను
చున్నారుకావున నాధర్మమునుండి నేనుచలించనునకులుడుజీవించుగాక.

యుధి॥ కుంతీచైవతు మాద్రీచ ద్వే భార్యేతు పితుర్మమ।
ఉభేసు పుత్రేస్యాతాంవై ఇతిమేనకులేమతిః॥ ౨౫

తా॥ మాతండ్రికి కుంతియు మాద్రియు ఇద్దరు భార్యలు యీయి
ద్దరుబిడ్డలతోగూడినవారగుగాక యనినాకునకులునియందు బుద్ధికలిగెను.

యుధి॥ యథాకుంతీ తథామాద్రీ విశేషోనాస్తిమేతయోః।
మాతృభ్యాం సమమిచ్ఛామి నకులో యక్షజీవతు॥ ౨౬

తా॥ కుంతియేలాగో మాద్రియు నటువంటిదే నాకు వారిద్దరియం దు విశేషమేమిలేదు ఆయిద్దరుతల్లులకొరకు సమానమును యిచ్చ యిం చుచున్నాను గనుక నకులుడు జీవించుగాక.

యక్షః॥ యస్యతేర్థాచ్చ కామాశ్చ ఆనృశంస్యం పరంమతం।
తస్మాత్తే భ్రాతరస్సర్వే జీవన్తు భరతర్షభ॥ ౮౭

తా॥ ఏనీకుపోరుగువారిని హింసించక ఉపకారము చెయ్యుటయే అర్థకామములుగా నేర్పడినవో (అనగా తపోధనుడన్నట్లుగా ఆనృశం స్య ధనుడవై తివో అట్టిధర్మాత్ముడైన నీయొక్కతమ్ములందరు జీవవంతు లగుదురుగాకయని యనుగ్రహించెను. ఇట్లనుగ్రహించి నంతలో నిద్ర పోయిలేచినట్లు లేచిన తమ్ములజూచి విస్మయించి నాయక్షునిజూచి మార్తండివా యేమహానుభావుడవు నీస్వరూపంబు నానతియ్యుమన నీతం డ్రియైన ధర్మదేవత యనిచెప్పి నీగుణముల తెలుసుకొనుటకడిగితి సంతో షించితి నీయభిమతం బడుగుమన యుధిష్ఠిరుండు నమస్కరించి నాకబ్రా హ్మణుని యరణి (హరిణంబపహరించిన తానునావద్ద మొరయిడ నేను యరణిని తెచ్చియిచ్చుట కంగీకరించి వెతకియుయరణి)గానసైతినికావున నాయరణి ననుగ్రహించు మనధర్మదేవతనవ్వి నీదగు ధర్మముల గుర్తెరు గంగ యరణి నపహరించితిగాని మృగమెక్కడిదని యరణి నొసంగి యభీష్టంబులన్నియునొసంగె గనుక వత్సమునకుగాను వచ్చినచేపువల్ల ధేను వుపాలు బహుమందికెట్లుపయోగ మవుచున్నదో ఆరీతినయక్షునికిగాను వాడ్రుచ్చిన సమాధానములు జిజ్ఞాసులకందరికి నుపయోగమవుచున్నది.

యక్షప్రశ్నలు సమాప్తము.

# ప్రకటన.

ఈ గ్రంథము వలయువారు చెన్నపట్టణము పాత చాకలపేట తిరువత్తియూరు హైరోడ్డు పడమటి శ్రేణిలో 85 నెంబరుగల గృహమున శ్రీమత్తిరుమలై కందాడై రామానుజాచార్యులవారి పేర ఏ - పి - పోస్టుద్వారా తెప్పించుకొనవచ్చును.

౧౨ పుస్తకములకు ఒక పుస్తకము బహుమతిగా నియ్యబడును.

ఓమ్

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

# శ్రీగీతారత్నమాల.

ఇది

వనపర్తిరామప్రపన్నదాస

నామాంతరుడగు

లెఫ్ట్ నెన్ట్ హా౯రివహాబ్

సెకెన్డ్ ఆ౯ కమ్యాన్డ్

జమియ్యతునిజాం మహబూబ్ గారిచే

తెనుగుతాత్పర్యసహితము

రచియింపబడినది.

---

వేదాన్త ప్రకాశికసభవల్ల

ప్రచురముచాయబడినది.

బ్రహ్మవిద్యావిలాసముద్రాక్షరశాలా

వనపర్తి.

---

శకగతాబ్దాః ౧౮౨౪ శుభకృత్ సం॥ శ్రావణశు॥ ౫

౧౯౦౩

ఓమ్

శ్రీకృష్ణపరమాత్మనేనమః

---

# శ్రీగీతారత్నమాల.

---

ఇది

వనపర్తి రామప్రపన్నదాస

నామాంతరుడగు

లెఫ్ట్ నెన్ట్ హెూ౹౹ రివహాబ్

సెకెన్డ్ ఆఁ౹ కమ్యాన్డ్

జమియ్యతు నిజాం మహబూబ్ గారిచే

తెనుగు తాత్పర్యసహితము

రచియింపబడినది.

---

వనపర్తి

వేదాన్త ప్రకాశికసభవల్ల

ప్రచురముచాయబడినది.

---

శక౧తాబ్దాః ౧౮౨౪ శుభకృత్ స॥ ర శ్రావణశు॥ ౫

౧౯౦౩

ఈ గ్రంథము

వనపర్తి సంస్థాన చిన్నరాణీగారైన

హెర్ హైనస్

సవై రాయాజానమ్మ అమ్మయ్యాగారి

దివ్యసముఖమునందు

సంగ్రహకర్తచే

అతివినయముగా

సమర్పించబడినది.

శుభమస్తు

శ్రీహయగ్రీవాయనమః.

## విషయసూచికతప్పుఒప్పులు.

| తప్పులు | ఒప్పులు | పు॥సం॥ |
|---|---|---|
| ౪. దైవాసురసంపదలుమరియు గుణాతీత లక్షణము. | ౫. కర్మప్రకరణము. | ౧౭ |
| ౫. జ్ఞానము. | ౬. జ్ఞానము... ... ... | ౨౦ |
| ౬. భక్తి. | ౭. భక్తి ... ... ... | ౨౩ |
| ౬. భక్తి. | ౭. భక్తి ... ... ... | ౨౫ |
| ౭. తపస్సు. | ౮. తపస్సు. ... ... | ౨౬ |
| ౮. సన్న్యాసము. | ౯. సన్న్యాసము. ... | ౨౮ |
| ౯. మనస్సుకామము. | ౧౦. మనస్సుకామము | ౩౦ |
| ౧౦. మరణకాలము. | ౧౧. మరణకాలము. | ౩౨ |
| ౧౦. మరణకాలము. | ౧౧. మరణకాలము. | ౩౩ |
| ౧౧. శ్రీగీతాసారము. | ౧౨. శ్రీగీతాసారము. | ౩౩ |
| ౧౧. శ్రీగీతాసారము. | ౧౩. సారమునకుసారము | |

1.9.91

శ్రీ


## విషయసూచికా.

ప్రకరణము.

| | | |
|---|---|---|
| | | పుటసంఖ్య |
| ౧. | స్తోత్రము. | ౧ |
| ౨. | ఈశ్వరప్రకరణము. | ౨ |
| ౩. | ప్రకృతి-జీవ. | ౩ |
| ౧౦. | సృష్టి. | ౪ |
| ౫. | దైవాసురసంపదలుమరియుగుణాతీతలక్షణము. | ౧౨ |
| ౬. | కర్మ. | ౧౫ |
| ౭. | జ్ఞాన. | ౨౦ |
| ౮. | భక్తి. | ౨౩ |
| ౯. | తపస్సు. | ౨౬ |
| ౧౦. | సన్న్యాసము. | ౨౮ |
| ౧౧. | మనస్సు-కామము. | ౩౦ |
| ౧౨. | మరణకాలము. | ౩౨ |
| ౧౩. | శ్రీగీతాసారము. | ౩౩ |
| ౧౪. | సారమునకుసారము. | ౩౫ |

విషయసూచిక

సంపూర్ణము.



ఓమ్

శ్రీకృష్ణపరమాత్మనేనమః

## శ్రీగీతారత్నావళీ

### స్తోత్రము

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్
పురుషం శాశ్వతం దివ్య మాదిదేవ మజం విభుమ్॥

౧౦అ॥౧౨

వాయుర్యమో గ్నిర్వరుణ శ్శశాఙ్కః ప్రజాపతి
స్త్వం ప్రపితా మహశ్చ। నమో నమస్తే స్తుసహ
స్రకృత్వః పునశ్చ భూయోపి నమో నమస్తే॥

౧౧అ॥౩౯

౩. నమః పురస్తాదథ పృష్ఠతస్తే నమోస్తుతే సర్వతఏవ స
ర్వ। అనన్త వీర్యామిత విక్రమ స్త్వం సర్వం సమాప్నో
షి తతోసి సర్వః॥

౧౧అ॥౪౦

౪. పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురు

గ్గరీయాన్। నత్వత్సమో స్త్యభ్యధికః కుతోన్యో లోక
త్రయేప్యప్రతిమప్రభావ॥ ౧౧అ॥౪౩

౫. తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే
త్వామహమీశమీడ్యమ్। పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రి
యః ప్రియాయార్హసి దేవ సోఢుమ్॥ ౧౧అ॥౪౪

## ౧.--- ఈశ్వరః.

౧. నమే విదుస్సురగణాః ప్రభవం న మహర్ష
హమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వ

దేవతాగణములు, మహాఋషులు, నాయొక్క
త్తిని నెఱుంగరు, యేలననగా నేను సర్వ దేవతలకు,
షులకును, మూలము.

౨. యోమామజమనాదిఞ్చ వేత్తి లోకమహేశ్వ
సమ్మూఢస్సమర్త్యేషు సర్వపాపైః ప్రముచ్య

యెవడు నన్ను జననము లేనివాడనుగాను అనాదిగా
యు లోకమహేశ్వరునిగాను, నెఱుంగుచున్నాడో,
నవులలో అజ్ఞానము లేనివాడై, పాపముల వలన
చున్నాడు.

... ... ప.
౧ అ
౨౧
... ౨౩
౨౮
... ౨౯
... ౩౦
౩౨
౩౩
౩౫

3. పితాహమస్యజగతో మాతాధాతాపితామహః। వే
ద్యం పవిత్ర మోఙ్కారః ఋక్సామయజురేవచ॥

౯అ॥౧౭

నేను ఈజగత్తునకు తండ్రియు, తల్లియును, ధాతయు, తాతయును, తెలిసికొనదగినవాడను, పావనముచేయువాడను, ఓంకారము, మఱియు ఋక్కు, సామము, యజస్సు.

౪. గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణంసుహృత్। ప్ర
భవప్రళయస్థానం నిధానంబీజమవ్యయమ్॥

౯అ॥౧౮

నేనేగతి, పోషకుడను, ప్రభువు, సాక్షి, స్థానముఆశ్రయము మిత్రుడను, ఉత్పత్తిలయస్థానము, బండారము, నాశనము లేనిబీజము.

౫. యచ్చాపిసర్వభూతానాంబీజంతదహమర్జున। నతద
స్తివినాయత్స్యాన్మయాభూతంచరాచరమ్॥

౧౦అ॥౩౯

మఱియు ఓ అర్జునా॥ యేదిసర్వభూతములకుబీజమో అదియు నేను, చరాచరరూపమైనభూతము నన్నువిడిచియుండదు.

౬. మయాతతమిదంసర్వంజగదవ్యక్తమూర్తినా। మత్
స్థానిసర్వభూతానినచాహంతేష్వవస్థితః॥ ౯అ॥౪

గోచరరూపముతో అంతర్యామిగా నాచేత ఈజగమంత
వ్యాపించబడినది, సర్వభూతములు నాయందుంచున్నవి,

మఱియు నేనువాటియందుండేవాడనుకాను.

౭. ద్వావిమౌపురుషౌలోకేక్షరశ్చాక్షరఏవచ । క్షరస్స
ర్వాణిభూతానికూటస్థోక్షరఉచ్యతే॥ ౧౫అ॥౧౬

లోకమందుఈయిద్దరుపురుషులుఅనగాక్షరుడు, మఱియు అక్షరుడనువారు క్షరుడుఅనగా చిత్సంస్పృష్టసర్వభూతములు కూటస్థుడుఅక్షరుడనిచెప్పబడుచున్నాడు.

౮. ఉత్తమఃపురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః।
యోలోకత్రయమావిశ్యబిభర్త్యవ్యయఈశ్వరః॥
౧౫అ॥౧౭

కాని పరమాత్ముడని చెప్పబడుచున్న ఉత్తమపురుషుడు వేరైనవాడు, యెవడునాశరహితుడైయీశ్వరుడై, మూడులోకములనువ్యాపించిపోషించుచున్నాడో,

౯. యస్మాత్క్షరమతీతోహ మక్షరాదపిచోత్తమః । అ
తోస్మిలోకేవేదేచప్రథితఃపురుషోత్తమః॥
౧౫అ॥౧౮

యెందువలననేనుక్షరమునతిక్రమించినవాడనో, మరియు అక్షరమునకంటెయుత్తముడనోఅందువలనలోకమునందు, మరియువేదమునందు, నేనుపురుషోత్తముడని ప్రసిద్ధుడన, గుచున్నాను.

౧౦. యోమామేవమసమ్మూఢోజానాతిపురుషోత్తమమ్।
ససర్వవిద్భజతిమాంసర్వభావేనభారత॥

౧౫అ॥౧౯
ఓభారతా॥ యెవడు మోహము లేనివాడై, నన్నిట్లు పురుషో
త్తమునిగా నెరుంగుచున్నాడో, వాడు సర్వమును తెలిసినవా
డై అన్ని భావముల చేత నన్ను భజించుచున్నాడు.

౧౧. యద్యద్విభూతిమత్సత్వం శ్రీమదూర్జితమేవవా।
తత్తదేవావగచ్ఛత్వం మమ తేజోంశసంభవమ్॥
౧౦అ॥౪౧
యేదేదిఘనమైనదో, మంచిదో, శ్రేయస్సుగలదో, లేకబల
మైనదో, దానిన్నినా తేజోంశము వలన గలిగినదానిగానీవె
రుంగుము.

౧౨. అథవాబహునై తేనకింజ్ఞాతేనతవార్జున। విష్టభ్యా
హమిదంకృత్స్నమేకాంశేనస్థితోజగత్॥౧౦అ॥౪౨
ఓఅర్జునా॥ అయినను బహువిధమైన ఈ నాయొక్క విభూ
తి వివరణజ్ఞానముచేత నీకేమి [ప్రయోజనము] ఈ సమస్తజగ
త్తును ఒకయంశము చేత నేను వ్యాపించియున్నవాడను.

౧౩. యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత। అభ్యు
త్థానమధర్మస్యతదాత్మానంసృజామ్యహమ్॥ ౪అ॥౭
ఓభారతా॥ యెప్పుడెప్పుడైతే ధర్మము యొక్క క్షయము, అధ
ర్మము యొక్క అభివృద్ధి గలుగుచున్నదో, అపుడు అపుడు న
న్నునేనే పుట్టించుచున్నాను, అనగా అవతరించుచున్నాను.

౧౪. పరిత్రాణాయసాధూనాం వినాశాయచదుష్కృ

తామ్। ధర్మసంస్థాప నార్థాయసమ్భ వామియుగే
యుగే ౪అ॥౮

సాధువుల యొక్క రక్షణకొఱకు, దుర్మార్గులయొక్క నాశనముకొఱకు, మఱియుధర్మస్థాపనకొరకు నేను ప్రతియుగ సమయమునందు అవతరించుచున్నాను.

౧౫. అజోపిసన్నవ్య యాత్మాభూతానామీశ్వరోపిసన్।
ప్రకృ తింస్వా మధిష్ఠాయ సమ్భ వామ్యాత్మమా
యయా॥ ౪అ॥౬

నేనుఫుట్టకలేనివాడనయ్యును, నాశరహితాత్ముడ నయ్యును, సర్వభూతములకు ఈశ్వరుడై నను, నాప్రకృతినిస్వాధీనపఱచుకొని, నామాయ యనుసంకల్పశక్తి చేత నేనుఅవతరించుచున్నాను.

౧౬. అవజానన్తిమాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్। పరంభావమజానన్తో మమభూత మహేశ్వ
రమ్॥ ౯అ॥౧౧

భూతములకు పరమేశ్వరుడైన నాయొక్క పరమభావమెఱుంగనిమూఢులు, మానవశరీరమునాశ్రయించినన్ను నిర్లక్ష్యము చేయుచున్నారు.

౧౭. మోఘాశామోఘకర్మాణో మోఘజ్ఞానావిచేతసః।
రాక్షసీమాసురీంచైవప్రకృతింమోహినీంశ్రితాః।
౯అ॥౧౨

మోహముగలుగజేయునట్టి రాక్షస సంబంధమైన, మఱియు అసుర సంబంధమైన, స్వభావము నాశ్రయించిన మూఢులు, వ్యర్థాశలు, వ్యర్థకర్మలు, వ్యర్థజ్ఞానము గలవారు.

## ౨--ప్రకృతి, జీవ. ప్రకరణము

౧౮. మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్తమేవ చ। ఇ
న్ద్రియాణి దశైకఞ్చ పఞ్చ చేన్ద్రియగోచరాః॥
౧౩అ॥౫

పంచ మహాభూతములు, అహంకారము, బుద్ధి అనగా మహత్ మూల ప్రకృతి, మఱియు పదనొకండు ఇంద్రియములును, పంచతన్మాత్రములు, చతుర్వింశతి తత్వములు.

౧౯. ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం సఙ్ఘాతశ్చేతనాధృతిః। ఏ
తత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్॥
౧౩అ॥౬

ఇచ్ఛా, ద్వేషము, సుఖము, దేహేంద్రియముల యొక్క మేళనము, తెలివి, ధైర్యము, ఇది క్షేత్రము, మఱియు అదివికార సహితముగా సంగ్రహముగా జెప్పబడినది

౨౦. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః। మనష్ష
ష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి॥ ౧౫అ॥౭

అనాదియైననాదైవీ ప్రకృతి యంశమే జీవలోకమందు జీవ

స్వరూపమై ప్రకృతియందున్న మనస్సు ఆఱవదిగాగల యింద్రియములను యీడ్చుచున్నది.

౨౧. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః।
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాత్॥ ౧౫అ॥౮

ఈశ్వరుడైన జీవుడు, యేశరీరమును బొందుచున్నాడో, మఱియు దేనిని విడుచుచున్నాడో, అపుడు వీనిని తీసుకొని బోవుచున్నాడు ఎట్లు వాయువు గంధములను వాటి స్థానములనుండి తీసుకొనిబోవుచున్నదో॥

౨౨. శ్రోత్రం చక్షుః స్పర్శనంచ రసనం ఘ్రాణమేవచ। అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే॥ ౧౫అ॥౯

శ్రోత్రమును, నేత్రమును, త్వక్కును, జిహ్వను, ఘ్రాణమును, మఱియు మనస్సును, ఆత్మయనువాడు వశ్యులగాజేసికొని యింద్రియవిషయములను అనుభవించుచున్నాడు.

౨౩. ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్। విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః॥ ౧౫అ॥౧౦

గుణములతో గూడిన ఆత్మ దేహమువల్ల బయలుదేరినవాడైనను, ఉండినవాడైనను, లేక విషయములను అనుభవించువాడైనను-మూఢులు నెఱుంగలేరు, జ్ఞానదృష్టిగలవారలు చూచుచున్నారు.

౨౪. యతన్తోయోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్।
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః॥ ౧౫అ॥౧౧

ప్రయత్నముచేయుచున్న వారలు, మఱియుయోగులు, తనబుద్ధియందుండుఆత్మయనుదానినిచూచుచున్నారు, యత్నముచేయుచున్న వారలైనను, మనశ్శుద్ధిలేని అజ్ఞానులుదాని జూడలేరు.

౨౫. ఉపద్రష్టానుమన్తాచభర్తాభోక్తామహేశ్వరః। పరమాత్మేతిచాప్యుక్తోదేహేఽస్మిన్పురుషఃపరః॥
౧౩అ॥౨౨

సాక్షి, మఱియుఅనుమతించువాడు, పోషించువాడు, అనుభవించువాడు, మహేశ్వరుడు, మఱియుపరమాత్ముడనిచెప్పబడినపురుషుడు, యీదేహమందుత్కృష్టుడుగాజెప్పబడినవాడు.

౨౬. అనాదిత్వాన్నిర్గుణత్వాత్పరమాత్మాయమవ్యయః।
శరీరస్థోఽపికౌన్తేయనకరోతినలిప్యతే॥ ౧౩అ॥౩౧

ఓకౌన్తేయా। ఆదిలేకపోవుటవలన, గుణములులేక పోవుటవలన, నాశరహితుడగుయీపరమాత్ముడు, శరీరమందుండినను కర్మలను జేయుడు, మఱియు బంధింపబడడు.

౨౭. ప్రకృత్యైవచకర్మాణిక్రియమాణానిసర్వశః। యఃపశ్యతితథాత్మానమకర్తారంసపశ్యతి॥ ౧౩అ॥౨౯

ప్రకృతిచేతనేకర్మలన్నియు చేయబడినవిగాను, మఱియు ఆత్మయైనపురుషుణ్ణి అకర్తనుగా నెవఁడుచూచుచున్నాఁడో, వాఁడు జ్ఞానముచేత చూచుచున్నాఁడు.

### ౩.——సృష్టి ప్రకరణము.

౨౮. భూమిరాపోఽనలోవాయుః ఖంమనోబుద్ధిరేవచ। అహంకారఇతీయమ్మేభిన్నా ప్రకృతిరష్టధా॥ ౭అ॥౪

భూమి, జలము, అగ్ని, గాలి, ఆకాశము, మనస్సు, బుద్ధి, మఱియు అహంకారము, ఇట్లు ఎనిమిదివిధములుగా, నామూలప్రకృతియొప్పుచున్నది.

౨౯. అపరేయమితస్త్వన్యాంప్రకృతింవిద్ధిమేపరాం। జీవభూతాంమహాబాహో। యయేదంధార్యతేజగత్॥ ౭అ॥౫

ఓమహాబాహో॥ఇది అనఁగాప్రకృతి తక్కువైనది కానిదీనికంటే ఇతరమైనదియు, జీవస్వరూపమైనదియగునాపరప్రకృతి నెఱుంగుము, దేనిచేత ఈజగత్తుధరించబడినదో.

౩౦. ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ। అహంకృత్స్నస్యజగతః ప్రభవః ప్రళయస్తథా॥ ౭అ॥౬

ఈరెండుప్రకృతులు పమస్తభూతములను గలిగించు కారణములని నెఱుంగుము, అలాగే నేను సమస్త జగత్తునకుత్పత్తి

నాశనకారణము.

౩౧. మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనఞ్జయ। మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ॥ ౭అ॥౭

ఓ ధనఞ్జయా॥ నాకంటె శ్రేష్ఠమైనది వేరొకటియేదియు లేదు, దారమునందు మణులవలె నదంతయు నాయందు గ్రుచ్చబడినది.

౩౨. సర్వ భూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్। కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్॥ ౯అ॥౭

ఓ కౌంతేయా॥ కల్పక్షయమునందు సర్వ భూతములు నాప్రకృతిని బొందుచున్నవి, కల్పారంభమునందు మరల నేను వాటిని బుట్టించుచున్నాను.

౩౩. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః। భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్॥ ౯అ॥౮

నా ప్రకృతిని స్వాధీనము చేసుకొని స్వతంత్రము లేని యీ సర్వ భూతముల సముదాయమును, ప్రకృతిశక్తి యను పూర్వ జన్మ వాసన చేత మల్లి మల్లి బుట్టించుచున్నాను.

౩౪. అవ్యక్తాద్వ్యక్తయస్సర్వాః ప్రభవన్త్యహరాగమే। రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే॥ ౮అ॥౧౮

బ్రహ్మయొక్క పగటిప్రారంభమున మూలప్రకృతియను అవ్యక్తములవలన, సర్వస్థావరజంగముల రూపములుబుట్టుచున్నవి, రాత్రిప్రారంభమున అవ్యక్తమునుదానియందే,లయమగుచున్నవి

౩౫. భూతగ్రామస్స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే। రాత్ర్యాగమేఽవశః పార్థప్రభవత్యహరాగమే॥ ౮అ॥౧౯

ఓపార్థా॥ అదే భూతసముదాయము పుట్టిపుట్టి రాత్రిప్రారంభమున లయ మగుచున్నది, వశములేనిదై కర్మవాసనచేత పగటిప్రారంభమునబుట్టుచున్నది.

౩౬. పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః।యస్ససర్వేషుభూతేషునశ్యత్సునవినశ్యతి॥ ౮అ॥౨౦

కాబట్టినిశ్చయముగ ప్రపంచకారణమగు అవ్యక్తమునకంటెఉత్కృష్టము,నిత్యము, అన్యమునగుఅవ్యక్తముయేదిగలదో అదిసర్వభూతములనాశనమునందునశించదు.

## ౪. —దైవాసురసంపదలుమఱియుగుణాతీతలక్షణము.

౩౭. అభయంసత్త్వసంశుద్ధిఃజ్ఞానయోగవ్యవస్థితిః।దానం దమశ్చయజ్ఞశ్చస్వాధ్యాయస్తపఆర్జవమ్॥౧౬అ॥౧

నిర్భయము, అంతఃకరణశుద్ధి, జ్ఞానయోగమునందుస్థిరబుద్ధి, దానము, మనోనిగ్రహము, మఱియుయజ్ఞము, అధ్యయనము, తపస్సు, మఱియున్యాయప్రవర్తనము.

౩౮. అహింసాసత్యమక్రోధస్త్యాగశ్శాన్తిరపైశునమ్।
దయాభూతేష్వలోభిత్వంమార్దవంహ్రీరచాపలమ్॥

౧౬అ॥౨

అహింస, సత్యము, కోపములేకయుండడము, త్యాగము, శాన్తి, దూషణముచేయక యుండడము, భూతములయందు దయ, లోభిత్వములేకయుండడము, మృదుత్వము, సిగ్గు, అచంచలము.

౩౯. తేజఃక్షమా ధృతిశ్శౌచ మద్రోహోనాతిమానితా,
భవన్తిసమ్పదందైవీమభిజాతస్యభారత॥ ౧౬అ॥౩

ధైర్యము, ఓర్పు, మనస్థైర్యము, శౌచము, అనగా ఆచారము ద్వేషములేక యుండడము, అగర్వము, దేవతాసంబంధమైనసంపదనుగూర్చి పుట్టినవానికిగలుగుచున్నవి॥ఓభారతా.

౪౦. దమ్భోదర్పోతిమానశ్చక్రోధఃపారుష్యమేవచ । అ
జ్ఞానశ్చాభిజాతస్యపార్థసమ్పదమాసురీమ్॥

౧౬అ॥౪

ఓపార్థా॥కపటము, గర్వము, అహంభావము, మఱియుకోపము, మఱియుకాఠిన్యము, మఱియు అజ్ఞానము, అసురసంబంధమైనసంపదనుగూర్చిపుట్టినవానికిగలుగుచున్నవి.

౪౧. ప్రవృత్తిఞ్చనివృత్తిఞ్చజనానవిదురాసురాః। నశౌ

చంనాపిచాచారోనసత్యం తేషువిద్యతే॥ ౧౬అ॥౭

అసురజనులు కర్మస్వరూపమును మఱియుఅకర్మస్వరూప

మును నెఱుంగరు, మఱియుమనశ్శౌచముగాని, పరిశుద్ధమైన

ఆచారముగాని, సత్యముగాని, వారియందు కానబడవు.

౪౨. దైవీసమ్పద్విమోక్షాయనిబన్ధాయాసురీమతా। మా

శుచస్సమ్పదం దైవీమభిజాతోసి పాణ్డవ॥ ౧౬అ॥౫

దేవతాసంబంధమైన సంపదమోక్షముకొఱకు, మఱియు,

అసురసంబంధమైనది,బంధముకొఱకుఅనియెంచబడినది,దుః

ఖింపకుము, ఓ పాణ్డవా!నీవు దేవతాసంబంధమైనసంపదను

గూర్చిపుట్టినవాడవగుచున్నావు.

౪౩. ప్రకాశంచ ప్రవృత్తించ మోహమేవ చపాణ్డవ। న

ద్వేష్టి సంప్రవృత్తానిననివృత్తానికాఙ్క్షతి॥౧౪అ॥౨౨

ఏపాండవా ॥ గుణాతీతుడు ప్రకాశను , ప్రవృత్తి మో

హమును , కలిగినవాటిని ద్వేషింపడు, కలుగనివాటినికోఱడు.

౪౪. ఉదాసీనవదాసీనోగుణైర్యోనవిచాల్యతే। గుణావ

ర్తన్తఇత్యేవయోఽవతిష్ఠతి నేఙ్గతే॥ ౧౪అ॥౨౩

యెవ్వడుపక్షపాతములేనివానివలెయుండినవాడై, గుణము

లచేతచలింపడో, గుణములువాటికార్యమందువర్తించుచున్న

వనితలంచి యెవడు వేఱుగానున్నాడో, మఱియుచలింపడో.

౪౫. సమదుఃఖసుఖస్స్వస్థస్సమలోష్టాశ్మకాఞ్చనః। తు

ల్యప్రియాప్రియోధీర స్తుల్యనిన్దాత్మ సంస్తుతిః॥
౧౪అ॥౨౪

దుఃఖసుఖముల యందు సముడు, స్వస్థచిత్తము గలవాడు, మట్టిగడ్డ ఱాయిబంగారములనుసమముగా చూచువాడు ప్రియాప్రియములయందు సముడు, మనోదృఢముగలవాడు, తననిందా స్తుతుల యందు సమచిత్తుడు.

౪౬. మానావమాన యో స్తుల్య స్తుల్యో మిత్రారిపక్ష
యోః।సర్వారమ్భపరిత్యాగీగుణాతీతస్సఉచ్యతే॥
౧౪అ॥౨౫

మానావమానములయందుసముడు, మిత్ర శత్రుపక్షములందుసముడు, సమస్తయత్నములనువిడిచినవాడు, యెవడో వాడుగుణములనుదాటువాడుగా జెప్పబడుచున్నాడు.

## ౫--కర్మప్రకరణము

౪౭.సన్న్యాసఃకర్మయోగశ్చనిశ్శ్రేయసకరావుభౌ।త
యోస్తుకర్మసన్న్యాసాత్కర్మయోగోవిశిష్యతే॥
౫అ॥౨

సన్న్యాసము, మఱియుకర్మయోగము రెండుమోక్షానందకరములైనవి, గానిఆరెంటిలోసన్న్యాసముకంటేకర్మయోగముశ్రేష్ఠమునగుచున్నది.

౪౮. క్లేశోధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్ । అవ్యక్తాహిగతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే॥ ౧౨అ॥౫

అగోచరమగు అవ్యక్తమునందు మనస్సు నుంచినవారలకు కష్టము మిక్కిలియధికము, యేలననగా దేహముగ లవారిచేత అవ్యక్తగతిఆయాసముగాపొందబడుచున్నది.

౪౯. మనుష్యాణాంసహస్రేషుకశ్చిద్యతతిసిద్ధయే । యతతామపిసిద్ధానాంకశ్చిన్మాంవేత్తితత్త్వతః॥ ౭అ॥౩

ఒకానొకడు జ్ఞాన సిద్ధికొఱకుయత్నించుచున్నాడు, యత్నముజేయుచున్నసిద్ధులలోపలనైననుయొకానొకడె నన్ను యథార్థముగానెఱుంగుచున్నాడు.

౫౦. యోగస్థఃకురుకర్మాణిసఙ్గంత్యక్త్వాధనఞ్జయ । సిద్ధ్యసిద్ధ్యోస్సమోభూత్వాసమత్వంయోగఉచ్యతే॥ ౨అ॥౪౮

ఓధనంజయా॥ సంగమునువదలి, సిద్ధ్యసిద్ధులయందుసమముగానుండి, యోగమందునిలచినవాడవై, కర్మలచేయుము, సమత్వమేయోగముయనబడుచున్నది.

౫౧. కర్మేన్ద్రియాణిసంయమ్య యఆస్తేమనసాస్మరన్। ఇన్ద్రియార్థాన్విమూఢాత్మామిథ్యాచారస్సఉచ్యతే॥ ౩అ॥౬

మొదటకర్మేన్ద్రియములనునిగ్రహించి, మనస్సుచేతఇన్ద్రి

యవిషయములను స్మరించుచుతూఆత్మవిముఖుండై యవ్వుచుం చున్నాడోవాడుమిథ్యాచారుడని చెప్పబడుచున్నాడు.

౨౨. యస్త్విన్ద్రియాణిమనసానియమ్యారభతేర్జున। క
ర్మేన్ద్రియైః కర్మయోగమసక్తస్సవిశిష్యతే॥ 3అ॥౭

యెవడుఆత్మావలోకనప్రవృత్తమైనమనస్సుచేతఇంద్రియములనునిగ్రహించికర్మప్రవణములైనఇంద్రియములచేతఫలాభిలాషలేనివాడై కర్మయోగమునారంభించుచున్నాడోవాడుజ్ఞాననిష్ఠునికన్నన అధికుడు.

౨౩. నియతంకురుకర్మత్వంకర్మజ్యాయోహ్యకర్మణః। శ
రీరయాత్రాపిచతేనప్రసిద్ధ్యేదకర్మణః॥ 3అ॥౮

కేవలజ్ఞానయోగముకన్ననుకర్తృత్వాద్యనుసంధానపూర్వకకర్మయోగమె శ్రేష్ఠము,కర్మయోగమునుబరిత్యజించికేవలజ్ఞానయోగనిష్ఠుడవగు నీకుశరీరసంరక్షణముసిద్ధించకపోవ్యేని,అందువల్ల శరీరమువుండుపర్యంతమునియతకర్మలనాచరించవలయునని తాత్పర్యము.

౨౪. యజ్ఞార్థాత్కర్మణోన్యత్రలోకోయంకర్మబన్ధనః।త
దర్థంకర్మకౌన్తేయముక్తసఙ్గస్సమాచర॥ 3అ॥౯

ఈశ్వరార్పణరూపమైనయజ్ఞార్థకర్మలకంటెమరియొకదానిచేతఈలోకము కర్మబంధముగాగలదియగును ఓకౌంతేయా! సంగముక్తుడవై యజ్ఞమను దానికొఱకుకర్మనాచరింపుము.

౫౫. యత్కరోషియదశ్నాసియజ్జుహోషిదదాసియత్।
యత్తపస్యసికౌన్తేయతత్కురుష్వమదర్పణమ్॥

౯అ॥౨౭

ఓకౌంతేయ॥ నీవుదేనిసేయు చున్నావో, దేని హోమము సేయుచున్నావో, దేనినిచ్చు చున్నావో, దేనితపస్సుజేయు చున్నావో, దానినాకుఅర్పణమై నదిగాజేయుము.

౫౬. శుభాశుభఫలైరేవంమోక్ష్యసేకర్మ బన్ధనైః। స
న్న్యాసయోగయుక్తాత్మావిముక్తోమాముపై ష్యసి॥

౯అ॥౨౮

ఇట్లు చేయుట చేత, కర్మ బంధనరూప ములగు మంచిచెడు గుఫలములచేతవిడువబడు చున్నావు, సన్న్యాసయోగముతో గూడినమనస్సు గలవాడ వై దేహమువలన విడువబడినవాడ వై, నీవు నన్ను బొందుచున్నావు.

౫౭. యతఃప్రవృత్తిర్భూతానాంయేనసర్వమిదంతతమ్।
స్వకర్మణాతమభ్యర్చ్యసిద్ధింవిన్దతిమానవః॥

౧౮అ॥౪౬

యెవనివలనభూతములఉత్పత్తియో, యెవనిచేతయిదంత వ్యాపించబడినదో, మానవుడుఅట్టి పరమాత్ముడై నవాని, త న స్వధర్మమై న కర్మ చేతపూజించిసిద్ధినిబొందుచున్నాడు.

౫౮. కామైస్తైస్తైర్హృతజ్ఞానాఃప్రపద్యన్తేన్యదేవతాః।
తంతంనియమమాస్థాయప్రకృత్యానియతాస్స్వ

యా॥ ౭అ॥౨౦

జనులు తమ ప్రకృతి వాసన చేతని యమింపబడిన వార లై, ఆయానియమములనాశ్రయించి, ఇతరేన్ద్రాది దేవతలను యజ్ఞములచేత పూజించుచున్నారు.

౨౯. యేఽప్యన్యదేవతాభక్తాయజన్తేశ్రద్ధయాన్వితాః।
తేఽపిమామేవకౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్॥
౯అ॥౨౩

ఓకౌంతేయా॥ఇతరదేవతలభక్తులైనను, యెవరుశ్రద్ధతో గూడినవారలై ఆదేవతలనుభజించుచున్నారో, వారలుకూడా విధివిరుద్ధముగాననన్నేభజించుచున్నారు.

౬౦. అహంహిసర్వయజ్ఞానాంభోక్తాచ ప్రభురేవచ। న
తుమామభిజానన్తితత్త్వేనాతశ్చ్యవన్తితే॥ ౯అ॥౨౪

నేలననగాసమస్తయజ్ఞములననుభవించేవాడను, మఱియువాటిఫలములనిచ్చు ప్రభువును నేనేకానినన్ను కామ్యనిష్ఠు లు యథార్థముగానెఱుంగరు అందువలనవారలు పునర్జన్మమునకైజారుచున్నారు.

౬౧. త్రైవిద్యామాం సోమపాః పూతపాపా య
జ్ఞైరిష్ట్వాస్వర్గతింప్రార్థయన్తే। తేపుణ్యమాసాద్య
సురేన్ద్రలోకమశ్నన్తిదివ్యాన్దివిదేవభోగాన్॥
౯అ॥౨౦

ఋగ్యజుస్సామవేదముల నెఱింగిసోమపానముచేయువారలు, పాపములచేతవిడువబడినవారలై, యజ్ఞములచేత,

స్వర్గప్రాప్తినిగుఱించి, ఇంద్రాదిదేవతలనుపూజించువారై ననువస్తుతః నన్నుపూజించుచున్నారు, వారలుపుణ్యమైనదేవేంద్రలోకమునుబొంది, స్వర్గమునందుదివ్యమైనదేవభోగములననుభవించుచున్నారు.

౬౨. తేతంభుక్త్వాస్వర్గలోకంవిశాలంక్షీణేపుణ్యేమర్త్య
లోకంవిశన్తి।ఏవంత్రయీధర్మమనుప్రపన్నాగతా
గతంకామకామాలభన్తే॥ ౯అ॥౨౧

వారలువిశాలమైనఆస్వర్గలోక సుఖమును అనుభవించి అనగాపొంది పుణ్యక్షయమునందు తిరిగి మర్త్యలోకమునుప్రవేశించుచున్నారు, ఇట్లుమూడు వేదములలో చెప్పబడిన కామ్యధర్మముననుసరించినవారు, భోగములనాశగలవారై, జననమరణములనుబొందుచున్నారు.

౬౩. ఆబ్రహ్మభవనాల్లోకాఃపునరావర్తినోఽర్జున। మాము
పేత్యతుకౌన్తేయపునర్జన్మనవిద్యతే॥ ౮అ॥౧౬

ఓఅర్జునా॥ బ్రహ్మలోకాదిలోకములన్నియు మఱలవచ్చుచున్నవి, కానిఓకౌంతేయా॥ నన్నుబొందినవాడుపునర్జన్మమునెఱుంగడు.

## ౫.—జ్ఞానము.

౬౪. అమానిత్వమదమ్భిత్వమహింసాక్షాన్తిరార్జవమ్। ఆ

చార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః॥ ౧౩అ॥౭

అగర్వము, నిష్కపటము, అహింస, ఓర్పు, సత్యప్రవర్తనము ఆచార్యసేవ, శుచిత్వము, స్థిరత్వము, మనోనిగ్రహము.

౬౫. ఇన్ద్రియార్థేషు వైరాగ్య మనహఙ్కార ఏవ చ । జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్॥ ౧౩అ॥౮

ఇంద్రియవిషయములందు అపేక్షలేకయుండడము, అహంకారము లేకయుండడము, మఱియు జనన, మరణ, వార్ధక్య, వ్యాధిదుఃఖములను దోషములను తెలుసుకోవడము.

౬౬. అసక్తిరనభిష్వఙ్గః పుత్రదారగృహాదిషు । నిత్యంచ సమచిత్తత్వమిష్టానిష్టోపపత్తిషు॥ ౧౩అ॥౯

దేనియందైనను అపేక్షలేకయుండడము, పుత్రభార్య గృహాదులయందు ప్రేమలేకయుండడము, మఱియు ఇష్టానిష్ట ప్రాప్తియందు నెల్లప్పుడు సమచిత్తము గలిగియుండడము.

౬౭. మయిచానన్యయోగేనభక్తిరవ్యభిచారిణీ । వివిక్తదేశసేవిత్వమరతిర్జనసంసది॥ ౧౩అ॥౧౦

మఱియు నితరసంబంధము లేనిమనస్సుతో నాయందు నిశ్చల భక్తియు, ఏకాంత ప్రదేశము సేవించడము, జనసమూహమందు అప్రీతియు.

౬౮. అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్।

ఏతత్ జ్ఞానమితిప్రోక్తమజ్ఞానం యదతోన్యథా॥

౧౩అ॥౧౧

అధ్యాత్మజ్ఞాన[ముందు] స్థైర్యము, తత్వజ్ఞానవిషయమును తెలుసుకొనడము, ఇదిజ్ఞానమని చెప్పబడినది, అందుకు అన్యమైనదియేదిగాని అజ్ఞానము.

౧౯. మహాత్మానస్తుమాం పార్థ । దైవీం ప్రకృతిమాశ్రితాః । భజన్త్యనన్యమనసోజ్ఞాత్వాభూతాదిమవ్యయమ్॥ ౯అ॥౧౩

కాని ఓపార్థా॥ దేవతాస్వభావమునాశ్రయించినమహాత్ములు, నన్నునాశరహితుడని, భూతములకుమూలమనితెలిసింగి, అనన్యమనస్సుగలవారలై భజించుచున్నారు.

౨౦. సతతం కీర్తయన్తోమాం యతన్తశ్చదృఢవ్రతాః । నమస్యన్తశ్చమాం భక్త్యా నిత్యయుక్తాఉపాసతే॥

౯అ॥౧౪

నిత్యయుక్తులు, దృఢవ్రతములుగలవారలు, మఱియుశ్రద్ధగలవారలు, నన్నుగూర్చియెల్లప్పుడునుకీర్తనలసేయువారలును, మఱియునమస్కారముచేయువారలై, భక్తిచేతనన్నుఉపాసించుచున్నారు.

౨౧. బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే। వాసుదేవస్సర్వమితిసమహాత్మాసుదుర్లభః॥ ౭అ॥౯

అనేకజన్మములఅంతమునజ్ఞానవంతుడుసర్వమువాసుదే

వుడేయనినన్ను బొందుచున్నాడు, అట్టిమహాత్ముడు[యగుప
డుట]దుర్లభము.

## ౬—భక్తి.

౨౨. సమోఽహంసర్వభూతేషు నమే ద్వేష్యోస్తినప్రి
యః। యేభజన్తితుమాంభక్త్యామయితేతేషుచాప్య
హమ్॥ ౯అ॥౨౯

నేనుసర్వభూతములందు సముడుగానుండువాడను, నాకు ద్వేషియుప్రియుడునులేడు, కానినన్నెవరుభక్తిచేతభజించుచున్నారో, వారలునాయందుంచున్నారు, మఱియు నేనుకూడావారియందుంచున్నాను.

౨౩. అపిచేత్సుదురాచారోభజతేమామనన్యభాక్। సా
ధురేవసమన్తవ్యస్సమ్యగ్వ్యవసితోహిసః॥౯అ॥౩౦

మిక్కిలిదురాచారుడైనను, యితరులనుభజింపనివాడై, నన్నుభజించువాడాయనేని, వాడేసజ్జనుడుగా మన్నించదగినవాడు. యేలననగావాడుయుక్తముగానిశ్చయించినవాడు.

౨౪. క్షిప్రంభవతిధర్మాత్మాశశ్వచ్ఛాన్తింనిగచ్ఛతి। కౌన్తే
యప్రతిజానీహినమేభక్తఃప్రణశ్యతి॥ ౯అ॥౩౧

ఓకౌంతేయా!, అతిశీఘ్రముగా వాడు ధర్మాత్ముడగుచున్నాడు, నిత్యమైనశాంతినిబొందుచున్నాడు, నాభక్తుడు నాశన

ముబొందదు అని నిశ్చయముగా తెలుసుకొమ్ము.

౭౫. మాంహిపార్థవ్యపాశ్రిత్య యేఽపిస్యుః పాపయోన
యః। స్త్రియోవైశ్యాస్తథాశూద్రాస్తేపియాన్తిప
రాంగతిమ్॥ ౯అ॥౩౨

యేలననగా ఓపార్థా॥ స్త్రీలు, వైశ్యులు, ఆలాగెశూద్రులు, వీరు పాపయోనులందుజన్మించినవారలైనను, నన్నాశ్రయించిపరమగతినిబొందుచున్నారు.

౭౬. కింపునర్బ్రాహ్మణాఃపుణ్యాభక్తారాజర్షయస్తథా।
అనిత్యమసుఖంలోకమిమంప్రాప్యభజస్వమామ్॥
౯అ॥౩౩

పుణ్యాత్ములగుబ్రాహ్మణులు, భక్తులగురాజఋషులు, ఆలాగెపరమగతినిబొందుచున్నారని మఱలయెందుకుచెప్పవలసినది అనిత్యము, అసుఖమైన ఈలోకమునుబొంది నీవునన్నుభజింపుము.

౭౭. అద్వేష్టాసర్వభూతానాం మైత్రఃకరుణఏవచ।నిర్మ
మోనిరహంకారస్సమదుఃఖసుఖక్షమీ॥ ౧౨అ॥౧౩

సర్వభూతములకుద్వేషికానివాడును, మిత్రుడును, కరుణగలవాడును, మఱియుమమకారములేనివాడును, అహంకారములేనివాడును, దుఃఖసుఖములయందుసముడు, ఓర్పుగలవాడును

౭౮. సన్తుష్టస్సతతంయోగీ యతాత్మాదృఢనిశ్చయః। మ
య్యర్పితమనోబుద్ధిర్యోమద్భక్తస్సమేప్రియః॥

౧౨అ॥౧౪

ఎల్లప్పుడుతృప్తిగలవాడును,యోగాభ్యాసముచేయువాడు,మనోనిగ్రహముగలవాడును,దృఢనిశ్చయముగలవాడును,నాయందర్పితమైన మనస్సుబుద్ధియుగలవాడగుభక్తుడెవడోవాడునాకుప్రియుడు.

౭౯. యస్మాన్నోద్విజతేలోకో లోకాన్నోద్విజతేచయః।
హర్షామర్షభయోద్వేగైర్ముక్తోయస్సచమెప్రియః॥

౧౨అ॥౧౫

ఎవనివలనలోకముబాధింపబడదో, మఱియు ఎవడులోకములచేబాధింపబడడో-మఱి యెవడుసంతోషము,కోపము,భయము-యీలాటిబాధలచేతవిడువబడినవాడో, వాడునాకు ప్రియుడు.

౮౦. అనపేక్షశ్శుచిర్దక్షఉదాసీనోగతవ్యథః। సర్వారంభ
పరిత్యాగీయోమద్భక్తఃసమెప్రియః॥ ౧౨అ॥౧౬

అపేక్షలేనివాడు, పవిత్రుడు, సమర్థుడు, రాగద్వేషరహితుడు,నిర్భయుడు,సర్వప్రయత్నములవిడచిననాభక్తుడెవడో వాడునాకుప్రియుడు.

౮౧. యోనహృష్యతినద్వేష్టినశోచతినకాంక్షతి।శుభాశుభ
పరిత్యాగీయోమద్భక్తస్సమేప్రియః॥ ౧౨అ॥౧౭

ఎవడుసంతోషించడో,ద్వేషించడో,దుఃఖించడో, ఆశపడడో,పుణ్యపాపములను,వదలినవాడో,భక్తిగలవాడో, వా

డునాకుప్రియుడు.

౮౨. సమశ్శత్రౌచమిత్రేచతథామానావమానయోః । శీ
తోష్ణసుఖదుఃఖేషుసమస్సఙ్గవివర్జితః॥ ౧౨అ॥౧౮

శత్రునియందును, మఱియుమిత్రునియందును, అలాగె మానావమానములయందు, సముడైనవాడును, శీతోష్ణములయందును, సుఖదుఃఖములయందును, సముడైనవాడు, విషయములలో, సంగములేనివాడును.

౮౩. తుల్యనిన్దాస్తుతిర్మౌనీసన్తుష్టోయేనకేనచిత్ । అనికేత
స్థిరమతిర్భక్తిమాన్మేప్రియోనరః॥ ౧౨॥౧౯

నిందాస్తుతులుసమములుగాగలవాడును, మౌనియున్ను, దేనిచేతనైనతృప్తిబొందువాడును, ఆత్మతప్పమఱియొకటియు, ఆశ్రయములేనివాడును, స్థిరచిత్తుడును, భక్తిగలవాడునగు, నరుడునాకుప్రియుడు.

## ౭.--- తపస్సు

౮౪. దేవద్విజగురుప్రాజ్ఞపూజనంశౌచమార్జవమ్ । బ్ర
హ్మచర్యమహింసాచశారీరంతపఉచ్యతే॥ ౧౭అ॥౧౪

దేవ, బ్రాహ్మణ గురు జ్ఞానులను పూజించడము, శుచిత్వము, న్యాయప్రవర్తనము, బ్రహ్మచర్యము, మఱియుఅహింస శరీరసంబంధమైనతపస్సుగాచెప్పబడుచున్నది.

౬౫. అనుద్వేగకరంవాక్యంసత్యం ప్రియహితంచయత్।
స్వాధ్యాయాభ్యసనంచైవవాఙ్మయంతపఉచ్యతే॥
౧౭॥౧౫

సంకటము గలుగజేయనియథార్థమైన ప్రియమ యినదై మేలు గలిగించెడు మాట లెవియో, మఱియు వేదాభ్యాసము కూడావాచకరూపమైనతపస్సుగాచెప్పబడుచున్నది.

౬౬. మనఃప్రసాదసౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః।
భావసంశుద్ధిరిత్యేత త్తపోమానసముచ్యతే॥
౧౭॥౧౬

మనశ్శాన్తి, సమత్వము, మౌనము, మనోనిగ్రహము, తలంపులశుద్ధి, యనునవి మనస్సంబంధమైన తపస్సుగాచెప్పబడుచున్నవి.

౬౭. అశాస్త్రవిహితంఘోరంతప్యన్తేయేతపోజనాః। ద
మ్భాహఙ్కారసంయుక్తాఃకామరాగబలాన్వితాః॥
౧౭॥౫

యేతపోజనులు శాస్త్ర విరుద్ధముగాదంభాహంకారములతోగూడినవారలై, కామరాగములయొక్క బలముతోగూడినవారలై, ఘోరతపస్సు జేయుచున్నారో,

౬౮. కర్శయన్తశ్శరీరస్థంభూతగ్రామమచేతసః।మాం
చైవాన్తశ్శరీరస్థంతాన్విద్ధ్యాసురనిశ్చయాన్॥
౧౭॥౬

తెలివిలేనివారలై, శరీరములోనున్న భూతములను ఇంద్రియసమూహములనుమఱియుశరీరమునందున్ననన్నుగూడా కృశింపజేయుచున్నవారలను, అసురనిశ్చయముగలవారలను గానెఱుంగుము.

## ౭.--- సన్యాసము.

౭౯. అనాశ్రితఃకర్మఫలంకార్యంకర్మకరోతియః । ససన్న్యాసీచయోగీచననిరగ్నిర్నచాక్రియః॥ ౬అ॥౧

యెవడు కర్మఫలమును ఆశ్రయించనివాడై చేయవలసిన, స్వధర్మకర్మమును సేయుచున్నాడో, వాడేసన్యాసియోగియు అగును అగ్ని హోత్రము లేనివాడును, మఱియు కర్మ చేయనివాడు సన్యాసియుయోగియు కాడు.

౮౦. యంసన్న్యాసమితిప్రాహుర్యోగంతంవిద్ధిపాణ్డవ। నహ్యసన్న్యస్తసఙ్కల్పో యోగీభవతికశ్చన॥ ౬అ॥౨

ఓపాణ్డవా॥ దేనిని [కర్మ] సన్యాసమని చెప్పుదురో, దానినేకర్మ యోగముగానెఱుంగుము, ఏలననగా సంకల్పమువదలని వాడెవడునుయోగికాడు.

౮౧. యదాహినేన్ద్రియార్థేషునకర్మస్వనుషజ్జతే। సర్వసఙ్కల్పసన్న్యాసీయోగారూఢస్తదోచ్యతే॥ ౬అ॥౪

యెపుడుఇంద్రియవిషయములందుగాని, కర్మలందుగాని, సంగమునుబొందడో, అపుడుసర్వసంకల్పసన్న్యాసియైన యోగారూఢుడనిచెప్పబడుచున్నాడు.

౯౨. జ్ఞేయస్సనిత్యసన్న్యాసీయోనద్వేష్టి నకాంక్షతి ।ని
ర్ద్వంద్వోహిమహాబాహో । సుఖంబన్ధాత్ప్రము
చ్యతే॥ ౫అ॥౩

ఓమహాబాహో॥ ద్వంద్వములులేనివాడై, యెవడుద్వేషించడోకోరడో, వాడునిత్యసన్న్యాసిగానెఱుంగదగినవాడు, యేలననగా వాడు సులభముగాబంధమువలనవిడువబడుచున్నాడు.

౯౩. నకర్మణామనారమ్భాన్నైష్కర్మ్యం పురుషో ఽ
శ్నుతే । నచసన్న్యసనాదేవసిద్ధింసమధిగచ్ఛతి॥
౩అ॥౪

పురుషుడు కర్మలనుమానుకొనుట వలననైష్కర్మ్యమును బొందడు, మఱియుకర్మత్యాగమాత్రమువలనసిద్ధినిబొందడు.

౯౪. త్యక్త్వాకర్మఫలాసఙ్గంనిత్యతృప్తోనిరాశ్రయః । కర్మ
ణ్యభిప్రవృత్తోపినైవకించిత్కరోతిసః॥ ౪అ॥౨౦

కర్మఫలసంగమునువిడచినిత్య తృప్తుడైన ఆశ్రయములేనివాడు, కర్మలయందుప్రవర్తించువాడైనను, వాడేమిచేసినవాడుకానివాడు.

౯౫. నహిదేహభృతాశక్యంత్యక్తుంకర్మాణ్యశేషతః । య

స్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే॥ ౧౮అ॥౧౧

నిశ్చయముగా దేహమును బొందినవానిచేత కర్మలను నిశ్శేషముగా విడుచుటకు శక్యము కాదు, కాని యెవఁడు కర్మఫలమును విడిచినవాఁడో వాఁడు త్యాగియని చెప్పఁబడుచున్నాఁడు.

## ౯.—మనస్సు, కామము.

౯౬. అసంశయం మహాబాహో । మనో దుర్నిగ్రహం చలమ్। అభ్యాసేన తు కౌన్తేయ । వైరాగ్యేణ చ గృహ్యతే॥ ౬అ॥ ౩౫

ఓ మహాబాహో॥ చంచలమైన మనస్సు యొక్క నిగ్రహము దుర్లభము యనుట సంశయము కాదు, కాని ఓ కౌన్తేయా। అభ్యాసము చేతను మఱియు వైరాగ్యము చేత దానిని నిగ్రహించవచ్చును.

౯౭. యతో యతో నిస్సరతి మనశ్చంచలమస్థిరమ్॥
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్॥ ౬అ॥౨౬

చంచలము, అస్థిరము యగు మనస్సు యెప్పుడెప్పుడు సంచరించుచున్నదో, అప్పుడచటినుండి మనస్సు యను దీనిని మరలించి ఆత్మయందే వశపరచవలయును.

౯౮. అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః॥

౬అ॥౩౬

నిగ్రహింపబడనిమనస్సుగలవానిచేతయోగముబొందుట కొఱకుశక్యముగాదనినాయభిప్రాయము గాని యత్నముజే యుచున్న స్వాధీనమైనమనస్సు గలవానిచేత అది ఉపాయ ముపలనబొందుటకుశక్యమైనది.

౯౯. యేహిసంస్పర్శజాభోగాదుఃఖయోనయ ఏవతే ।
అద్యన్తవన్తఃకౌన్తేయనతేషురమతేబుధః ॥

౫అ॥౨౨

ఓకౌన్తేయా॥ఇంద్రియములవలనకలిగినభోగములెవియో అవిదుఃఖహేతువులేను, యెందుచేతననగా అవి ఆద్యంతము లుగలవివాటియందుజ్ఞానిసంతోషపడడు.

౧౦౦. త్రివిధంనరకస్యేదంద్వారంనాశనమాత్మనః।
కామఃక్రోధస్తథాలోభఃతస్మాదేతత్త్రయంత్యజ॥

౧౬అ॥౨౧

ఆత్మకునాశనకరమైననరకమునకు ; కామము,క్రోధము, ఆలాగెలోభముఅనుఈమూడువిధములుగలద్వారము , కాబ ట్టిఈమూటినివిడువుము.

౧౦౧. ఏతైర్విముక్తఃకౌన్తేయ ।తమోద్వారైస్త్రిభిర్న
రః।ఆచరత్యాత్మనశ్శ్రేయస్తతోయాతిపరాంగతి
మ్॥

౧౬అ॥౨౨

ఓకౌన్తేయా ॥ నరకము యొక్క ఈమూడుద్వారము ల

చేతవిడువబడిననరుడు, తనకుమేలుగలుగజేసుకొనుచున్నా
డు, మఱియుఅందువలనపరమగతినిబొందుచున్నాడు.

## ౧౦---మరణకాలము.

౧౦.౨. అన్తకాలేచమామేవస్మరన్ముక్త్వాకళేబరమ్।
యఃప్రయాతిసమద్భావంయాతినాస్త్యత్రసంశ
యః॥ ౮అ॥౫

మఱియుయెవడుమరణకాలమందుననన్నేస్మరించువాడై, దేహమునువిడచిపోవుచున్నాడో, వాడునాభావమునుబొందుచున్నాడు, ఇందులోసంశయములేదు.

౧౦.౩. యంయంవాపిస్మరన్భావంత్యజత్యన్తేకళేబరమ్।
తంతమేవైతికౌన్తేయ।సదాతద్భావభావితః॥
౮అ॥౬

ఓకౌన్తేయ॥ పురుషుడుసదాతలంచబడినయేయేవస్తువులను అంతకాలమునందుగూడావాటినేస్మరించువాడై, శరీరమునువిడుచుచున్నాడో, ఆయాభావమునేబొందుచున్నాడు.

౧౦.౪. తస్మాత్సర్వేషుకాలేషుమామనుస్మరయుధ్యచ। మ
య్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః॥ ౮అ॥౭

కాబట్టిసర్వకాలములయందునన్నుస్మరించుము, మఱియు యుద్ధముజేయుము, నాయందర్పితమైనమనస్సుబుద్ధియుగల

వాడనై, నిస్సంశయముగా నీవు నన్నే బొందగలవు.

---

## ౧౧.--శ్రీగీతాసారము.

౧౦౫. మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః। నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ॥

౧౧అ॥౫౫

ఓపాండవా॥ నావిషయమై యొక్క ఆరాధనరూపమైన కర్మను జేయువాడో, నాకత్యంతశ్రేష్ఠముగాగలవాడో, నాభక్తుడో, భోగైశ్వర్యముల సంగములేనివాడో, మఱియు, సర్వభూతములందు ద్వేషములేనివాడో, వాడునన్ను బొందుచున్నాడు.

౧౦౬. యదక్షరం వేదవిదో వదన్తి విశన్తి యద్యతయో వీతరాగాః। యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే॥ ౮అ॥౧౧

దేనిని వేదమెఱింగినవారలు అక్షరమని చెప్పుచున్నారో, దేనిని మనోనిగ్రహముగల యతులు, రాగములేని వారలును బొందుచున్నారో, దేనిని గోరినవారలు బ్రహ్మచర్య వ్రతము నాచరించుచున్నారో, ఆపదమును నీకు సంగ్రహముగా జెప్పెదను.

౧౦౭. అవ్యక్తోऽక్షర ఇత్యుక్తస్తమాహుః పరమాం గతిమ్।

యంప్రాప్యననివర్తన్తేతద్ధామపరమంమమ ॥

౮అ॥౨౧

అది అవ్యక్తము, అక్షరమని చెప్పబడినది, దానినిపరమగతి గాజెప్పుదురు, దేనినిబొందిమఱల జన్మించరో అది నా పరమ స్థానము.

౧౦౮. బ్రహ్మణోహిప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్యచ। శాశ్వతస్యచధర్మస్యసుఖస్యైకాన్తికస్యచ॥

౧౪అ॥౨౭

యేలననగా అమృతరూపమైననాశములేని బ్రహ్మమునకు మఱియుశాశ్వతమైనధర్మమునకు, మఱియుఅంత్యములేనిఆనంద రూపమైన మోక్షమునకును నేనేఆశ్రయము.

౧౦౯. యేతుధర్మ్యామృతమిదంయథోక్తం పర్యుపాసతే శ్రద్ధధానామత్పరమాభక్తాస్తేతీవమేప్రియాః

౧౨అ॥౨౦

కానియెవరునాచేతజెప్పబడినప్రకారముయీఅమృతధర్మమునుశ్రద్ధగలవారలై, నాగతియేఉత్కృష్టమనుగాగలవారలై, నా భక్తులై ఉపాసించుచున్నారో, వారలునాకుఅత్యంతప్రియులు.

సారమునకుసారము-

౧౧౦. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ। అహం
త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥

౧౮ అ॥౬౬

సమస్త ధర్మఫలములను విడిచి నన్ను మాత్రమే శరణముగా
బొందుము, నేను నిన్ను సర్వ పాపముల వలన విడుపించుచు
న్నాను, నీవు దుఃఖింపకుము.

---

శ్రీకృష్ణాష్టకము.

వసుదేవ సుతం దేవం కంస చాణూరమర్దనమ్। దే
వకీపరమానన్దం కృష్ణం వన్దే జగద్గురుమ్॥౧॥
అతసీ పుష్ప సంకాశం హారనూపురశోభితమ్। రత్న
కంకణకేయూరం కృష్ణం వన్దే జగద్గురుమ్॥౨॥
కుటిలాలకసంయుక్తం పూర్ణచన్ద్రనిభాననమ్। వి
లసత్కుండలధరం కృష్ణం వన్దే జగద్గురుమ్ ॥౩॥
మన్దారగన్ధసంయుక్తం చారుహాసం చతుర్భుజమ్।
బర్హిపింఛావచూడాంగం కృష్ణం వన్దే జగద్గురుమ్॥౪॥
ఉత్ఫుల్లపద్మపత్రాక్షం నీలజీమూతసన్నిభమ్। యా
దవానాం శిరోరత్నం కృష్ణం వన్దే జగద్గురుమ్ ॥౫॥
రుక్మిణీకేళిసంయుక్తం పీతామ్బరసుశోభితమ్। అ

వా ప్తతులసీగన్ధంకృష్ణం వన్దే జగద్గురుమ్
గోపికానాంకుచద్వన్ద్వకుఙ్కుమాఙ్కితవక్షసమ్।శ్రీ
నికేతంమహేష్వాసంకృష్ణం వన్దే జగద్గురుమ్ ॥౭
శ్రీవత్సాఙ్కంమహోరస్కంవనమాలావిరాజితమ్।
శఙ్ఖచక్రధరందేవంకృష్ణంవన్దేజగద్గురుమ్ ॥౮॥
కృష్ణాష్టకమిదంపుణ్యంప్రాతరుత్థాయయఃపఠేత్।
కోటిజన్మకృతంపాపంస్మరణేనవినశ్యతి॥

శ్రీకృష్ణార్పణమస్తు

ఓమ్ తత్ సత్

వనపర్తి---బ్రహ్మవిద్యావిలాసముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది

## ప్రకటన

| | రూ | అ | పై |
|---|---|---|---|
| శ్రీమద్భాగవతమ్ శ్రీవీరరాఘవీయవ్యాఖ్యానసహితం. ... ... | ౨౦ | ౦ | ౦ |
| ధర్మప్రవృత్తిధర్మశాస్త్రము. ... | ౧ | ౮ | ౦ |
| శ్రీమదాంధ్రభాగవతముమంచికాగిదెములు మీదవేసినది. ... ... | ౧ | ౮ | ౦ |
| ఆంధ్రకాలావృతం. ... ... | ౦ | ౮ | ౦ |
| అర్చావతారాలు. ... ... | ౦ | ౬ | ౦ |
| పురుషసూక్తభాష్యమ్. ... | ౦ | ౫ | ౦ |
| ఆంధ్రభగవద్గీతలు. ... | ౦ | ౩ | ౦ |
| భజగోవిందశ్లోకములు పద్యములయుక్తము. ... | ౦ | ౦ | ౬ |
| ఆళువందారుస్తోత్రము. ... | ౦ | ౨ | ౬ |
| బ్రహ్మవిద్యావిలాసం. | ౦ | ౨ | ౬ |
| లక్ష్మీనారాయణహృదయము. | ౦ | ౯ | ౦ |
| గీతాప్రకాశినీవేదాంతగ్రంథము. ... | ౦ | ౪ | ౦ |
| శ్రీగీతారత్నావళి. | ౦ | ౨ | ౬ |

ఈ గ్రంథములు వలయువారలు మ్యానేజర్ బ్రహ్మవిద్యా విలాసముద్రాక్షరశాలా వనపర్తి, జానంపేట పోష్టు యనివ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము
విభాగము ..........

442

# UTTARA GEETA

WITH

## TELUGU MEANING

# ఉత్తరగీత.

## యోగశాస్త్రము.

ఇది,

పరమానందతీర్థ, సుదర్శనతీర్థాద్యనేక వ్యాఖ్యానగ్రంథానుసారముగ
శ్రీమత్పరమహంసేత్యాద్యనేక బిరుదాంకితులైన
శ్రీశివగంగా శ్రీశంకరపీఠాధిపతులగు
శ్రీసుబ్రహ్మణ్యశివసచ్చిదానంద
భారతీస్వాములవారిచే
విరచింపఁబడినది.

రెండవకూర్పు ప్రతులు ౧౦౦౦.

Madras:

T. A. SWAMINATHA AIYAR.

1902.

Price As. 4.] *Copyright Reserved.* [వెల అణాలు ౪.

V. N. J. PRESS, MADRAS.

ఓం.

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

# ఉత్తరగీత.

## యోగశాస్త్రము.

---

### ప్రథమాధ్యాయము

శ్లో॥ శ్రీకృష్ణఃకమలానాథో వాసుదేవస్సనాతనః।
వసుదేవాత్మజఃపుణ్యో లీలామానుషవిగ్రహః॥

అర్జునఉవాచ.

అవతారిక,—శ్రీకృష్ణభగవానులచే నుపదేశింపఁబడిన భగవద్గీతలవలన అర్జునుఁడు తృప్తిఁబొందనివాఁడై యతనింగాంచి తటస్థస్వరూపలక్షణములచే బ్రహ్మస్వరూపంబును మఱల నానతిమ్మని ప్రార్థింపుచున్నాఁడు.

శ్లో॥ యదేకంనిష్కళంబ్రహ్మ వ్యోమాతీతంనిరంజనం।
అప్రతర్క్యమవిజ్ఞేయం వినాశోత్పత్తివర్జితం ॥ ౧ ॥

తా॥ ఏది సజాతీయ విజాతీయ స్వగతభేదశూన్యంబై, ఏకంబై, కళలులేనిదై, పరబ్రహ్మంబై, చతుర్వింశతి తత్త్వంబులకుఁ గారణంబగు ఆకాశాతీతంబై, తమోరహితంబై, తర్కింపఁగానిదై, పలువిధములగు ప్రమాణంబులచేఁ దెలియఁగూడనిదై, చావుపుట్టువులులేనిదై;

శ్లో॥ కారణంయోగనిర్ముక్తం హేతుసాధనవర్జితం।
హృదయాంబుజమధ్యస్థం జ్ఞానంజ్ఞేయస్వరూపిణం ॥ ౨ ॥

తా॥ ప్రపంచోత్పత్తికిఁ గారణమైనదై, వస్త్వంతర సంబంధ రహితంబైనదై, (తనకు) కారణాన్తర సాధనాంతరములులేనిదై, (సర్వపరిపూర్ణవస్తువగుటచే) సకలజన హృదయ కమల మధ్యస్థితమైనదై, జ్ఞానస్వరూపంబైనదై, యేది తెలియఁదగినదో యారూపంబుగలదై;

శ్లో॥ కైవల్యంకేవలంశాన్తం శుద్ధమత్యన్తనిర్మలం।
నిర్గుణంపరమంజ్యోతి రప్రమేయమనుత్తమం ॥ 3 ॥

తా॥ మోక్షస్వరూపంబైనదై, బంధమోక్ష రహితంబైనదై, అస్తిరస్థిత్యనిగ్రహ రూపమైనదై, ప్రపంచ సంబంధంబు లేనిదై, కళంకరహితమైనదై, త్రిగుణరహితంబైనదై, సర్వోత్తమంబైనదై, దివ్యప్రకాశంబైనదై, ఇట్టిదని నిర్ణయింపగూడనిదై, ఉత్తమోత్తమంబైనదై;

శ్లో॥ ఆద్యంతరహితంసూక్ష్మం శివమద్వైతమవ్యయం ।
యత్ జ్ఞాత్వాముక్తిమాగచ్ఛే త్తత్ జ్ఞానంబ్రూహి కేశవ॥౪॥

తా॥ ఆద్యన్తములులేనిదై, మనస్సునకుచక్షువులకు గోచరముకానిదై, మంగళకరమైనదై, రెండుకానిదై వెలయునదేదో, ఏది నాశరహితంబైనదో, దేనిని గురూపదేశమూలముగాఁ దెలిసికొని ముక్తివడయనగునట్టిదో యట్టి బ్రహ్మజ్ఞానమును ఓ కృష్ణమూర్తీ, నాకుఁ గృపఁజేయుము.

శ్రీభగవానువాచ.

శ్లో॥ సాధుపృష్టంమహాబాహో బుద్ధిమానసిపాండవ ।
యన్మాంపృచ్ఛసితత్త్వార్థ మశేషంప్రవదామితే ॥ ౫ ॥

తా ॥ ఓ శత్రుసంహారకరుఁడగు అజానుబాహుఁడా! పాండవవంశజుఁడా! నీచేఁ (బ్రహ్మజ్ఞానము) చక్కఁగా నడుగఁబడెను; మిక్కిలిబుద్ధిశాలివయ్యెదవు. ఏయాత్మతత్త్వమును నన్నడిగెదవో, దానిం బూర్ణముగా నీకుఁ దెలియఁజెప్పెదను.

శ్లో॥ ఆత్మమన్త్రస్యహంసస్య పరస్పరసమన్వయాత్ ।
యోగేనగతకామానాం భావనాబ్రహ్మచక్షతే ॥ ౬॥

తా॥ ఆత్మమన్త్రంబగు అజపామన్త్రంబునకును జీవునికిని సోహంబను పరస్పర సమన్వయ యోగంబుచే చిత్తనిరోధంబుగల్గి, ఇహపరఫలభోగ విరక్తులైన వారి యంతరాత్మ ధ్యానంబు బ్రహ్మంబందురు.

ఇచట ఉచ్ఛ్వాసనిశ్వాసంబులు (సః, అహం,=) సోహంబని చెప్పంబడుచున్నది. ఊపిరిని లోపలికి లాగునపుడు, సో–అనియు, వెలుపలవిడచునపుడు, హం—అనియు, జీవసంబంధంబుతోడ సదా చలనవృత్తిగల్గియుండునట్టియే "సోహం" అను అజపామన్త్రమనియు, (ఈవిషయంబును విశేషంబుగాఁ దెలియఁగోరువారలు గురుముఖంబువలనను, గ్రంథాన్తర పరిశీలనవలనను) దెలిసికొనవలయును.

శ్లో॥ శరీరిణామజస్యాన్తం హంసత్వంపారదర్శనం ।
హంసోహంసాక్షరంవిద్వాన్ జహాత్యన్మరణజన్మని ॥ ౭ ॥

తా॥ శరీరులకు నవిద్యావధిభూతమగు జీవన్ముక్తత్వము బ్రహ్మసాక్షాత్కారంబగు. జీవన్ముక్తుండు పరమహంసమనెడి వస్తువిశేషంబునుబొంది మరణ జననంబులు విడుచుచున్నాడు.

శ్లో॥ కాకీముఖంకకారాంతం మకారశ్చేతనాకృతిః ।
అకారస్యతులుప్తస్య కోఽర్థస్సంప్రతిపద్యతే ॥ ౮ ॥

తా॥ కాకీ-శబ్దములోని మొదటి కకారాన్త అకారంబు జీవచైతన్య రూపంబగు. ఆ అకారంబు కా-వర్ణంబునుండి లోపంబగునపుడు ఏయర్థంబిచ్చునదియని ప్రశ్న రాగా, నటులలోపించిన, క-వర్ణ స్వరూపుండు బ్రహ్మంబెయగుననుట.

ఈ, కాకీ, శబ్దమునకు వ్యుత్పత్తి.—కంచ, అకంచ, కాకే=సుఖదుఃఖే, తేఅస్యాస్త ఇతికాకీః కం, అనగా సుఖంబు, అకం, అనగా దుఃఖంబు, కనుక కాకీశబ్దవాచ్యుండు సుఖదుఃఖస్వరూపుడగు జీవుండగుటచే, కా-అనువర్ణంబులోని అకారంబగుజీవతత్వం బులోపింపగా లోపించిన, క-వర్ణంబు శుద్ధచైతన్యంబగు మన్నది, కోర్థః-అనిప్రశ్నవచ్చి నపుడు, సోహంభావనాయోగనిశ్చయముచే జీవభ్రాంతివదలి, తాను అఖండానందా ద్వితీయ సచ్చిదానంద స్వరూపుడగు బ్రహ్మంబెయగునని స్థాపింపఁబడినది.

శ్లో॥ యావత్పశ్యేత్ఖగాకారం తదాకారంవిచింతయేత్ ।
ఖమధ్యేకురుచాత్మాన మాత్మమధ్యేచఖంకురు ॥ ౯ ॥
ఆత్మానంఖమయంకృత్వా నకించదపిచింతయేత్ ।

తా॥ హంసస్వరూపుండైన చిదాకాశ మెంతపర్యంతంబు గనఁబడుచుండునో, అంతపర్యంతము నా స్వరూపంబు నేచింతింపుచుండవలయును. (అనగా, నాజీవుండేఈశ్వ రుండగుటచే, ఏస్వరూపంబు నాకుగానఁబడుచుండునో దానినే లెస్సగా విచారించు చుండవలయును.) మరియును, చిదాకాశముమధ్య జీవాత్మనుంచుము, ఆజీవాత్మునియందు చిదాకాశమునుంచుము, (అనగా జీవబ్రహ్మల కభిన్నానుసంధానము భావించుట) జీవా త్మని చిదాకాశముగాచేసి యున్నదంతయు దానినిగాని తలంపకుము,

అనగా ఇక.—ఈ ప్రకారము జీవస్వరూపంబును విచారించి తద్రూపంబును జెలియు నది నిశ్చయముగుటచే తాను తత్స్వరూపుండునిలిచి ఆత్మసాక్షాత్కారము గలుగఁ

జేసికొనుట దుర్లభంబగుటవలన "శతాయుఃపురుషశ్శతేంద్రియః" అను న్యాయంబు వలన, మనుజులు పరిమితాయుష్కులు కాన వాయుధారణవలన నాయుర్వృద్ధియని చెప్పియుండుటచే, వాయువు నధికపఱిచి యేవిధంబునసైనను, శ్రుతి, గురు, స్వానుభవంబులచే బ్రహ్మసాక్షాత్కారము కలుగఁజేసికొనవలయునని యీ దిగువ నుడువఁబడుచున్నది.

శ్లో॥ గచ్ఛన్ తిష్ఠన్ సదాకాలం వాయుస్వీకరణంపరం ॥ ౧౦ ॥
సర్వకాలంప్రయోగేన సహస్రాయుర్భవేన్నరః ।

తా॥ నడుచుచున్నప్పుడును, కూర్చున్నప్పుడును, స్నాన, భోజన, శయనాది సమస్తకాలములందును, మిక్కిలి వాయుధారణంబు చేయుటచేత వెయ్యేండ్లు జీవించియుండవచ్చును. అని ప్రమాణంబుండుటవలన,

ఈప్రకారంబు వాయుధారణవలన నాయువును విశేషముగా సంపాదించినను, దనకు జీవస్వరూప మెదివరకుఁ గానంబడుచుండునో, యంతపర్యంతంబును;

"అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపంచంప్రపంచ్యతే" అనిన్యాయుంబుండుటవలన "నేహనా" ఇత్యాదివాక్యంబులచే లెస్సగా విచారించిన పిదప నానాత్వము లేకుండుటఁ దెలిసి సమాధియుక్తుండై బ్రహ్మసాక్షాత్కారము పొందవలయుననుట.

శ్లో॥ స్థిరబుద్ధిరసంమూఢో బ్రహ్మవిద్బ్రహ్మణిస్థితః॥౧౧॥
బహిర్వ్యోమస్థితంనిత్యం నాసాగ్రేచవ్యవస్థితం ।
నిష్కళంకంవిజానీయాచ్ఛ్వాసోయత్రలయంగతః ॥ ౧౨॥

తా॥ స్థిరబుద్ధిగలవాఁడును, అజ్ఞానరహితుండును, బ్రహ్మజ్ఞానముగలవాఁడును ఎల్లపుడును బ్రహ్మయందే యుండువాఁడగును. ఎయేయేస్థలములందు శ్వాసవాయువు నశించి లయంబగునో, ఆయాచోట నాసాగ్రమందుండునదై, బాహ్యాకాశస్థితంబునై, అవయవరహితమునైన యాబ్రహ్మమును ధ్యానము చేయవలయుననుట.

శ్లో॥ పుటద్వయవినిర్ముక్తో వాయుర్యత్రవిలీయతే ।
తత్రసంస్థంమనఃకృత్వా తద్ధ్యాయేత్పార్థఈశ్వరః ॥ ౧౩ ॥

తా॥ ఓయి అర్జునుఁడా! నాసారంధ్రములనుండి వచ్చెడివాయువు, ఎచ్చట లయంబగుచున్నదో అచ్చట మనస్సునునిల్పి ఈశ్వరధ్యానంబు చేయవలయును.

శ్లో॥ నిర్మలంతంవిజానీయాత్ షడూర్మి రహితంశివం।
శివగు ప్తతనూపేత మానందంపరమవ్యయం॥ ౧౪ ॥

తా॥ నిరహంకారమైన శుద్ధచైతన్యమునెఱింగి, క్షుత్పిపాస, జరామరణ, మల మూత్రాది విరహితమైన యట్టి శివుని (మంగళ స్వరూపమైన యాత్మను) ధ్యానింప వలయును.

శ్లో॥ స్వయముచ్చలితేదేహీ దహిన్య స్తసమాధినా।
నిశ్చలంతంవిజానీయా త్సమాధి స్తస్యలక్షణం॥ ౧౫ ॥

తా॥ చిరకాల కర్మవాసనలవలన దేహముచలించినప్పటికిని, ధైర్యముచే చలించని ధ్యానయోగముచేత నిశ్చలమైనయాత్మను తెలిసికొనుట యేదికలదో అదియె సమాధిలక్షణమనఁబడును.

అవ.—బ్రహ్మజ్ఞాననిష్ఠునకు మనోనిశ్చలత్వంబుకొఱకు ధారణా విశేషంబు చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ప్రభాశూన్యంమనశ్శూన్యం బుద్ధిశూన్యంనిరామయం।
సర్వశూన్యంనిరాభాసం సమాధిస్థస్యలక్షణం॥ ౧౬ ॥
త్రిశూన్యంయోవిజానీయాత్ సద్యోముచ్యేతబంధనాత్।

తా॥ కనబడుచుండు దేహాది ప్రపంచదృశ్య రహితమైనట్టియు, తత్ప్రపంచము నకు హితుండైన మనస్సులేనట్టియు, నాప్రపంచ పదార్థనిశ్చయాత్మక బుద్ధిలేనట్టియు, నిర్వ్యాజమైనట్టియు, సంశ్రమమూలంబగు తలంపులేనట్టియు, (తనకన్యంబగుప్రాపంచిక పదార్థంబులన్ని మిథ్యలైనందువలన) స్వతస్సిద్ధంబుగానుండు బ్రహ్మంబు తానై నిల్చుటయను సమాధిలక్షణయుక్తుండై, పూర్వోక్తములైన ప్రభాది త్రివిధశూన్యముగా నెవఁడు చూచునో యట్టివాఁడప్పుడే సంసారబంధంబునుండి విడువఁబడినవాఁడై జీవన్ముక్తుండగుచున్నాడు.

శ్లో॥ స్వయంసంచరితందేహీ దేహీత్యక్త్వాసమాధినా॥ ౧౭ ॥
నిష్కళంతద్విజానీయా త్సంసారరహితంశివం।

తా॥ దేహంబులందు జీవుండు తానై రాకపోకలుచేయుచుండి, దేహాభిమానంబు వదలినవాఁడై, జీవబ్రహ్మైక్యభావనాయోగముచే నవయవరహితుండై, సంసార రహి

తుండునైన పరశివస్వరూప బ్రహ్మంబు నెవఁడు ధ్యానమూలముగా నెఱుంగునో యట్టి వాఁడు సమాధిసిద్ధలక్షణుండనబడును.

అవ,—ఇఁక బ్రహ్మజ్ఞానము లక్షణంబు చెప్పబడుచున్నది.

శ్లో॥ అమాత్రంశబ్దరహితం స్వరవ్యంజనవర్జితం ॥ ౧౮ ॥
బిందునాదకళాతీతం యస్తంవేదసవేదవిత్ ।

తా॥ హ్రస్వదీర్ఘప్లుతాది మాత్రరహితమయ్యును, శబ్దరహితంబయ్యును, స్వర వ్యంజన వర్జితంబయ్యును, నాద బిందు కళాతీతంబయ్యు నుండు బ్రహ్మంబు నెవ్వండెఱుంగునో వాఁడే సర్వ వేదాంత తత్వజ్ఞ బ్రహ్మస్వరూపుఁ డనఁబడుచున్నాఁడు.

ఈ బిందు, నాద, కళలను ద్వివిధార్థంబులుకలవు.

౧.—బిందు, అనఁగా అనుస్వారము. నాసికమునుండి పుట్టినది. నాదము, కంఠము నుండిపుట్టినది, కళలు, పలువిధ శబ్దరూపములు. వీనికతీతంబగునది బ్రహ్మమని చెప్పఁబడెను

౨.—మహదహంకారబీజభూతమూలప్రకృతియను పరాశక్తి బిందువనంబడు. ఆప రాశక్తియను బిందువునుండిపుట్టిన, పరా, పశ్యంతి, మధ్యమా, వైఖరీ, రూపంబులగు చతుర్విధవాక్కుల ధ్వని సమూహంబు నాదంబనంబడును. క్షేత్రజ్ఞుండు, చైతన్యుండు, జీవుండను నామధేయంబులు కళలనంబడు, వీనికి అతీతంబైనది బ్రహ్మంబని చెప్పంబడినది.

అవ.—ఈరీతిని ప్రాప్తంబైన తత్వజ్ఞానంబునకు అనుభవాది భావనలు నిమిత్తంబులైనందువలన బ్రహ్మనిష్ఠునకుఁ జేయందగిన కార్యంబులేవియు లేవని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ప్రాప్తేజ్ఞానేనవిజ్ఞానేజ్ఞేయేచహృదిసంస్థితే ॥ ౧౯ ॥
లబ్ధశాన్తిపదేదేహే నయోగోనైవధారణం ।

తా॥ శాస్త్రాచార్యోపదేశజన్యంబగుజ్ఞానంబుచేతజ్ఞానశేషమును, భగవత్జ్ఞానంబు ప్రాప్తంబగుచుండగను, సర్వవేదాన్తతాత్పర్యగోచరంబైన బ్రహ్మంబు హృదయంబున ప్రత్యక్షముగా భాసిల్లుచుండగను, దేహోపాధిగల జీవుండు సంప్రాప్తంబైన యుప శాంతిగలవాఁడైనందున, యాజీవన్ముక్తునకు తన్నిమిత్తంబైన యోగము లేదు. ధారణ యులేదు. అనుభూతి స్వరూపంబైన ఫలంబు సంబంధించుచును గనుక యోగసాధనంబు

వలన ప్రయోజనంబులేదు. ఇవ్విధంబున బ్రహ్మాపరోక్ష జ్ఞానంబుగల జీవన్ముక్తుండు ఈశ్వరుండగు.

అవ.—జీవన్ముక్తుని స్వరూపంబు చెప్పంబడుచున్నది.

శ్లో॥ యో వేదాదౌస్వరః ప్రోక్తో వేదాన్తేచ ప్రతిష్ఠితః ॥ ౨౦ ॥
తస్య ప్రకృతిలీనస్య యః పరస్సమహేశ్వరః।

తా॥ సకల వేదములందు నే ప్రణవ వ్యవహారము చెప్పంబడినదో, సర్వ వేదాంతములందుఁ గ్రమముగా విరమించుటకొఱకు దేనిని స్థాపింపఁబడినదో, అట్టి ప్రణవస్వరూపమైన యా ప్రకృతియొక్క పరాశక్త్యాద్యవస్థలయందు లయమునకెవడు పరమై యుండువాఁడో, వాఁడె మహేశ్వరుండు.

అవ.—బ్రహ్మసాక్షాత్కారమునకు మునుపు తన్నిమిత్తమైన సాధనప్రయాస లవశ్యంబులు. అనుభవజ్ఞానంబువలనఁ గృతకృత్యుండైనవానికి యాసాధనలతోడఁ బనిలేదని దృష్టాంత మొసఁగబడుచున్నది.

శ్లో॥ నావార్థీతుభవేత్తావ ద్యావత్పారంనగచ్ఛతి ॥ ౨౧ ॥
ఉత్తీర్ణేచసరిత్పారే నౌకయా కింప్రయోజనం ।

తా॥ ఎంతవఱకు నదీతీరమును జేరఁడో అంతవఱకు నదినిదాటుటకై యోడను గోరువాఁడగుచున్నాఁడు. అటుల నేరుదాఁటఁబడెగా ఆనావవలన నేమిప్రయోజనంబు. ఆవిధముగా ఆత్మాఽపరోక్షము కలిగినవానికి శాస్త్రసాధనలవలన ప్రయోజనము లేదనుట.—ఇందునకనుగుణంబుగా గ్రంథాంతరమందు;—

"శ్లో॥ కింకరోమిక్వగచ్ఛామి కింగృహ్ణామిత్యజామికిం ।
ఆత్మనాంపూరితంవిశ్వం మహాకల్పాంబునాయథా॥" అనిచెప్పఁబడియున్నది.

అవ.—ఈవిషయమై ప్రకారాంతర దృష్టాంతము చెప్పబడుచున్నది.

శ్లో॥ గ్రంథమభ్యస్యమేధావీ జ్ఞానవిజ్ఞానతత్పరః ॥ ౨౨ ॥
పలాలమివధాన్యార్థీ త్యజేద్గ్రంథమశేషతః ।

తా॥ బుద్ధిమంతుడైన వాఁడు వేదాన్తాది శాస్త్రంబుల నభ్యసించి గురుముఖంబున విశేష జ్ఞానానుభవంబు నొందినపిదప, ధాన్యమును గ్రహించినవాఁడు గడ్డినివదలునట్లు సకల వేదాంతాది శాస్త్రంబులను వదలువాఁడగును.

శ్లో॥ ఉల్కాహస్తోయథాకశ్చి ద్ద్రవ్యమాలోక్యతాంత్యజేత్ ॥ ౨౩॥
జ్ఞానేనజ్ఞేయమాలోక్య పశ్చాద్జ్ఞానంపరిత్యజేత్ ।

తా॥ ఒకండు దీపముచేఁజీకటిలోనుండిన ద్రవ్యములను గనుంగొనినపిదప నెటుల దీపమునువదలునో, యా విధంబున జ్ఞానసాధనంబున జ్ఞేయంబైన బ్రహ్మసాక్షాత్కారంబు గల్గినపిదప నాసాధనమును శాస్త్రంబును వదలుననుట.

శ్లో॥ అమృతేనతుతృప్తస్య పయసాకింప్రయోజనం ॥ ౨౪ ॥
ఏవంతత్పరమంజ్ఞాత్వా వేదైర్నాస్తిప్రయోజనం ।

తా॥ అమృతపానముచేఁ దృప్తినొందినవానికియుదకముచే నేమిప్రయోజనము! అటులనే పరమాత్మని సాక్షాత్కారము చేసికొనినపిదప వేదశాస్త్రములచే ప్రయోజనము లేదనుట.

అవ.— తత్త్వజ్ఞానికి విధి నిషేధాదులతోడఁ బ్రయోజనము లేదని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ జ్ఞానమాత్రేణతృప్తస్య కృతకృత్యస్యయోగినః ॥ ౨౫ ॥
నైవాస్తికించిత్కర్తవ్య మస్తిచేన్నసతత్త్వవిత్ ।

తా॥ బ్రహ్మసాక్షాత్కార జ్ఞానామృతముచేఁ దృప్తిఁ జెందినట్టి కృతకృత్యుండగు యోగికి చేయందగిన కార్యంబేమియులేదు. లోకసంగ్రహార్థము కర్మాసక్తియొకవేళగల్గినయెడల వాఁడు తత్త్వవేత్తయగునుగాని ఆరూఢుండుకాడు.

అవ.— వేదశాస్త్ర పఠనంబులచే బ్రహ్మవేత్తకాఁడనియు, వేదాన్తార్థ గోచరంబైన బ్రహ్మానుభవంబుగలవాఁడే వేదవేత్తయగుననియు చెప్పబడుచున్నది.

శ్లో॥ తైలధారామివాచ్ఛిన్నం దీర్ఘఘంటానినాదవత్ ॥ ౨౬ ॥
అవాచ్యంప్రణవస్యార్థం యస్తంవేదసవేదవిత్ ।

తా॥ తైలధారవలెనెడతెగని ధారగలిగినదై, అతి దీర్ఘంబైన ఘంటాధ్వనివలె విచ్ఛేదరహితంబైనదై, వాక్కునకు అందరానిదైయుండు లక్ష్యార్థనిష్ఠయబ్రహ్మస్వరూపంబైన ప్రణవంబును ఎవ్వండెఱుంగునో వాఁడే వేదవేత్తయనంబడును.

అవ:—తత్త్వజ్ఞానులకు సమాధిసాధనంబును దెలుపుట.

శ్లో॥ ఆత్మానమరణింకృత్వా ప్రణవంచోత్తరారణిం॥ ౨౭ ॥
ధ్యాననిర్మథనాభ్యాసా ద్దేవంపశ్యేన్నిగూఢవత్ ।

తా॥ తత్త్వజ్ఞాన పరాయణుండైన జీవుని అధరారణిగను, ప్రణవరూపంబగు పరబ్రహ్మమును ఉత్తరారణిగను భావించి, ధ్యానంబనియెడి నిర్మథనాభ్యాసంబుచే నతి గూఢంబైన తత్త్వంబునట్టి పరమాత్మను జూడవలెను.

అవ:—ఇక అపరోక్షానుభవపర్యంతంబు చేయనగు స్వప్రకాశధారణా స్వరూపం బిట్టిదని చెప్పంబడుచున్నది

శ్లో॥ విధూమాగ్నిప్రభందేవం పశ్యేదత్యంతనిర్మలం॥ ౨౮ ॥
తాదృశంపరమంరూపం స్మరేత్పార్థహ్యనన్యధీః ।

తా॥ ఓయి అర్జునుఁడా! పొగలేనియగ్నిజ్వాలవలెఁ బ్రకాశమానమై, అతిస్వచ్ఛమైన పరమాత్మను, అపరోక్షానుభవపర్యంతము చూడవలయును. అనఁగా నట్టియత్యుత్కృష్టమగు బ్రహ్మస్వరూపమును అన్యచింతలు మాని ధ్యానము చేయవలయుననుట.

అవ,—ధ్యానప్రకారమే బ్రహ్మంబని విశదీకరింపఁబడుచున్నది.

శ్లో॥ దూరస్థోపిసదూరస్థః పిండస్థఃపిండవర్జితః ॥ ౨౯ ॥
విమలస్సర్వదాదేహీ సర్వవ్యాపీనిరంజనః ।

తా॥ దేహి యెల్లపుడును (అజ్ఞానమువలన బ్రహ్మమునకు) దూరమందుండునటులఁ గనఁబడినను దూరస్థుండు గాఁడు, దేహధారిగాఁ గనబడినను దేహధారి కానేరడు. నిర్మలుండు, అంతటను బరిపూర్ణుండు, అకలంకుండు, అని ఇవ్విధంబున ధ్యానించవలయును.

అవ,—దేహాధ్యాసంబువలనఁ గర్తృత్వభోక్తృత్వాదికములు ఆజీవునికిలేవనుట.

శ్లో॥ కాయస్థోపినకాయస్థః కాయస్థోపినజాయతే ॥ ౩౦ ॥
కాయస్థోపినభుంజానః కాయస్థోపినబధ్యతే ।

తా॥ జీవుండు దేహధారియైనను అతనికి దేహబంధంబు లేదు. దేహంబుండియుఁ బుట్టువాఁడు కాఁడు. దేహధారియైనను భోగించువాఁడుగాఁడు. బంధహేతుభూతములగు దేహాదులుండినను బంధములేనివాఁడగును.

శ్లో॥ కాయస్థోపినలిప్తస్యా త్కాయస్థోపినబాధ్యతే ॥ ౩౧ ॥

తా॥ దేహి సుఖదుఃఖాదిహేతువగు దేహమందుండు వాఁడైనను, సుఖదుఃఖ సంబంధరహితుండగును, మరణావస్థగల దేహస్థుండైనను, మరణ దుఃఖానుభవి కాఁడు ఇందుచే దేహికి షడ్భావవికార శూన్యత్వము చెప్పంబడెను.

అవ.—ఆత్మ దేహాంతఃకరణంబులకు విలక్షణుండనుట.

శ్లో॥ తిలమధ్యేయథాతైలం క్షీరమధ్యేయథాఘృతం ।
పుష్పమధ్యేయథాగంధః ఫలమధ్యేయథారసః ॥ ౩౨ ॥
కాష్ఠాగ్నివత్ప్రకాశేత హ్యాకాశేవాయువచ్చరేం ।

తా॥ నువ్వులయందు నూనెవలెను, పాలయందు నేయివలెను, పుష్పమునందు వాసనవలెను, ఫలమునందు రసంబువలెను, కట్టెయందు నిప్పువలెను, ఆకసంబున గాలివలెను, అన్నమయాది పంచకోశదేహంబులందు నాత్మ యంతటను వ్యాపకుఁడై స్వయం ప్రకాశమానుండగుచున్నాఁడు.

అవ —ఆయాత్మయే సకలదేహవర్తియని విశదముగాఁ జెప్పంబడుచున్నది.

శ్లో॥ తథాసర్వగతో దేహీ దేహమధ్యేవ్యవస్థితః ॥ ౩౩ ॥
మనస్థో దేహినాందేవో మనోమధ్యేవ్యవస్థితః ।

తా॥ పూర్వోక్తములైన తైలాదులవలె, సర్వవ్యాపియగు దేవుండు నానావిధ రూపంబైన, దేవమనుష్యతిర్యగాది దేహంబులందు (సూర్యుఁడు జలపాత్రంబులందు ప్రతిబింబించి యనేకత్వంబునొందినటుల) అంతఃకరణంబులందుండు జీవుఁడై యుండి యాయా హృదయంబులందు సాక్షిమాత్రుండై భాసిల్లుచుండును.

అవ.—యోగీశ్వరులట్టి పరమాత్మను తమమనస్సుచేత నెట్లు గాంచుదురనుట.

శ్లో॥ మనస్థంమనమధ్యస్థం మధ్యస్థమనవర్జితం ॥ ౩౪ ॥
మనసామనఆలోక్య స్వయంసిధ్యంతియోగినః ।

తా॥ ఆజీవాత్మ, మనోవచ్ఛిన్నమైనను, మనస్సునకు సాక్షిభూతమై యుండుటను అటుల మనస్సునకు సాక్షియైనను, సంకల్ప వికల్పవర్జితుండని యెఱుంగుదురు. యోగులగు వాఁడా పరమాత్మను తనపరిశుద్ధాంతఃకరణముచే సకలలోకంబులకు సాక్షిభూతుండని యెఱిఁగి పరము

వృత్తినిబొంది స్వానుభవసిద్ధినొందుచున్నాడు. అనగా, మనస్సుచేతనే మనస్సు నవలో కించి బ్రహ్మసాక్షాత్కారము నొందవలయునని యభిప్రాయము.

అవ.—ఆరూఢుని సమాధిలక్షణము చెప్పంబడుచున్నది.

శ్లో॥ ఆకాశంమానసంకృత్వా మనఃకృత్వానిరాస్పదం ॥ ౩౫ ॥
నిశ్చల స్తంవిజానీయా త్సమాధిస్థస్యలక్షణం ।

తా॥ ఆకసంబును మానసంబుచేసి, సంకల్ప వికల్పాత్మకంబైన మనస్సునునిర్విషయంబైనదిగా గావించి, నిష్క్రియుండైన పరమాత్మను ఎవ్వండెఱుంగునో యట్టివాఁడు సమాధిస్థుండగు, ఇదియె సమాధిలక్షణము.

అవ.—ఆరురుక్షుని సమాధిలక్షణము చెప్పఁబడుచున్నది.

శ్లో॥ యోగామృతరసంపీత్వా వాయుభక్షస్సదాసుఖీ ॥ ౩౬ ॥
యమమభ్యసతేనిత్యం సమాధిమృత్యుతాశనం ।

తా॥ యమనియమాద్యష్టాంగాభ్యాసామృత పానంబు చేసి ప్రాణాయామంబుచే నిరోధింపంబడిన కేవలకుంభకాహారము గలవాఁడై, యెప్పటికిని యోగతరదృఢగాత్రసుఖియై, సమాధియను అమృతాశనుండై యుండవలయును.

అవ.—ముముక్షు నిర్వికల్ప సమాధి లక్షణము చెప్పంబడుచున్నది.

శ్లో॥ ఊర్ధ్వశూన్యమధశ్శూన్యం మధ్యశూన్యంయదాత్మనః ॥ ౩౭ ॥
సర్వశూన్యంతథాత్మేతి సమాధిస్థస్యలక్షణం ।

తా॥ (నిర్వికల్ప) సమాధియందున్నవాఁడు మీఁదు, క్రిందు, మధ్య, చుట్టుప్రక్కలు శూన్యంబై, దేశ, కాల, వస్తుపరిచ్ఛేదశూన్యంబై, యేయాత్మవెలయునో, యాశూన్య తానని భావించును.

అవ.—ఇట్టివిధంబగు సర్వశూన్యభావనగలవానికి విధినిషేధంబులు లేవనుట.

శ్లో॥ శూన్యభావితభావాత్మా పుణ్యపాపైఃప్రముచ్యతే ॥ ౩౮ ॥

తా॥ సర్వశూన్యభావనగల ఆత్మజ్ఞాని, పుణ్యపాపములచేఁ విడువఁబడుచున్నాఁడు. అనఁగా, ద్వంద్వములులేని జీవన్ముక్తుఁడగుచున్నాఁడనుట.

అర్జున ఉవాచ.

అవ.—ఇట్లింతయుం విస్తరంబుగ నుపదేశింప అర్జునుండు సమాధియందలి విరోధంబును అవలంబనమునుగూర్చి శంకించినవాఁడై ప్రశ్న చేయుచున్నాఁడు.

శ్లో॥ అదృశ్యభావనానాస్తి దృశ్యమేతద్వినశ్యతి ।
అవర్ణమస్వరంబ్రహ్మ కథంధ్యాయంతి యోగినః ॥ [illegible] ॥

తా॥ కనఁబడని పదార్థమందు ధ్యానంబు కలుగదు. [illegible] ద్రవ్యము నాశము చెందునది, రూపరహితంబయ్యె [illegible] యోగు లెవ్విధంబున ధ్యానింపఁగలరు. అనఁగా [illegible] నది యోగమెటులగునని యభిప్రాయము

శ్రీభగవానువాచ

అవ.—అటులగాదని సావయవమూర్తి [illegible] లేదు. కనుకనే పూర్వోక్తభావంబు ఘటింపనేరదు; [illegible] శేష బ్రహ్మంబె నిర్మలంబని చెప్పిన [illegible] లభించునని శ్రీభగవానులుపదేశింపు చున్నారు.

శ్లో॥ ఊర్ధ్వపూర్ణమధః పూర్ణం మధ్యపూర్ణం [illegible] ।
సర్వపూర్ణంతదాత్మేతి సమాధిస్థస్యలక్షణం ॥ [illegible] ॥

తా॥ ఊర్ధ్వాధోమధ్యశబ్దంబులచేత [illegible] నది. పూర్ణశబ్దంబు చేత ఆయావస్తుపరిచ్ఛేదంబును, [illegible] ద్యోదితమమన్నది. ఇవ్విధంబున అఖండ [illegible] యెవ్వండు ధ్యానంబు చేయునో యట్టివాని [illegible] వానికిదేలక్షణంబు.

అర్జున ఉవాచ.

అవ.—సాలంబ యోగంబునిందు, నిరాలంబ యోగ [illegible] ద్వివిధ యోగంబుల దోషంబుగూర్చి [illegible]

శ్లో॥ సాలంబస్యాప్యనిత్యత్వం నిరాలంబస్యశూన్యతా ।
ఉభయోరపిదోషత్వాత్ కథంధ్యాయంతి యోగినః ॥ [illegible] ॥

తా॥ మూర్తిధ్యానంబులతోఁగూడిన యోగంబునకు [illegible] మూర్తిధ్యాన రహితంబైన యోగంబునకు [illegible] కాన, ఈ రెంటికిని దోషంబుగల్గుటచే యోగీశ్వరులెట్లు ధ్యానంబు [illegible]గలరు.

శ్రీభగవాను ఉవాచ.

అవ.—కాలపరిపాకంబుచేత శుద్ధాంతఃకరణుండైనవానికి వేదాంతజన్యజ్ఞానంబువలనఁ బ్రపంచాతీతంబై యాబ్రహ్మంబు సాక్షాత్కరింపుచున్నదగుటచే శూన్యంబు గానేరదని భగవానులు నుడివెదరు.

శ్లో॥ హృదయాన్నిర్మలాంకృత్వా చిత్తశూన్యమనామయం ।
అహమేకంసర్వమితి నైతత్పశ్యేత్పరంసుఖీ ॥ ౪౨ ॥

తా॥ చిత్తవృత్తిశూన్యంబుచే హృదయంబును బరిశుద్ధంబు గావించి, నిరాకారవస్తువును నుపాసనాక్రమంబున ధ్యానంబుచేసి పరమానందాత్ముండగుచు, నేనొకఁడనే యీసకలజగజ్జాలంబులనియును, నాకంటె నన్యమైనది మఱియేదియు లేదనియు, బ్రహ్మసాక్షాత్కారానుభవమును గనవలయును.

అర్జున ఉవాచ

శ్లో॥ అక్షరాణిసమాత్రాణి సర్వేబిందుసమాశ్రితాః ।
బిందుర్నాదేనభిద్యేత సనాదఃకేనభిద్యతే ॥ ౪౩ ॥

తా॥ హ్రస్వదీర్ఘ ప్లుతాక్షరములన్నియు బిందువు నాశ్రయించినవి, ఆబిందువు నాదంబుచే భేదింపఁబడుచున్నది, కళతోఁ గూడిన యానాదంబు దేనిచే భేదింపఁబడును? అని అర్జునుండు ప్రశ్నచేయుచున్నాఁడు.

శ్రీభగవాను ఉవాచ.

అవ.—ఇవ్విధంబున నర్జునుండడుగఁగా నీవడిగినది బ్రహ్మమందుఁ గూడునని భగవంతుండు ప్రత్యుత్తరంబిచ్చుచున్నాఁడు.

శ్లో॥ అనాహతస్యశబ్దస్య తస్యశబ్దస్య యోధ్వనిః ।
నాదస్యాంతర్గతంజ్యోతి జ్యోతిరంతర్గతంమనః ॥ ౪౪ ॥
తన్మనోవిలయంయాతి తద్విష్ణోఃపరమంపదం ।

తా॥ ఎన్నఁటికినిఁ శబ్దంబును నాదమేదికలదో యదియును, యానాదంబునందుజ్యోతియును, యాజ్యోతియందు మనంబును అంతర్గతమగును. అట్టిమనంబు దేనియందు లయింబగునో యదియె విష్ణువుయొక్క పరమపదము, అనగా మనంబు వృత్తిశూన్యంబుగాగా అట్టిస్థితి బ్రహ్మమందు లయమనబడును. అదియె పరమపదంబు.

శ్లో॥ ఓంకారధ్వనినాదేన వాయుసంహారణాత్మకం ॥ ౪౫ ॥
నిరాలంబంసముద్దిశ్య తత్రనాదోలయంగతః ।

తా॥ ఓంకారధ్వన్యాత్మకమైన నాదంబుతో మారుతోప సంహరణాత్మకమైన నిరాలయనిర్విశేషబ్రహ్మంబును లక్ష్యముంచుటచే, నాద్రబ్రహ్మము . . ంబులయంబగును. నానాదలయంబేదిగలదో యదియె యావిష్ణునిపరమపదంబగును . . నికర్థాంతరము.—

నాదమనగాఁ బ్రణవమందుఁబుట్టినధ్వని. ఆనాదము రేచక, పూరక, కుంభకాదులవలన బుట్టినట్టివాయువు లయమగు పర్యంతముండును. ఆ వాయువు లయమైన యెడల నిరాలంబమైన బ్రహ్మమందు నాదంబులయంబగును. అదే బ్రహ్మస్థానంబని యెఱుంగవలయును.

అర్జున ఉవాచ.

అవ.—ఆరూఢునివిషయంబట్లుండ నాపరుత్మని గతిజ్ఞ శంకించి అర్జునుండుమరల భగవంతునిఁగూర్చి యడుగుచున్నాఁడు.

శ్లో॥ భిన్నేపంచాత్మకేదేహే స్థితేపంచసుపంచధా ॥ ౪౬ ॥
ప్రాణైర్విముక్తేదేహేతు ధర్మాధర్మౌక్వగచ్ఛతః ।

తా॥ పంచసూత్మాత్మకంబైన స్థూలశరీరమందు తద్భూతంబులు భిన్నంబులైయుండగను, జీవుండు ప్రాణాదిపంచవాయువులచే విడువఁబడుచుండగను, ఆజీవుండుచేసిన పుణ్యపాపకర్మంబు లెట్లుపోవును, అని అర్జునుండడిగెను.

శ్రీభగవానువాచ.

అవ.—పూర్వోక్తప్రకారంబుగనర్జునుండడుగగా భగవంతుడు ధర్మాధర్మంబులు లింగశరీరమును గూడియుండుననుచున్నారు.

శ్లో॥ ధర్మాధర్మామనశ్చైవ పంచభూతానియానితు ॥ ౪౭ ॥
ఇంద్రియాణిచపంచైవ యాశ్చాన్యాఃపంచదేవతాః ।
జీవేనసహాగచ్ఛంతి యావత్తత్వంనవిందతి ॥ ౪౮ ॥
మనసాసర్వథాతావ న్నిత్యమేవాభిమానినః ।

తా॥ పుణ్యపాపములు, అంతఃకరణము, పంచభూతములు, జ్ఞానేంద్రియములు, పంచేంద్రియాభిమానులగు దిగ్వాతార్కప్రచేతాశ్వినులు, అంతరింద్రియములతోడనే

నిరంతరమును, అహంకారమమకార విషయాభిమానములుగలవై (అపరోక్ష బ్రహ్మానుభవంబెంతవఱకు జెందకుండునో అంత పర్యంతంబు జీవోపాధిగల లింగదేహము తోడఁ బోవుచున్నది.

అర్జున ఉవాచ.

అవ.—ఆ లింగశరీరభంగమేలాగగునని అర్జునుండడుగుచున్నాఁడు.

శ్లో॥ స్థావరంజంగమంచైవ యత్కించిత్సచరాచరం ॥ ౪౯ ॥
జీవాజీవేనసిధ్యంతి సజీవః కేనసిధ్యతి ।

తా॥ స్థావర జంగమాత్మకంబగు జగజ్జాలమందు ఏ జీవములు కలవో (అభిమానవంతులైన విశ్వాదిజీవులు) ఆ జీవులు లింగశరీరాభిమానంబుగల తేజస్సుచేత సిద్ధించుచున్నారు. అనఁగా విశ్వాద్యభిమానమును త్యజింతురనుట,! అటులగుటచే నాజీవుండెటుల సిద్ధినొందును. ఆలింగశరీరమునకు భంగమెటులగల్గును,

శ్రీభగవానువాచ.

శ్లో॥ ముఖనాసికయోర్మధ్యే ప్రాణస్సంచరతేస్సదా ॥ ౫౦ ॥
ఆకాశఃపిబతేప్రాణం సజీవః కేనజీవతి ।.

తా॥ ముఖనాసికంబులనడుమ నెల్లప్పుడును ప్రాణవాయువు అజపామంత్రాత్మకత్వముచే, దినమునకు ఇరువదియొక్కవేయినార్నూరు సంఖ్యగల ఉచ్ఛ్వాసనిశ్వాసంబులచే సంచరించుచుండును. ఎప్పడు యోగమహిమచేత బ్రహ్మసాక్షాత్కారానంతరమందు జీవునికి అదృష్టనివృత్తియగునో, ఎప్పడాకాశము జీవుని నిమిత్తము ఆ ప్రాణమును గ్రసించునో అప్పడు జీవుండు దేనిచే జీవించును! అనగా నపుడు జీవరూపము లేకనే పోవుచున్నదని ప్రత్యుత్తరమియ్యబడినది.

అర్జున ఉవాచ.

అవ.—మఱియు బ్రహ్మాండాద్యుపాధి విశిష్టమైన ఆబ్రహ్మంబునకు నిరంజనత్వమేలాగున గల్గునని అర్జునుండడుగుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మాండవ్యాపితంవ్యోమ వ్యోమ్నాచావేష్టితంజగత్ ॥ ౫౧ ॥
అంతర్బహిశ్చతద్వ్యోమ కథందేవోనిరంజనః ।

తా॥ ఆకసము బ్రహ్మాండావిచ్ఛిన్నమైనది. ఆయాకసముచే జగత్తంతయు వ్యాప్తంబైనది. అంతర్బాహ్యంబులందు నాకసంబే వర్తించుచున్నది. ఇటులుండ నీశ్వరుం డెటుల నిరంజనుండగును. అనగా అన్యప్రకాశనిరపేక్షుండై ఎట్లు నిరంజనుండా యెనని ప్రశ్న చేయబడినది.

శ్రీభగవానువాచ.

అవ.—ఆకాశాది సర్వప్రపంచమును కల్పితంబగుటచే సర్వంబసత్యమను అభిప్రాయంబును భగవానులు చెప్పుచున్నారు.

శ్లో॥ ఆకాశోహ్యనకాశశ్చ ఆకాశవ్యాపితంచయత్ ॥ ౫౨ ॥
ఆకాశస్యగుణశ్శబ్దో నిశ్శబ్దోబ్రహ్మఉచ్యతే ।

తా॥ మహాకాశము, పరిచ్ఛిన్నాకాశము ఈ రెంటిని ఆకసముచేతను, ఆకాశతన్మాత్ర భూతమైనశబ్దముచేతను వ్యాప్తంబైయుండును; ఉపచారితత్వముచేత తద్వ్యతిరిక్తము కాదు "ఆకాశస్యగుణశ్శబ్దః" అని ప్రమాణముండుటచే తన్మాత్రచేతనైన శబ్దము మిథ్యాభూతాకాశమునకు గుణమైనందునను, ఇది పరిణామ ఉపాదానము గనుకను, ఆకాశమువలెఁ దానును మిథ్యాభూతమగును. "నిశ్శబ్దో బ్రహ్మ ఉచ్యతే" అనఁగా బ్రహ్మము నిశ్శబ్దము, నిష్ప్రపంచము, సత్యము, అక్షరము, కాన అట్టి బ్రహ్మమునకు అసత్య ప్రపంచముతో సంబంధము లేదు. కనుక నిరంజనత్వము ప్రతిపాదింపఁబడినదని భగవానులు ప్రత్యుత్తరంబిచ్చిరి.

అర్జున ఉవాచ.

అవ—అక్షరశబ్దమునకు భగవదభిప్రాయమెఱుంగక లోకప్రసిద్ధంబైన వర్ణాత్మకాక్షరంబులని తలంచి యావర్ణంబులకు అక్షరత్వము సంభవింపదను అభిప్రాయముగల వాఁడై అర్జునుండు మరల నడుగుచున్నాడు.

శ్లో॥ దంతోష్ఠతాలుజిహ్వానా మాస్పదంతత్రదృశ్యతే ॥ ౫౩ ॥
అక్షరత్వంకుతస్తేషాం క్షరత్వంవర్తతేసదా ॥౫౩॥

తా॥ అకారాది పంచాశద్వర్ణాత్మకాక్షరములందు, దంతోష్ఠ తాలు జిహ్వల యొక్క ఆస్పదత్వము కానంబడుచున్నది, ఆవర్ణములకు నాశరహితత్వము ఎప్పుడు నెక్కడిది? క్షరత్వమే కలుగుచున్నదికదా!. అక్షరంబని యెటుల చెప్పనగు.

## శ్రీభగవాను ఉవాచ.

శ్లో॥ అఘోషమవ్యంజనమస్వరంచా ప్యతాలుదంతోష్ఠమనాసికంచ।
అరేఫజాతంపరమాత్మవర్జితం తదక్షరంనక్షరతేకథంచిత్ ॥౫౪॥

తా॥ ఘోషసంజ్ఞిత వర్ణములు లేనిదియు, కకారాదివ్యంజనములు కానిదియు, అకారాది షోడశస్వరములు కానిదియు, అచ్చులు హల్లులను పంచాశద్వర్ణములకు నుత్పత్తిస్థానములైన తాల్వోష్ఠదంతాద్యధిష్ఠానము లేనిదియు, నాసికయందు బుట్టనిదియు రేఫవర్ణములలో బుట్టనిదియు, జగత్ప్రసిద్ధములైన సకలవర్ణలక్షణములు లేనిదియునగు అక్షరమేదికలదో యాయక్షరమే బ్రహ్మముగనుక అదియేవిధముచేతను నాశమొందదు. అనగా నీయక్షరము స్వరవ్యంజనాత్మకాదిలౌకికాక్షరములవంటి యక్షరముకానేరదని నిశ్చయింపఁబడినదని శ్రీకృష్ణుం డర్జునునకు సంశయనివృత్తి చేసినవాఁడాయెను.

## అర్జున ఉవాచ.

అవ — ఏతాదృశబ్రహ్మజ్ఞానోపాయంబు ననుభవదార్ఢ్యంబుకొఱకు అర్జునుఁడు మరల నడుగుచున్నాడు.

శ్లో॥ జ్ఞాత్వాసర్వగతంబ్రహ్మ సర్వభూతనివాసితం ।
ఇంద్రియాణాంనిరోధేన కథంసిధ్యంతియోగినః ॥ ౫౫ ॥

తా॥ యోగులు బ్రహ్మమును సకలభూత నివాసితమనియును, సమస్తంబునుబొంది నదియునుగాఁదెలిసి ఇంద్రియ నిగ్రహంబుచే నెట్లు జ్ఞానానుభవ సిద్ధిగలవారలగుదురు.

## శ్రీభగవానువాచ.

శ్లో॥ ఇంద్రియాణాంనిరోధేన దేహంపశ్యంతిమానవాః ।
దేహేనష్టేకుతోబుద్ధి ర్బుద్ధినాశేకుతోజ్ఞతా ॥ ౫౬ ॥

తా॥ మనుజులు ఇంద్రియ నిరోధముచేత దేహమం దీశ్వరునిఁ జూచెదరు; దేహంబు నష్టమైనపుడు బుద్ధి యెక్కడిది? అటుల బుద్ధి నాశము జెందినపుడు అజ్ఞానమెక్కడిది?

శ్లో॥ తావదేవనిరోధస్స్యా ద్యావత్తత్త్వంనవిదంతి ।
విదితేతుపరేతత్త్వే ఏకమేవానుపశ్యతి ॥ ౫౭ ॥

తా॥ ఎంతపర్యంతం బపరోక్ష జ్ఞానంబు కలుగకుండునో, అంతపర్యంతంబు సమాధిస్థుడై ఇంద్రియ నిరోధంబు గలవాఁడు కావలయును. అఖండానందైక బ్రహ్మం బపరోక్ష మగుచుండఁగా దేహేంద్రియాది సాధన రహితమై బ్రహ్మంబునం దేకమై అన్యమేమియు కనబడకుండును.

శ్లో॥ నవచ్ఛిద్రగతా దేహ స్స్రవంతి గళికా ఇవ ।
నైవం బ్రహ్మవిశుద్ధం స్యా త్పుమాన్బ్రహ్మ న విందతి ॥ ౫౮ ॥

తా॥ నవరంధ్రములతోఁగూడిన దేహంబు చిల్లులుపడిన కుండవలె యుండుటచే జ్ఞానము స్రవించుచుండును, ఈవిధంబుననుండుటచే పరబ్రహ్మంబు స్వభావపరిశుద్ధమై నదిగా బ్రకాశించుటలేదు కాన యిట్టిస్థితిలో మనుష్యమాత్రుండు బ్రహ్మంబును దెలియంజాలఁడు.

అవ,—బ్రహ్మాపరోక్షంబగుచుండ విధి నిషేధాదులగు కర్మానుష్ఠానంబు లనావశ్యములనుట,

శ్లో॥ అత్యంతమలినో దేహో దేహీ చాత్యంతనిర్మలః ।
ఉభయోరంతరం జ్ఞాత్వా కస్య శౌచం విధీయతే ॥ ౫౯ ॥

తా॥ దేహంబత్యంతమలినముతోఁగూడినది. దేహియగు జీవుండత్యంతనిర్మలుండు, కాన దేహ జీవుల యంతరంబు నెఱింగి, అనగా దేహజీవుల నిజస్థితుల నెఱింగిన పిమ్మట నారెంటిలో దేనికి శుచిత్వము విధింపబడును? అనఁగా శౌచము దేహమునకా! ఆత్మకాయని? యేర్పడును. దేహము మలభాండమగుటచే జలములు శుద్ధిపరుపఁజాలదు. మఱియు జీవాత్మయెల్లపుడు పరిశుద్ధుండగుటచే శౌచాది కర్మ లనావశ్యంబులు.

ఓం తత్సదితి శ్రీమన్మహాభారతే అశ్వమేధ పర్వణి
శ్రీ భగవదుత్తరగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే,
శ్రీకృష్ణార్జునసంవాదే ప్రథమోఽధ్యాయః.

ఓం.

శ్రీకృష్ణపరమాత్మనేనమః.

# ఉత్తరగీత.

## యోగశాస్త్రము.

---

ద్వితీయాధ్యాయము.

అర్జునఉవాచ.

శ్లో॥ ఆరూఢస్యముముక్షోశ్చ స్వరూపంపరికీర్తతే ।
తత్రారూఢస్యబిందైక్యం కథంస్యాదితిపృచ్ఛతి ॥ ౧ ॥

తా॥ ఆరూఢునకును, అరురుక్షునకును లక్షణము చెప్పంబడెను, వారిద్దరిలో నారూఢునకు బిందువుతో నైక్యంబెటులగునని అర్జునుం డడుగుచున్నాఁడు.

శ్లో॥ జ్ఞాత్వాసర్వగతంబ్రహ్మ సర్వజ్ఞంపరమేశ్వరం ।
అహంబ్రహ్మేతినిర్దేష్టుం ప్రమాణంతత్రకింభవేత్ ॥ ౨ ॥

తా॥ జీవుండు సర్వజ్ఞుండును, స్వామియును, సర్వవ్యాపియును నై యుండు బ్రహ్మంబు నెఱింగి, నేనే బ్రహ్మంబని నిర్దేశించుటకును, ఆ బ్రహ్మంబునం దైక్యమగుటకును బ్రమాణంబెద్దియని (మరల) అడిగెను.

శ్రీభగవానువాచ.

శ్లో॥ యథాజలంజలేక్షిప్తం క్షీరేక్షీరంఘృతేఘృతం ।
అవిశేషోభవేత్తద్వ జ్జీవాత్మాపరమాత్మనోః ॥ 3 ॥

తా॥ జలమందు జలంబును, పాలునందు పాలును, నేయియందు నేయియును గలుపఁగా నెటుల భేదముగపడక యేకీభవించునో, యావిధంబుననే, అవిద్యోపాధ్యుక్తుండగు జీవాత్మకును, బరమాత్మకును భేదంబు గానంబడినను, నా జీవునికి యా యవిద్య, సత్సంగాదివిశేషంబుచే నివర్తియైనపుడు పరమాత్మతోడ నేకత్వము సిద్ధించుచున్నది, అనఁగాఁ దానే పరమాత్మయగుచున్నాఁడనుట.

అవ.— ఈ జీవాత్మ పరమాత్మల నైక్యజ్ఞానంబు సద్గురుముఖముగా లభించవలయునేగాని, తక్కిన స్వతంత్రయుక్తి విచారమువలనను, శాస్త్ర పాండిత్యమువలనను

అవిద్య నివర్తియై, పరబ్రహ్మాపరోక్షజ్ఞానంబు కలుగదుగాన సద్గురు నాశ్రయించియె కృతార్థతఁజెందవలయునని యీదిగువఁజెప్పంబడుచున్నది.

శ్లో॥ జీవేపరేణతాదాత్మ్యం సర్వగంజ్యోతిరీశ్వరం ।
ప్రమాణంలక్షణంజ్ఞేయం స్వయమేకాగ్రచేదినా ॥ ౪ ॥

తా॥ తాను వృత్తిశూన్యుండై, ఏకాగ్రచిత్తుండైన బ్రహ్మనిష్ఠ గల గురువుచేఁ బ్రమాణలక్షణములఁ దెలియందగినది. ఉపదిష్టమైన ప్రమాణలక్షణాదులచేతను, తత్త్వమస్యాది మహావాక్యంబులచేతను, జీవునియందుఁ బరమాత్మతోడి తాదాత్మ్యమును బోధింపుచుండ నాబోధ నాలకించి యాప్రకారము స్వరూపదర్శనమందు నిలిచియుండువాఁడు తనకుఁదానే సర్వవ్యాపియు, పరంజ్యోతిస్వరూపుండును నగు నీశ్వరునితో నైక్యమగుట కర్హుండగును.

అర్జున ఉవాచ.

అ॥—ఇటుల గురూపదేశానంతరము బ్రహ్మజ్ఞానమునకు నిత్యయోగంబువలనఁ బ్రయోజనంబేమియని యర్జునుండడుగుచున్నాఁడు.

శ్లో॥ జ్ఞానేనైవభవేత్ జ్ఞేయం విదిత్వాతత్క్షణేనతు ।
జ్ఞానమాత్రేణముచ్యేత కింపునర్యోగధారణాత్ ॥ ౫ ॥

తా॥ ఓ స్వామీ! జ్ఞానమాత్రంబుచేఁ దెలిసికొనందగిన వస్తువను నాత్మనింతె యెఱింగి యాజ్ఞానంబొకటిచేతనే ముక్తుండగునట్టి యోగధారణలను నేమిటికి దెలిసికొనవలసియున్నది! అనఁగా ముక్తిలభించుటకు యోగంబుతోఁ బనియేమున్నది.

శ్రీభగవానువాచ.

అ॥—ఇవ్విధంబునఁ గర్మయోగంబు వ్యర్థంబని యర్జునుండు శంకింపఁగా, నెంతపర్యంతం బపరోక్షానుభవములేదో యంతపర్యంతంబంతఃకరణవృత్తి నాశంబగుటకై తత్సాధనంబగు యోగధారణం బవశ్యంబుగఁ జేయవలయును. అపరోక్షజ్ఞానంబు లభించినపిదప యోగంబను కర్మానుష్ఠానం బవశ్యములేదని భగవంతుఁడు సెలవిచ్చుచున్నాఁడు.

శ్లో॥ జ్ఞానేనదీపితేదేహే బుద్ధిర్బ్రహ్మసమన్వితా ।
బ్రహ్మజ్ఞానాగ్నినావిద్వాన్ నిర్దహేత్కర్మబంధనం ॥ ౬ ॥

తా॥ ఓయిఅర్జునా ! వివేకియగువాఁడు, జ్ఞానంబుచే దేహంబు ప్రకాశమాన మగుచుండగను, నిశ్చయాత్మకమైనబుద్ధి బ్రహ్మంబుతోఁగూడినదగుచుండగను, అసంభావనారహితుండై యావల బ్రహ్మజ్ఞానంబను అగ్నిచే గర్మపాశంబును దహించును. ‚‚జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతేర్జునా'' అనిగీతావాక్యము.

అవ.—పూర్వోక్తప్రకారంబునఁ దత్త్వప్రాప్తంబైనవానికి ఇతఃపరము కార్యంబులేదని చెప్పుట.

శ్లో॥ ఏతఃపవిత్రంపరమేశ్వరాఖ్య మద్వైతరూపంవిమలాంబరాభం ।
యథోదకేతోయమనుప్రవిష్టం తథాత్మరూపంనిరుపాధిసంస్థం ॥

తా॥ నిర్మలాకాశంబుమాడ్కి పరిశుద్ధంబైన అద్వయబ్రహ్మతత్త్వజ్ఞానానంతరము జలముతో జలము చేరునటుల, నుపాధిరహితుండై పరమాత్మను బొందుచున్నాఁడు. అనఁగా నాజీవుండు సత్సంస్కారవిశేషంబులచే నౌపాధికకృత్యత్వాది భేదరహితుండై పరమాత్మస్వరూపుండగుచున్నాఁడు.

అవ.—ఇటుల యథోక్తోదాహరణంబువలన తత్త్వజ్ఞానంబుగల్గునని చెప్పి యోగధారణంబులేనివానికి జీవబ్రహ్మైక్యంబు దుర్లభంబని చెప్పుచున్నారు.

శ్లో॥ ఆకాశవత్సూక్ష్మశరీరఆత్మా నదృశ్యతేవాయువదంతరాత్మా ।
సబాహ్యకాభ్యంతరనిర్మలాత్మా జ్ఞానోల్కయా పశ్యతిచాంతరాత్మా ॥ ౮ ॥

తా॥ ఆత్మయాకాశంబువలె సూక్ష్మమైనది. కాన చక్షుగోచరంబుగానేరదు. ఆవిధంబుననే వాయువువలెనుండు అంతరాత్మయును గానరాదు. మఱియు నానిర్మలాత్మ బాహ్యవిషయంబులందుఁ జిత్తంబుగలవానికి దెలియఁబడదు. ఐనను, వేదాంతజన్యపరోక్షవృత్తిరూపజ్ఞానదీపంబుచే నంతరాత్మను జూచుచున్నాఁడు, అనఁగా నిర్వికల్పసమాధియుక్తుండై స్వస్వరూపానుభవము గలవాడగుచున్నాఁడనుట.

అవ.—అర్చిరాదిమార్గంబుచేలోకాంతరప్రాప్తియగును, దానిచేత నేముక్తియని యును చెప్పఁబట్టె మతిమును నిరాకరించుటకొఱకు, ముందుచెప్పంబడిన జ్ఞానులకుగల్గు ముక్తిస్వరూపమును జెప్పుచున్నారు.

శ్లో॥ యత్రయత్రమృతోజ్ఞానీ ఏకదానేకమృత్యునా ।
యథాసర్వగతంవ్యోమ తత్రతత్రలయంగతః ॥ ౯ ॥

తా॥ సర్వవస్తువులయందు నవచ్ఛిన్నమైన ఆకసంబువలె, జ్ఞానియగు నాత్మతండెచ్చ టెచ్చట నేయేవిధంబున మృతుండైనను, అచ్చటచ్చట నాయావిధంబుననే సర్వపరిపూర్ణాత్మ స్వరూపమందు లయంబగుచున్నాఁడు. అనఁగా గానంబడు ఘటమఠంబులకు నాశము సంభవించునపుడందుండు నాకసంబులు మహాకాశంబుతోఁ గలయువిధంబునను, జ్ఞానులు శరీరోపాధులతోఁగూడి యెచ్చోట నెవ్విధంబున మృతిబొందినను పరిపూర్ణ బ్రహ్మంబుతోఁ గలియుచున్నారు.

అవ.—ఒకజీవుం డనేకదేహములతో నెడతెగక యుండుటవలననైన దేహభేదంబుచే నానాత్వమింతియకాని జీవునకుఁ బరోక్షత్వంబణుమాత్రంబైనను ఘటింపదని నిశ్చయించుకొని యాజీవునకు వ్యాపకత్వము సాధింపఁబడుచున్నది.

శ్లో॥ శరీరవ్యాపకంవ్యోమ భువనానిచతుర్దశ ।
నిశ్చలోనిర్మలో దేహీ సర్వవ్యాపీనిరంజనః ॥ ౧౦ ॥

తా॥ సకలశరీరములందును, పదునాలుగు భువనంబులందును, ఆకసంబెట్లు వ్యాపించియుండునో; యటుల జీవుండు, నిశ్చలుండును, పరిశుద్ధుండును, సర్వప్రకాశుండును, సర్వవ్యాపియునైయుండును.

అవ.—పూర్వోక్త ప్రకారము బ్రహ్మజ్ఞానుల ముక్తిస్వరూపమును నిరూపించి తత్త్వజ్ఞాన సాధనానుష్ఠానముగలవానికి నాయనుష్ఠానమే సర్వభావనివర్తకంబని చెప్పబడుచున్నది.

శ్లో॥ ముహూర్తమపియోగచ్ఛే నాసాగ్రేమనసాసహ ।
సర్వంతరతిపాప్మాన తస్యజన్మశతార్జితం ॥ ౧౧ ॥

తా॥ జ్ఞానసాధనానుష్ఠానమైన యోగము, ఏకమనస్సుతోడ నొకముహూర్తమాత్రంబైనను తత్త్వజ్ఞానంబుకొఱకు నాసాగ్రమందు నిశ్చలదృష్టితో నిలుపుటయను నదియె ఖేచరీముద్రయనంబడును, అట్టి ఖేచరీముద్రగలవానియొక్క యనేకజన్మార్జితంబులైన సకలవిధ పాపములును నాశమొందినవగును.

అవ.—సద్యోముక్తియనియు, క్రమముక్తియనియు, ముక్తిప్రకారంబులుద్వివిధంబులు. అందుసద్యోముక్తికి "యత్రయత్రమృతోజ్ఞానీ, నతస్యప్రాణా ఉత్క్రామంతి, తత్రైవసర్వంవిలీయతే" అని పూర్వమే ప్రతిపాదింపఁబడియున్నది. ఇక క్రమముక్తినిరూపించుటకొఱకు, "బ్రహ్మణాసహతేసర్వే, సంప్రాప్తే ప్రతిసంచరే,

అజస్యాం శేకృతాత్మానః, ప్రవిశంతిపరంపదం'' అనిఅర్చిరాది మార్గమునఁ బోయినవారికి పునరావృత్తిరహితమనియును, ధూమాదిమార్గమునబోయినవారికి పునరావృత్తియనియును నిరూపించుటకై, యోగధారణముచేత నే యారెండుమార్గముల స్వరూపమును జెప్పనుద్యమించి యర్చిరాది మార్గమును నిరూపించుచున్నారు.

శ్లో॥ దక్షిణేపింగళానాడీ వహ్నిమండలగోచరా।
దేవయానమితిజ్ఞేయా పుణ్యకర్మానుసారిణీ ॥ ౧౨ ॥

తా॥ దేహముయొక్క దక్షిణపార్శ్వమునందు అగ్నిమండలగోచరంబై పుణ్యకర్మములచేత నే సంప్రాప్తంబగుటకు యోగ్యంబైన పింగళానాడి యనునది దేవయానమనియు, పునరావృత్తి రహితమనియుఁ దెలియఁదగు. ఇదియె అర్చిరాదిమార్గమనంబడు.

అవ.—ఇక ధూమాది మార్గంబునకు సాధనంబైన ఇడానాడీ స్వరూపంబు చెప్పంబడుచున్నది.

శ్లో॥ ఇడాచవామనిశ్వాస శ్చంద్రమండలగోచరా।
పితృయానమితిజ్ఞేయా వామమాశ్రిత్యతిష్ఠతి ॥ ౧౩ ॥

ఇడానాడియనునది వామనిశ్వాసము. ఇదిచంద్రమండల గోచరంబై, వామనాసాపుటముచే చంద్రమండలమునుబొందును; అది వామభాగము నాశ్రయించియుండును. అనఁగా మూలాధారముమొదలు బ్రహ్మరంధ్రపర్యంతము వ్యాపించి యుండుననుట. ఈనాడిని పితృయానమనియు, పునరావృత్తికనుకూలమనియు, ధూమాదిమార్గంబనియు నెఱుంగనగు.

అవ.—ఇకను సుషుమ్నానాడీ స్వరూపంబును వివరింపందలంచి తత్సంబంధియగు బ్రహ్మనాడీ స్వరూపంబు చెప్పంబడుచున్నది.

శ్లో॥ దేహేతుపశ్చిమేభాగే వీణాదండాఖ్యదేహభృత్।
దీర్ఘాస్థిమూర్ధపర్యంతం బ్రహ్మనాడీతికథ్యతే ॥౧౪॥

తా॥ దేహము వెనుకటిభాగమందు వీణాదండాకృతియై, శిరంబులోని సహస్రారపర్యంతము వ్యాప్తంబైన నిడివియెముకయె నడిమీవుననుండు వెన్నెముకయగును. దీని నే బ్రహ్మనాడియని చెప్పుదురు. అనఁగా బ్రహ్మైక్యప్రతిపాదకంబైనదనుట

శ్లో॥ తస్యాంతేసుషిరంసూక్ష్మం బ్రహ్మనాడీతిసూరిభిః ।

తా॥ ఆ బ్రహ్మదండాస్థియొక్క అగ్రంబున సూక్ష్మంబైన రంధ్రం బుండును. ఏతద్గతమైననాడి వివేకులచే బ్రహ్మైక్యప్రతిపాదకంబగు బ్రహ్మనాడియని చెప్పంబడును.

అవ.—మఱియు సుషుమ్నా నాడీ స్వరూపంబు చె...బను చున్నది.

శ్లో॥ ఇడాపింగళయోర్మధ్యే సుషుమ్నాసూక్ష్మ...ణీ ॥ ౧౫ ॥
సర్వప్రతిష్ఠితంతస్మిన్ సర్వగంసర్వతోముఖం ।

తా॥ ఇడాపింగళులనడుమ సుషుమ్నా నాడి యతిసూక్ష్మంబైయుండును. ఆమూలాధార స్వాధిష్ఠాన చక్రధారాసహస్రారపర్యంతము కుండలిశక్తియని ప్రసిద్ధినొందిన, సుషుమ్నానాడ్యగ్రమందు, సర్వాత్మకంబై, సర్వవ్యాపకంబై, విశ్వతోముఖమై, యుండు తేజస్సే బ్రహ్మజ్యోతి ప్రతిష్ఠితంబైనదని తెలియును.

అవ.—మఱియు. " శతంచైకాచ హృదయస్యనాడ్యః తాసాంమూర్ధానమభినిస్సృతైకాతయోర్ధ్వమాయన్నమృతత్వమేతి," అని శ్రుతి యుద్ఘోషించుటచే నాసుషుమ్నానాడిమార్గమునుబట్టి పోవువారికి బ్రహ్మప్రాప్తినినిరూపించుటకై, ఆకుండలికి సకలజీవాత్మకత్వము, సకలజగదాధారకత్వము సకలవేదాత్మకత్వము,సకలవేదాధారకత్వమునుంగలదని చెప్పంబడుచున్నది.

శ్లో॥ తస్యామధ్యగతాస్సూర్యః సోమాగ్నిపరమేశ్వరాః ॥ ౧౬ ॥
,, భూతాలోకాదిక్షేత్రాణి సముద్రాఃపర్వతాశ్శిలాః ।
ద్వీపాశ్చనిమ్నగావేద శాస్త్రవిద్యాకలాక్షరాః ॥ ౧౭ ॥
,, స్వరమన్త్రపురాణాని గుణాస్సత్త్వాదయోపిచ ।
బీజంబీజాత్మకాస్తేషాం క్షేత్రజ్ఞాఃప్రాణవాయవః ॥ ౧౮ ॥
సుషుమ్నాంతర్గతంవిశ్వం తస్మిన్సర్వంప్రతిష్ఠితం ।

తా॥ సూర్యసోమాగ్ని పరమేశ్వరులు, చరాచరభూతాత్మక జీవులు, చతుర్దశ భువనంబులు, పూర్వాదిదిక్కులు, కాశ్యాదిక్షేత్రంబులు, లవణాది సముద్రంబులు, మేర్వాదిపర్వతంబులు, జంబూద్వీపాది ద్వీపంబులు, గంగాదినదులు, ఋగ్వేదాది వేదాదులు, మీమాంసాది శాస్త్రములు, చతుష్షష్టికళలు, అకారాదివర్ణములు, ఉదాత్తాది స్వరములు, గాయత్ర్యాది మంత్రములు, బ్రాహ్మాదిపురాణములు, సత్త్వాదిగుణములు

బీజము, క్షేత్రజ్ఞులను జీవులు నాగాదివాయువులు, నివి మొదలగు సకలంబును, సుషుమ్నానాడి విశేషమునకు మధ్యగతములైనవి. సకలజగజ్జాలములును, సుషుమ్నాంతర్గతములైన కుండలినీశక్తికి అంతర్భూతమని చెప్పంబడెను. గనుక నాసుషుమ్నా నాడియందే సకల జగత్తులుండును. ఇందునకు శ్రుతి, “ తస్యాం తేనుషిరగ్ంసూక్ష్మం తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం”

అవ.—ఆసుషుమ్నానాడి సర్వజగదుత్పత్తికి కారణంబని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ నానానాడీప్రసరగం సర్వభూతాంతరాత్మని ॥ ౧౯ ॥
ఊర్ధ్వమూలమధశ్శాఖా వాయుమార్గేణసర్వగం ।

తా॥ ఆసుషుమ్నానాడి సర్వభూతాంతరాత్మయై, సర్వనాడుల కుత్పత్తిస్థానమై ఊర్ధ్వమూలమైనదై, (అనఁగానుత్పత్తిస్థానమైనదై) దేవమనుష్యతిర్యగాది అధశ్శాఖలు గలిగినదై, ప్రాణాది వాయుమార్గములచేత, సర్వవ్యాప్తంబగుచు, జగదుపాదానకారణంబైయున్నయది.

అవ.—బ్రహ్మోపస్థానముచే నితరనాడుల యాధిక్యము చెప్పబడుచున్నది.

శ్లో॥ ద్విసప్తతిసహస్రాణి నాడ్యస్స్యుర్వాయుగోచరాః ॥ ౨౦ ॥
కర్మమార్గేణసుషిరాస్తిర్యంచ స్సుషిరాత్మకాః ।
,, తతశ్చోర్ధ్వగతానాంతు సర్వద్వారాణిరోధయన్ ॥ ౨౧ ॥
వాయునాసహజీవోర్ధ్వ గామీమోక్షమవాప్నుయాత్ ।

తా॥ వాయుసంచారానుకూల్యంబులైన, డెబ్బదిరెండునాడులు, కర్మమార్గముచేఁ బునరావృత్తి ప్రాపకంబులైన సుషిరవంతములు. అందువలనఁ దిర్యగ్భూతములై, సుషిరాత్మకములైన రంధ్రప్రదములూర్ధ్వాధోగత భాగములయందంతటవ్యాప్తములైన నాడుల ద్వారములలో వాయుధారణయను ప్రాణాయామంబుచే ముఖాది ద్వారంబులవలన నడ్డగించుచు, జీవుండు సుషుమ్నాంతర్గతమైన వాయువుతోడ నూర్ధ్వగమనముగలవాఁడగుచు, బ్రహ్మోపరోక్షజ్ఞానియై బ్రహ్మైక్యమునుబొందును. శ్రుతి॰ “తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి”

అవ.—ఇట్టి కుండలినీశక్తి జగదాధారమగుటవలనను, ఉపాదానకారణమగుటవలనను, ఆసుషుమ్నయందే స్వర్గాదులును కల్పింపఁబడెనని చెప్పబడుచున్నది.

శ్లో॥ అమరావతినాసాగ్రే పూర్వస్యాందిశివర్తతే ॥ ౨౨ ॥
అగ్నిలోకస్తథాజ్ఞేయ శ్చక్షుస్తేజోవతీపురీ।

తా॥ ఆనాడీ విశేషమందుఁ దూర్పుదిక్కున నాసికాగ్రమందు అమరావతీపురంబను ఇంద్రలోకమున్నది. "ముఖాదింద్రశ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయురజాయత" ఆవిధంబుననే దక్షిణనేత్రంబున తేజోవతియను అగ్నిదేవుని పట్టణమున్నది. శ్రు॥ "చక్షుస్సూర్యో అజాయత."

శ్లో॥ యామ్యాసంయమనీశ్రోత్రే యమలోకప్రతిష్ఠితః ॥ ౨౩ ॥
నైఋత్యామథతత్పార్శ్వే నైఋతోలోకఆశ్రితః ।

తా॥ దక్షిణకర్ణమందు యమ సంబంధమైన సంయమనిపట్టణమును, ఎడమచెవి ప్రక్కన నైఋతిసంబంధమైన నైఋతమను లోకమునున్నది.

శ్లో॥ విభావతీప్రతీచ్యాంతు పృష్ఠవారుణికాపురీ ॥ ౨౪ ॥
పాయోర్గంధవతీకర్ణ పార్శ్వేలోకఃప్రతిష్ఠితః ।

తా॥ పడమటిదిశను పృష్ఠభాగమందు విభావతియను వరుణపురంబును, వామకర్ణసమీపమందు గంధవతియను వాయుదేవుని పురంబునున్నది.

శ్లో॥ సౌమ్యేపుష్పవతీసౌమ్యా సోమలోకస్తుకంఠతః ॥ ౨౫ ॥
వామకర్ణేతువిజ్ఞేయా దేహమాశ్రిత్యతిష్ఠతి ।

తా॥ ఉత్తరపుదిక్కున కంఠము మొదలు వామకర్ణముపర్యంతము దేహముయొక్క వామభాగమునాశ్రయించి కుబేర సంబంధియైన పుష్పవతి యనెడు పట్టణమును,చంద్రలోకమును నున్నది.

శ్లో॥ వామచక్షుషిఐశానం శివమస్తిమనోన్మయం ॥ ౨౬ ॥
మూర్ధ్నిబ్రహ్మపురీజ్ఞేయా బ్రహ్మాండందేహమాశ్రితం ।

తా॥ వామనేత్రమందు ఈశ్వరసంబంధమగు, మనోన్మయమనెడి శివపురంబును శిరస్సున బ్రహ్మపురంబు నున్నదనియెఱుంగునది. కాన, సకలజగజ్జాలంబులును దేహంబునాశ్రయించియే యున్నది. ఇటుల సకలంబును దేహంబేయగును.

శ్లో॥ పాదాధస్తుశివోనంతః కాలాగ్నిప్రళయాత్మకః ॥ ౨౭ ॥
అనామయమథశ్చోర్ధ్వం మధ్యమంతుబహిశ్శ్రితం ।

తా॥ పాదముల క్రింద అనంతుఁడను శివుండుగలఁడు. అతఁడె కాలాగ్నిరుద్రుండు; ఆరుద్రుఁడె అధోదేశోర్ధ్వదేశంబులందును, మధ్యదేశంబునందును, బాహ్యదేశంబులందంతటయును, అనామయ, నిరంజన, మంగళాత్మక శివస్వరూపంబైన బ్రహ్మస్వరూపంబై యుండును.

శ్లో॥ అధఃపదోతలంవిద్యాత్పాదంచవితలంవిదుః ॥ ౨౮ ॥
వితలంపాదసంధిశ్చ సుతలంజంఘముచ్యతే ।
,, మహాతలంచజానుస్స్యాదూరుదేశరసాతలం ॥ ౨౯ ॥
కటిస్తలాతలంప్రోక్తం సప్తపాతాళసంజ్ఞయా ।

తా॥ పాదముల అధోదేశమందు అతలమును, పాదమందువితలంబును, పాదసంధియందు (మడిమయందు) వితలంబును, జంఘంబున సుతలమును, జాను ప్రదేశమున మహాతలంబును, తొడలందు రసాతలంబును, కటిభాగమున తలాతలమును, ఇట్లుపాదము యొక్క అధఃప్రదేశమున సప్తపాతాళలోకములున్నవి.

శ్లో॥ కాలాగ్నినరకంఘోరం మహాపాతాళసంజ్ఞయా ॥ ౩౦ ॥
పాతాళంనాభ్యధోభాగే భోగీంద్రఫణమండలం ।
వేష్టితస్సర్వతోనంత స్సంబిభ్రిజ్జీవసంజ్ఞకః ॥ ౩౧ ॥

తా॥ ఆదిశేషుని ఫణామణ్డలము ఘోరమై భయంకరమగు కాలాగ్ని స్వరూపమగుటచే నాభియొక్క యధోభాగమందు మహాపాతాళసంజ్ఞగలదై జీవసంజ్ఞగలదై యున్నది. జీవసంజ్ఞగల శేషుడు దానిని ధరించుకొనినవాఁడై కుండలాకారముచే నావరించుకొనియుండును.

శ్లో॥ భూలోకోనాభిదేశస్తు భువర్లోకస్తుకుక్షితః ।
హృదయంస్వర్గలోకస్తు సూర్యాదిగ్రహతారకాః ॥ ౩౨ ॥

తా॥ నాభిప్రదేశము మర్త్యలోకము, కుక్షిభువర్లోకము, హృదయముస్వర్గలోకమని తెలిసికొనుము, సూర్యాది గ్రహనక్షత్రంబులును అచ్చటనే యుండును.

శ్లో॥ సూర్యస్సోమస్సనక్షత్రో బుధశ్శుక్రఃకుజోంగిరాః ।
మంద స్తుస ప్తమోక్షేయో ధ్రువస్స్యాంతస్స్వర్గలోకతః ॥ ౩౩ ॥

తా॥ మఱియు నచ్చటనే సూర్యాదిసప్తగ్రహంబులును, అశ్విన్యాది నక్షత్రంబులుండును, స్వర్గలోకాంతమందు ధ్రువుండుండును.

అవ.—ఇటులఁ గల్పించుకొనవలయుననియు, మఱియుం దత్ప్రకారమునువివరింపఁబడుచున్నది,

శ్లో॥ హృదయేకల్పయేద్యోగీ తస్మిన్సర్వసుఖంలభేత్ ।

తా॥ యోగియగువాఁడు హృదయమందు సూర్యాదిగ్రహనక్షత్రంబులుగల్పించుకొనెనేని, ఆ హృదయమందే సమస్త సుఖములనుభవించువాఁడగును. అనఁగా నానాలోక సుఖంబుల ననుభవించుననుట.

శ్లో॥ హృదయేచమహర్లోకో జనలోకస్తుకంఠతః॥౩౪॥
తపోలోకోభ్రువోర్మధ్యే మూర్ధ్నిసత్యంప్రతిష్ఠితం ।
ఏవంబ్రహ్మాండనిలయం తస్మిన్దేహేప్రతిష్ఠితం ॥ ౩౫ ॥

తా॥ హృదయమందు మహర్లోకమును, కంఠంబున జనలోకమును, భ్రూమధ్యమందు తపోలోకమును, శిరస్సున సత్యలోకమునునున్నది. ఇవ్విధంబున బ్రహ్మాండంబంతయు నీదేహమందే కల్పింపఁబడినది.

అవ.—ఇవ్విధంబున దేహంబుననే స్వర్గాది లోకకల్పనాక్రమంబు చెప్పంబడి ఇక వాని లయక్రమంబు చెప్పంబడుచున్నది.

శ్లో॥ బ్రహ్మాండరూపిణీపృథ్వీ తోయమధ్యేప్రలీయతే ।
అగ్నినాలీయతేతోయం వాయునాగ్రస్యతేనలః ॥ ౩౬ ॥
,, ఆకాశంతుపిబేద్వాయుః మనస్యాకాశమేవచ ।
బుద్ధ్యాహంకారచిత్తంచ క్షేత్రజ్ఞఃపరమాత్మని ॥ ౩౭ ॥
,, తుర్యంచతుర్యాతీతంచ శివస్థానమనామయం ।
గ్రసేత్సమస్తమాత్మేతి ధ్యాయంశ్చపరమాంగతిం ॥ ౩౮ ॥

తా॥ బ్రహ్మాండరూపంబగు పృథ్వి జలంబునందును, జలం బగ్నియందును, అగ్ని వాయువందును, వాయువు ఆకసంబునను, ఆకసంబు మనస్సందును, బుద్ధ్యాహంకార చిత్తంబులు క్షేత్రజ్ఞుండగు పరమాత్మునియందును, తుర్య తుర్యాతీతంబు లనామయం బగు శివస్థానమందును లయంబగును. గాన సమస్తమును ఆత్మస్వరూపంబని ధ్యానంబు చేయుయోగి మోక్షగతి నొందును.

అవ.—ఇటుల యోగాభ్యాసంబుచే సిద్ధించిన బ్రహ్మైక్యానుసంధానంబువలన సకల దురితనివృత్తియు, ముక్తిస్వరూపంబను జెప్పఁబడుచున్నది.

శ్లో॥ అహంబ్రహ్మేతిమాంధ్యాయే దేకాగ్రమనసాసకృత్ ।
సర్వంతరతిపాప్మానం కల్పకోటిశతైఃకృతం ॥ ౩౯ ॥

తా॥ ఎవండు నిశ్చలమానసంబుచే (తానే బ్రహ్మంబని) నన్నుఁ బలుమారుధ్యానంబుసేయునో, వాడు బహుజన్మార్జితంబగు సకల పాపంబులను దాటుచున్నాఁడు. అనఁగా నశింపఁ జేయుచున్నాఁడనుట.

శ్లో॥ ఘటసంవృతమాకాశం లీయమానేఘటేయథా ।
లీయతేచమహాకాశే తద్వజ్జీవోమహాత్మని ॥ ౪౦ ॥

తా॥ ఘటావృతమైన ఆకసము ఘటమందు లీనమయ్యి ఘటాకాశ మనిపించుకొని పూర్వదేశము వలననుండి యన్యదేశమును బొందియుండగా నాఘటము నష్టమైనపు డెవ్విధంబున నాఘటాకాశము మహాకాశమునం దైక్యంబునొందునో, యటుల దేహోపాధిచేఁ గిఞ్చిత్వమొందిన జీవుండును సత్సంస్కార బలీయముచేఁ బరమాత్మునియం దైక్యము నొందువాఁడగు. అనఁగా సర్వ పరిపూర్ణుండగు పరమాత్మయే యగు ననుట.

శ్లో॥ ఘటాకాశమివాత్మానం విలయంవేత్తితత్త్వతః।
సగచ్ఛతినిరాలంబం జ్ఞానలోక్యంనసంశయః ॥ ౪౧ ॥

తా॥ జీవుఁడు ఘటాకాశమువలె పరమాత్మయం దెలయంబునొందుటను, యథార్థముగా నెఱింగి నిరాలంబజ్ఞాన సాలోక్యమును బొందుచున్నాఁడు. దీనికి సంశయములేదు.

శ్లో॥ తపేద్వర్షసహస్రాణి ఏకపాదస్థితోజనః ।
ఏకస్యధ్యానయోగస్య కళాంనర్హంతి షోడశం ॥ ౪౨ ॥

తా॥ ఏకపాదమందునిలిచి యనేక వేలేండ్లు చేసినతపస్సు, ఒక ధ్యానయోగపు కళలోఁ బదియారవ యంశంబు సమానంబుగాదు.

శ్లో॥ అశ్వమేధసహస్రాణి వాజపేయశతానిచ ।
ఏకస్యధ్యానయోగస్య కళాంనర్హంతిసోడశం ॥ ౪౩ ॥

తా॥ అనేకములగు అశ్వమేధంబులు వాజపేయంబులు చేసినను, ఒక ధ్యానయోగపు కళలోఁబదియారవ అంశంబు సరిపోలదు.

శ్లో॥ బ్రహ్మహత్యసహస్రాణిపి రహత్యశతానిచ ।
కశ్చిద్ధ్యానయోగస్తు దహత్యగ్నిరివేంధనం ॥ ౪౪ ॥

తా॥ అమితములగు బ్రహ్మహత్యలును, స్త్రీహత్యలును, ఒక ధ్యానయోగమాత్రంబుచే దహింపఁబడును.

అవ.—జ్ఞానయోగంబునకు సమానంబేదియు లేదని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ అధీత్యచతురోవేదాన్ ధర్మశాస్త్రాణిమానవః ।
యోనై బ్రహ్మనజానాతి దర్వీపాకరసంయథా ॥ ౪౫ ॥

తా॥ చతుర్వేదంబుల నధ్యయనంబులు చేసియును, ధర్మశాస్త్రంబులఁ జదివియును, పాకపాత్రంబులందుండు గరిటె పాకరుచినెఱుంగనటుల మనుజుండు తత్సారంబగు బ్రహ్మంబు నెఱుంగుటలేదు.

శ్లో॥ యథాఖరశ్చందనభారవాహీ సారస్యభాగీనతుచన్దనస్య ।
ఏవంహిశాస్త్రాణి బహూన్యధీత్యా సారంనజానః ఖరవత్సరోఛ్చివః ॥ ౪౬ ॥

తా॥ మంచి గంధపుచెక్కలను మోయు గార్ధభంబు, పరిమళ మెఱుంగనటుల సకల వేదశాస్త్రంబులు చదివియుఁదత్సారాంశంబగు పరమవస్తువు నెఱుంగలేకపోయిన యెడల వాఁడును గార్దభమువంటివాఁడేయగును.

శ్లో॥ ఆహారనిద్రాభయమైధునాని సామాన్యమేతత్పశుభిర్నరాణాం ।
జ్ఞానంనరాణామధికోవిశేషో జ్ఞానేవిహీనఃపశుభిస్సమానః॥ ౪౭ ॥

తా॥ ఆహారము, నిద్ర, భయము, మైధునము, ఇవి మనుష్యులకును పశువులకును సమానంబులు. ఐనను జ్ఞానాధిక్యతచే మనుజుం డధికుఁడగుచున్నాఁడు. జ్ఞానవిహీనుండైన మనుజుండు పశువుతో సమానుండగుచున్నాఁడు.

శ్లో॥ ప్రాతర్మూత్రపురీషాభ్యాం మధ్యాహ్నే క్షుత్పిపాసయా ।
సాయంకాలేనబాధ్యంతే జంతవోనిశినిద్రయా ॥ ౪౮ ॥

తా॥ ఉదయమున జలమలబాధలచేతను, పగలు ఆకలి దప్పులచేతను, సాయంకాలము కామ వికారముచేతను, రాత్రికాలమందు నిద్రచేతను ప్రాణులు బాధింపఁబడుచున్నారు.

అవ.—పైకారణములవలన, బ్రహ్మజ్ఞానంబు గల్గుపర్యంతంబు శ్రౌతాదికర్మంబులనుష్ఠేయంబులని చెప్పంబడుచున్నది,

శ్లో॥ అనంతకర్మశౌచంచ జపయజ్ఞస్తథైవచ ।
తీర్థయాత్రానుగమనం యావత్తత్త్వంనవిందతి ॥ ౪౯ ॥

తా॥ మనుష్యుం డెంతవఱకు బ్రహ్మతత్త్వంబెఱుంగంజాలఁడో అంతవఱకు ననేకంబులగు శౌచాది నిత్య నైమిత్తిక కర్మంబులును తీర్థ క్షేత్ర యాత్రలును సలుపవలయును.

అవ.—దేహంబులు భిన్నంబులైనను విజ్ఞానాత్మ యొకటియేయని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ గవామనేకవర్ణానాం క్షీరస్యాప్యేకవర్ణతా ।
క్షీరవద్భాతివిజ్ఞానం దేహినాంచగవాంయథా ॥ ౫౦ ॥

తా॥ గోవులనేకవర్ణములుగలవైనను క్షీరంబు ఏకవర్ణత్వము, అలాగే శరీరములనేకములైనను విజ్ఞానాత్మయొక్కటి. అనఁగా క్షీరంబువలె విజ్ఞానాత్మయును, గోవులవలె దేహంబులునని తెలియవలయును.

అవ.—బంధమోక్షముల స్వరూపంబులు తెలుపఁబడుచున్నది.

శ్లో॥ అహంబ్రహ్మేతినియతం మోక్షహేతుర్మహాత్మభిః ।
ద్వేపదేబంధమోక్షాయ నిర్మమేతిమమేతిచ ॥ ౫౧ ॥
మమేతిబధ్యతేజంతు ర్నిర్మమేతివిముచ్యతే ।

తా॥ మహాత్ములచే మోక్షసంప్రాప్తికొఱకు, తానే బ్రహ్మంబని నియతభావన చేయందగినదై యున్నది. నాది, నాదికానేరదను నీ రెండుపదంబులే బంధమోక్షంబులకుఁ గారణములగుచున్నవి. జీవుండు నాదియని బంధింపఁబడుచున్నాఁడు. మఱియు నాదికాదని బంధంబునుండి విడువఁబడుచున్నాఁడు.

శ్లో॥ మనసోహ్యున్మనీభావాత్ ద్వైతంనైవోపలభ్యతే ॥ ౫౨ ॥
యదాయాత్యున్మనీభావం తదాతత్పరమంపదం।

తా॥ మనస్సు తృష్ణారహితంబై, తృప్తిజెందినదై యుండునపుడు ద్వైతభావంబు కలుగదు. ఎపుడు జీవుండు కోరికలుమాని నెమ్మదిని బొందునో యట్టిస్థితియె మోక్షమనంబడు.

అవ.—బ్రహ్మవిచారము చేయనివానికి సకలమునువ్యర్థమని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ హన్యాన్ముష్టిభిరాకాశం క్షుధార్తఃఖండయేత్తుషం ॥ ౫౩ ॥
నాహంబ్రహ్మేతిజానాతి తస్యముక్తిర్నజాయతే ।

తా॥ ఆకలిగొన్నవాఁడాకసమును ఖండించినచో హనన ప్రయాసంబెకాని ఫలములేదు. అటుల ఎవడు వేదశాస్త్రంబులు లెస్సగాఁ జదివియు, తాను బ్రహ్మంబని యెఱుంగకుండునో వానికిఁ దచ్ఛాస్త్రంబులుచదివినందువలనఁ బ్రయాసమాత్రంబెకాని మోక్షంబు సంప్రాప్తమగుటలేదు.

ఓంతత్సదితి శ్రీమన్మహాభారతే అశ్వమేధిక పర్వణి శ్రీభగవదుత్తర
గీతాసూపనిషత్సుబ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే,
శ్రీకృష్ణార్జునసంవాదే ద్వితీయోధ్యాయః.

---

ఓం.

శ్రీపరమాత్మనేనమః.

# ఉ త్త ర గీ త.

## యోగశాస్త్రము.

---

### తృతీయాధ్యాయము.

శ్లో॥ అనంతశాస్త్రం బహువేదితవ్య మల్పశ్చకాలో బహవశ్చవిఘ్నాః।
యత్సారభూతంతదుపాసితవ్యం హంసో యథాక్షీరమివాంబుమిశ్రమ్॥

తా॥ శాస్త్రంబు లనంతంబులు, ఒకవేళ వానిని గొంతవరకుఁ బ్రయాసతోడఁ జదివి సాధించినను వాని తత్త్వార్థంబు తెలియుటకు చాలాకాలంబగును. మనుష్యున కాయుఃకాలము నూరేండ్లయిన నవి శాస్త్ర పఠనలకుఁ జాలినవి కావు. ఆ కాలము బహుస్వల్పంబు. అప్పటికిని సంసారులకు గృహచ్ఛిద్రంబులవలన శాస్త్రవిచారమునకు విఘ్నంబుల నేకంబులు; కాన, హంస జలంబును వేఱుపఱిచి పాలునుమాత్రము గ్రహించునటుల వివేకియగువాఁడు సచ్ఛాస్త్రంబుల వెదకి యందలి సారవంతంబులైన వానిని గురుముఖంబున నెఱుంగుట కర్తవ్యంబు.

శ్లో॥ పురాణంభారతంవేద శ్శాస్త్రాణివివిధానిచ ।
పుత్రదారాదిసంసారో యోగాభ్యాసస్యవిఘ్నకృత్॥ ౨॥
(అయుషఃక్షపణంచైవ ధర్మోలోగ్రంథవిస్తరః) పాఠాంతరము.

తా॥ అనేకంబులగు వేదశాస్త్ర పురాణంబులును, దార పుత్రాదులగు సంసారంబును, జ్ఞానయోగాభ్యాసకునకు ప్రతిబంధకములని యెఱుంగునది. ఐన నిది తదితరులగు అనధికారులకు జెప్పవచ్చినది కానేరదని తెలియునది.

శ్లో॥ ఇదంజ్ఞానమిదంజ్ఞేయం తత్సర్వంజ్ఞానమిచ్ఛతి ।
అపివర్షసహస్రాణి శాస్త్రాంతంనాధిగచ్ఛతి ॥ 3 ॥

తా॥ ఇది జ్ఞానంబనియు, నిది తెలియందగినదనియుఁ దానై తెలియుట కెవఁడిచ్ఛగొనునో యట్టివాఁడు వెయ్యేండ్లు శాస్త్రవిచారణ చేసినను దానివలనఁ దత్త్వార్థంబు నెఱుంగంజాలఁడు.

అవ.—అటులైనఁ గర్తవ్యంబేదియనఁ జెప్పంబడుచున్నది.

శ్లో॥ విజ్ఞాయాక్షరతన్మాత్రం జీవితంచచలాచలం ।
విహాయశాస్త్రజాలాని యత్సత్యంతదుపాస్యకే ॥ ౪ ॥
(యత్సారంతత్రమాశ్రయేత్.) పాఠాంతరము.

తా॥ అక్షర తన్మాత్రంబైన దాని నెఱింగి, జీవితంబు చంచలంబగుటచే, శాస్త్ర సముదాయంబులను వదలి యేది సత్యవస్తువగునో దాని నుపాసింపుము

శ్లో॥ పృథివ్యాంయానిభూతాని జిహ్వోపస్థనిమిత్తకం ।
జిహ్వోపస్థపరిత్యాగీ పృథివ్యాంకింప్రయోజనం ॥ ౫ ॥

తా॥ పృథ్వీస్థలినిఁ బ్రాణికోటులు జిహ్వోపస్థలఁ దృప్తిసేయువారలైయుండె దరు. ఆ జిహ్వోపస్థల చాపల్యంబు విడిచినవారలకుఁ బ్రపంచముతోఁ బనియేమి యు నుండదు.

అవ.—అధ్యాత్మ ధ్యాన పరాయణులకు తీర్థక్షేత్రంబులు లేవనుట.

శ్లో॥ తీర్థానితోయరూపాణి దేవాఃపాషాణమృణ్మయాః ।
యోగినోనప్రపద్యంతే ఆత్మధ్యానపరాయణాః ॥ ౬ ॥

తా॥ ఆత్మధ్యానపరాయణులైన యోగీశ్వరులు ఉదకరూపములగు తీర్థములను, ఱాయి మన్నుతోఁ జేయంబడిన దైవంబులను సేవింపరు,

శ్లో॥ అగ్నిర్దేవోద్విజాతీనాం మునీనాంహృదిదైవతం ।
ప్రతిమాస్వల్పబుద్ధీనాం సర్వత్రవిదితాత్మనాం ॥ ౭ ॥

తా॥ ద్విజులకగ్ని దైవంబు, మునులకు హృదయమందు దైవంబు, అల్పబుద్ధి గలవారలకు మృణ్మయాదిప్రతిమలు దైవంబులు. తత్త్వవేత్తల కన్నిట దైవంబు,

శ్లో॥ సర్వత్రావస్థితంశాన్తం నప్రపశ్యేజ్జనార్దనం ।
జ్ఞానచక్షుర్విహీనత్వా దంధస్సూర్యమివోదితం ॥ ౮ ॥

తా॥ అంధుండు సూర్యోదయంబును జూడ నేరనివిధంగి, జ్ఞానచక్షు విహీనుండు సర్వపరిపూర్ణ బ్రహ్మంబును గానంజాలఁడు.

శ్లో॥ జ్ఞానపశ్యేతిదృశ్యేతు నిర్మలంగగనోపమం ।

తా॥ జ్ఞానయోగులు కనుబడువస్తువులం దాత్మను ఆకసంబువలె నిర్మలముగాఁ జూచువారలు.

శ్లో॥ యత్రయత్రమనోయాతి తత్రతత్రపరంపదం ॥ ౯ ॥
తత్రతత్రపరంబ్రహ్మ సర్వత్రసమవర్తతే ।

తా॥ ఎచ్చటెచ్చట మనోలయంబగునో యచ్చటచ్చట పరమపదంబగు, నచ్చటచ్చట పరబ్రహ్మంబును సమముగా వర్తించుచున్నది.

శ్లో॥ దృశ్యంతేదృశిరూపాణి గగనంభాతినిర్మలం ॥ ౧౦ ॥
అహమిత్యక్షరంబ్రహ్మ పరమంవిష్ణుమవ్యయం ।

తా॥ అతినిర్మలంబగు ఆకసం బనేకవిధ దృశ్యజాలంబులతో గనబడునట్లు అహంబ్రహ్మంబను అక్షర స్వరూపజ్ఞానంబుగలవాఁడే యీకనుబడుచుండు నానావిధ నామరూపాత్మికములతోడనిత్యపరమాత్మవస్తువును బ్రత్యక్షముగాఁజూచుచున్నాఁడు.

శ్లో॥ దృశ్యతేచేత్సుఖాకారం ఖగాకారంవిచింతయేత్ ॥ ౧౧॥
సకలంనిష్కలంసూక్ష్మం మోక్షద్వారేణనిర్గతం ।
అపవర్గస్యనిర్వాణం పరమంవిష్ణుమవ్యయం ॥ ౧౨ ॥

తా॥ హంసరూపంబగు జీవాకారము ప్రకాశమైనపుడు తానే బ్రహ్మమగుచున్నాఁడు. కనుక, సకలము నై, తేజోరూపంబై, ప్రమాణాగమ్యమై, మోక్షమార్గనిర్గతంబై, సుఖాత్మకమై, ఉత్కృష్టమైనదై, నాశరహితంబైనదై, హంసరూపంబునైన బ్రహ్మంబు (నేనేయని) బ్రహ్మనిష్ఠుడు ధ్యానంబు చేయవలయును.

శ్లో॥ సర్వజ్యోతినిరాకాశం సర్వభూతాధివాసినం ।
సర్వత్రపరమాత్మానం బ్రహ్మాత్మాపరమవ్యయం ॥ ౧౩ ॥

తా॥ నిరాకాశ పరిపూర్ణ జ్యోతిస్స్వరూపంబై, సకల భూతకోటులయందుండునదై, అన్నిటఁ బరమాత్మరూపంబై, నాశరహితంబైన బ్రహ్మాత్మను (తానేయని) తెలియవలయునని యీశ్లోకముతో నన్వయించవలయును.

శ్లో॥ అహంబ్రహ్మేతియత్సర్వం విజానాతినరస్సదా ।
హన్యాత్స్వయమిమాన్కామాన్ సర్వాశీసర్వవిక్రయీ ॥౧౪॥
సర్వంనిషిద్ధంకృత్వాపి కర్మభిస్సనభిద్యతే ।

తా॥ సర్వంబగు బ్రహ్మంబు నేనేయని ఎవండు సర్వదా తెలియుచున్నాఁడో వాఁడు సకల నిషిద్ధపదార్థముల భజించినను, సకలపదార్థముల విక్రయించినను, దాను నిష్కాముండై అరిషడ్వర్గమును జయించును. ఆకర్మఫలంబులు వానినంటవు అనఁగా నట్టివారికి సకల జగద్వ్యాపారంబులు మిథ్యాభూతంబులనుట.

శ్లో॥ నిమిషంనిమిషార్థంవా యత్రతిష్ఠతియోగినః ॥ ౧౫ ॥
తత్రతత్రకురుక్షేత్రం ప్రయాగోనైమిశంవనం ।

తా॥ పూర్వోక్తప్రకారము స్వానుభవముగల యోగియగువాఁడు నిమిషంబైన నరనిమిషంబైన నెచ్చటెచ్చటనివసించునో యచ్చటచ్చటఁ గురుక్షేత్రమును, ప్రయాగయును, నైమిశారణ్యమనగు పుణ్యస్థలంబులుగలవు.

శ్లో॥ నిమిషంనిమిషార్థంవా ప్రాణినోధ్యాత్మచింతనం ॥ ౧౬ ॥
శతకోటిసహస్రాణాం ధ్యానమేకంవిశిష్యతే ।

తా॥ నిమిషనిమిషార్థకాలంబైనను అధ్యాత్మచింతనంబునందుండువాని ధ్యానంబు ఇతరంబులగు శతకోటి సహస్రధ్యానంబులకంటె నెక్కుడైనదియగు.

అవ.—క్షణమాత్రంబైన బ్రహ్మధ్యాననిరతుండైన వాఁడన్యసుఖంబులఁ జింతింపఁడని చెప్పంబడుచున్నది.

శ్లో॥ నిమిషంనిమిషార్థంవా శీతాశీతనివారణం ॥ ౧౭ ॥
అచలాకేశవాభక్తిర్విభవైఃకింప్రయోజనం ।

తా॥ శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వములుసహించి నిమిషమైనను, నిమిషార్థంబైనను, స్వాత్మ సర్వాత్మ స్వరూపుండగు కేశవుని నిరంతర స్వస్వరూప ధ్యానంబును అచంచలభక్తితో సల్పినయెడల, తద్భక్తివ్యతిరిక్తవిషయ సుఖవిభవాదులేలని కప్రయోజకములగును, అనఁగా నిట్టి స్వాత్మానుభవ స్వరూప సుఖమోక్షాపేక్షకుండు విషయాంతరసుఖంబులఁ గోరడు.

శ్లో॥ ఏపమానావమానాంశ్చ నిందానిందప్రశంసనం ॥ ౧౮ ॥

తా॥ మఱియు నివ్విధంబుగా నాత్మానుభవుండు మానావమానంబులను, దూషణ భూషణంబులను, సమానములుగా భావించును.

శ్లో॥ భిక్షాన్నందేహరక్షార్థం కంథాశీతనివారణం।
ఆశ్మానంచహిరణ్యంచ శాకంశాల్యోదనంతథా ॥ ౧౯ ॥
సమానంచింతయేద్యోగీ సూక్ష్మతత్త్వమపేక్ష్యతే।

( పాఠాంతరము. )

శ్లో॥ భిక్షాన్నం దేహరక్షార్థం వస్త్రంశీత నివారణం।
కర్పటంచ హిరణ్యంచ శాకంశాల్యోదనంతథా।
సమానంచింతయేద్యోగీ యేవిచింత్యా మపేక్షతే।
భూతలనస్యస్తకైవల్యం పునర్జన్మనవిద్యతే॥

తా॥ పూర్వోక్త లక్షణములనుగల యోగివర్యుఁడు దేహరక్షణార్థమునకై భిక్షాన్నమును, శీతనివారణంబునకై చినిగినవస్త్రంబును గోఁచువాడఁగును. పాషాణమును, బంగారును; శాకమును, శాల్యన్నమును సమానముగాఁ జూచుచు, సూక్ష్మతత్త్వాపేక్షకుఁడై యుండును.

శ్లో॥ భూతవస్తున్యశోచేత్తు పునర్జన్మనవిద్యతే ॥ ౨౦ ॥

తా॥ భౌతికపదార్థములందు లోభగుణంబులేనివాఁడు జన్మ రాహిత్యుండగుచున్నాఁడు.

శ్లో॥ భిక్షాహారోనిరాహారం భిక్షానైవప్రతిగ్రహః।
అసతోవాసతోవాపి సోమపానందినేదినే॥ ౨౧ ॥

తా॥ యతీశ్వరుని భిక్షాహారము నిరాహారమేగాని యదిభిక్షాపరిగ్రహమనఁగూడదు. ఆభిక్షమంచిదైనను చెడుదైనను దినదినంబును సోమపానఫలంబుగలది.

శ్లో॥ శతవిద్రావిణీకంథా శీతేశీతనివారణం।
అచలాకేశవేభక్తి విభవైః కింప్రయోజనం॥ ౨౨ ॥

తా॥ చలినిబోఁగొట్టుటకుఁ జాలినదైన నూఱుచింపులుగల వస్త్రమును ధరించి స్వస్వరూపధ్యానంబనెడు అచంచనకేశవభక్తి గల్గినయోగీంద్రునకు డాంబికవిభవంబులతోడ నేమి ప్రయోజనంబు.

శ్లో॥ యద్యేకోబ్రహ్మవిన్భుంక్తే జగత్తర్పయతేఖిలం।
విధేయమపిసత్కారం యద్యల్పమపితద్బహుః ॥ ౨౩ ॥

తా॥ బ్రహ్మవేత్తయగువాఁడొకండు భుజించిన నది జగజ్జనులందఱు భుజించినట్లగును. అతని కతిథ్యభక్తితోడ సత్కరింపబడినది స్వల్పంబైన నదియె విశేషంబనదగు.

శ్లో॥ కుక్షౌతిష్ఠతియస్యాన్నం యోగాభ్యాసేనజీర్యతే ।
కులంతారయతేతేషాం దశపూర్వాన్దశాపరాన్ ॥ ౨౪ ॥

తా॥ ఎవండిడినయన్నంబు యోగాభ్యాసునికుక్షియందుండి జీర్ణింపఁబడునో, యది యాయన్నంబిడిన పుణ్యపురుషుని ముందుపది వెనుకపది సంతతివారలను తరింపఁజేయ సమర్థతఁగల్గినదియగు.

శ్లో॥ యతిహస్తేజలందద్యాద్భైక్షందద్యాత్పునర్జలం ।
తద్భైక్షంమేరునాతుల్యం తజ్జలంసాగరోపమం ॥ ౨౫ ॥

తా॥ యతివరునకొసంగిన అన్నపానంబులలోని యన్నంబు మేరుపర్వతమంతటిదియును, తజ్జలంబు మహాసముద్రమంతటిదియుననగు.

శ్లో॥ యతిర్యస్యగృహేభుంక్తే తస్యభుంక్తేహరిస్స్వయం ।
హరిర్యస్యగృహేభుంక్తే తస్యభుంక్తేజగత్త్రయం ॥ ౨౬ ॥

తా॥ ఎవనియింట యతి భిక్షచేయునో విష్ణుదేవుండచ్చోట భుజించినవాఁడా యె. విష్ణువు భుజించిన జగత్త్రయంబును దృప్తిచెందినదగు.

అవ — యోగివర్యుల ఆచారక్రమంబిట్టిదని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ అహిమివజనయోగం సర్వదావర్జయేద్యః
కుణపమివచనారీం త్యక్తకామోవిరాగీ ।
విషమివవిషయాస్తిం మన్యమానోదురంత
జయతిపరమహంసో ముక్తిభాజీనసన ॥ ౨౭ ॥

("జగతిపరమహంసోవాసుదేవోహమేన") పాఠాంతరము.

తా॥ యోగీశ్వరుండు, పాముతోఁజెలిమివిడిచినటుల జనసంగంబును వర్జింపవలయును. శవమునుజూచితొలంగినటుల స్త్రీకాంక్ష వదలవలయును. విషమునుబరిత్యజించినవిధమ్మునభోగేచ్ఛమానవలయును. ఇట్టియాచారముగలపరమహంసుండే ముక్తుండగు.

శ్లో॥ యథారవిః సర్వరసాంప్రభుంక్తే హుతాశనశ్చాపిహి సర్వభక్షః।
తథైవయోవిధయాంప్రభుంక్తే నలిప్యతేకర్మశుభాశుభాభ్యాం ॥

తా॥ సూర్యుండు సకలరసంబులను గ్రహించినటులను, అగ్ని సకల పదార్థములను భక్షించినటులను, బ్రహ్మజ్ఞానియగు వాతండు దేని ననుభవించినను,అశుభాశుభకర్మలందు లిప్తుండుకానేరఁడు.

శ్లో॥ ధ్యానేనయోగారణి మంధనేన జ్ఞానాత్మకం కర్మగుణాంభసేన ।
జ్ఞానాగ్నినా వాయుసమ్మిలితేనదగ్ధందగ్ధంయుగాంతేనహికర్మబంధైః॥

తా॥ ధ్యానయోగంబును అరణి కర్మంబను త్రాళ్లచే బంధింపఁబడి మథింపఁగా బుట్టిన జ్ఞానాగ్ని వాతంబులచేఁ గర్మంబులు దగ్ధముచేయంబడెను. అపుడుజ్ఞానయోగి నిష్కల్మషుండై ముక్తుండగు. జ్ఞానంబుచే సంచితములునష్టంబగు. ఆగాములురావు. ప్రారబ్ధంబులు నాశమొందును.

శ్లో॥ బ్రహ్మభేదేనజానాతి సముక్తింనైవముచ్యతే ।
సమానంసర్వజంతూనాం బ్రహ్మసూత్రేణకథ్యతే ॥ ౩౦ ॥

తా॥ జీవబ్రహ్మలందు భేదబుద్ధిఁగలవాడు ముక్తినొందదు. సర్వజంతువులందు సమమగు ఆత్మభావము గలవాఁడు బ్రహ్మంబు నెఱింగి ముక్తుండగునని చెప్పఁబడుచున్నది.

శ్లో॥ ఊర్ణతంతునిరాకారం పద్మసూత్రనిరాకృతిం ।
సంచింత్యనిర్మలంశాంతం చింతాచింతవివర్జితః ।
సర్వచింతవినిర్ముక్తం నిశ్చింతమచలంభవేత్ ॥ ౩౧ ॥

తా॥ సాలెపురువు ప్రోగులు, తామరతూండ్ల ప్రోగులు వీని యుత్పత్తిస్థితిలయస్వభావస్వరూపమువలె ప్రపంచస్థితిని బర్యాలోచించి, నిర్మలుండయ్యు, పరమశాంతుండయ్యు, చింతాచింతలు బొత్తిగలేనివాఁడయ్యు, సకలచింతలుమానిన చింతాభావమానసుండవయ్యు అచంచలుఁడవగుము.

గ్రంథాంతరశ్లోకములు.

శ్లో॥ జన్మమృత్యుసుఖదుఃఖవర్జితం జాతినీతికులగోత్రదూరగం ।
చిద్వివర్తజగతోఽస్యకారణం తత్సదాహమితిమౌనమాశ్రయ ॥

తా॥ జననమరణ సుఖదుఃఖములులేనిదియు, జాతినీతికుల గోత్రములచే దూరమును బొందినదియు. ఈ బ్రహ్మమునందు వివర్తవాదరూపమున వర్తించెడి జగత్తునకు కారణమగు ఏపరమపదముగలదో అదియెల్లపుడు నేనేయని మౌనము నాశ్రయింపుము.

శ్లో॥ సత్యచిద్ఘనమఖండమద్వయం సర్వదృశ్యరహితంనిరామయం ।
యత్పదంవిమలమక్షరంశివం తత్సదాహమితిమౌనమాశ్రయ ॥

తా॥ సత్యప్రజ్ఞానఘనరూపంబైనట్టిదియు, పరిపూర్ణమైనట్టిదియు, రెండవది లేనట్టిదియు, సకలప్రపంచము లేనట్టిదియు, ఉపద్రవము లేనట్టిదియు, పరిశుద్ధమైనట్టిదియు, నాశము లేనట్టిదియు, శివస్వరూపమైనట్టిదియు, ఏపరమపదము (పరమాత్మస్వరూపము) కలదో అదియెల్లపుడు నేనేయని మౌనంబవలంబింపుము,

శ్లో॥ పూర్ణమద్వయమఖండచేతనం విశ్వభేదకలనాదివర్జితం ।
అద్వితీయపరసంవిదంశకం తత్సదాహమితిమౌనమాశ్రయ ॥

త్రివిధకృత పరిచ్ఛేదము లేనట్టిదియు, సజాతీయాదిభేదము లేనట్టిదియు, పరిపూర్ణచైతన్యస్వరూపంబైనదియు, ప్రపంచభేదసంబంధాదులు లేనట్టిదియు, అద్వితీయపరచిన్మాత్రస్వరూపంబైనట్టిదియు నగు ఆ పరమ పదమనెడు పరమాత్మ స్వరూపము, నేనేయని మౌనము నాశ్రయింపుము.

శ్లో॥ ఆత్మయోగమవ్రోచదోర్య భక్తియోగశిరోమణిః ।
తంవందేపరమానందం నందనందనమీశ్వరం ॥ ౩౫ ॥

ఓంతత్సదితి శ్రీమన్మహాభారతే అశ్వమేధపర్వణి శ్రీభగవ
దుత్తరగీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
తృతీయోధ్యాయః.
సమాప్తః.

# పుస్తకములజాబితా.

| | | | | |
|---|---|---|---|---|
| ౧ | సకలార్థసాగరము. ఇది ప్రతిమానవుడును చూడదగినది. ఇట్టిగ్రంథ మిదివఱకే భాషయందును లేదు. | 1 | 12 | 0 |
| ౨ | విచారసాగరము, బ్రహ్మజ్ఞానులు గృహస్థులు మొదలగు వారికందఱకును కావలసినది | 2 | 0 | 0 |
| ౩ | పాతంజలయోగశాస్త్రము తాత్పర్యసహితము | 1 | 2 | 0 |
| ౪ | యోగవిద్య ౩౨ ఆసనములుపటములతో | 0 | 5 | 0 |
| ౫ | వైద్యసారరత్నావళి, ఇందువైద్యవిషయములన్నియున్నవి | 1 | 0 | 0 |
| ౬ | విషూచివైద్యము, ఇది అందరియొద్ద నుండదగినది | 0 | 4 | 0 |
| ౭ | శ్రీరామస్తవరాజము తాత్పర్యము | 0 | 1 | 0 |
| ౮ | అష్టవర్గచక్రము—చక్రములును గ్రంథమునుచేరి | 0 | 8 | 0 |
| ౯ | ధనంజయనిఘంటు టీకతో | 0 | 6 | 0 |
| ౧౦ | వేదాంత ఉపన్యాసములు | 0 | 8 | 0 |
| ౧౧ | ఊర్ధ్వపుండ్రత్రిపుండ్రవిభూతిధారణ విధులు | 0 | 1 | 0 |
| ౧౨ | శాలివాహనచరిత్ర | 0 | 2 | 0 |
| ౧౩ | కాశీరామేశ్వరమజిలీకథలు, సకలక్షేత్రమహత్త్వములతో | 1 | 0 | 0 |
| ౧౪ | ఢిల్లీపాదుషాకథలు ౪౫ చిత్రవిచిత్రములు | 0 | 4 | 0 |
| ౧౫ | నంగనాచిచరిత్ర, ౨౦ నీతికథలు కలవు | 0 | 4 | 0 |
| ౧౬ | శతవిద్య, ౧౫౦ కుశలవిద్యలు గలది | 0 | 5 | 0 |
| ౧౭ | హిరణ్మయిచరిత్ర, అపూర్వమైనది | 0 | 2 | 0 |
| ౧౮ | కళాపూర్ణోదయము వచనము, చమత్కారమైనది | 0 | 10 | 0 |
| ౧౯ | చక్రమారుతము, మనోహరమైనకథ | 0 | 2 | 0 |
| ౨౦ | పద్మినీదండకము, అద్భుతమైనది | 0 | 1 | 0 |
| ౨౧ | జగన్నాథక్షేత్రమహాత్త్వము | 0 | 2 | 0 |
| ౨౨ | జీవప్రబోధము | 0 | 1 | 0 |
| ౨౩ | హిందూవివాహశాస్త్రసంగ్రహము తాత్పర్యము | 0 | 1 | 0 |
| ౨౪ | తత్త్వసారము తాత్పర్యము | 0 | 1 | 0 |
| ౨౫ | హాస్యరసమంజరి ౪౫ హాస్యములు. | 0 | 1 | 0 |
| ౨౬ | పాతివ్రత్యలక్షణము, సత్పురుషలక్షణము | 0 | 1 | 0 |

ఈఅపూర్వగ్రంథములు వలయువారు చెన్నపట్నం ఆర్యన్ బుక్కుడిపో మానే జరుగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.